WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, మార్చి 28, 2024 | సంపుటి - 20 | సంచిక 197 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

సిద్ధార్థ్, అతిధిరావు ఒక్కటయ్యారు

వనపర్తిలో టాలీవుడ్ ప్రేమజంట వివాహం

వనపర్తి ప్రతినిధి, మార్చి27(నినాదం న్యూస్):

హీరో సిద్ధార్థ హీరోయిన్ అతిథి రావు ప్రేమ జంట ఒకటయ్యారు. చాలా కాలంగా ప్రేమలో ఉన్న టాలీవుడ్ హీరో సిద్ధార్థ్, హీరోయిన్ అదితిరావు హైదరీ బుధవారం వనపర్తి జిల్లా శ్రీరంగాపురం లోని రంగనాథ స్వామి ఆలయంలో రహస్యంగా వివాహం చేసుకున్నారు. ఇరు కుటుంబాల పెద్దలు, అత్యంత సన్నిహితులు, స్నేహితుల సమక్షంలో వారు పెళ్లి చేసుకొని ఏడడుగులు వేశారని తెలుస్తోంది.

02

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కుంభకోణం

హరీష్ రావు మాజీ పిఎ అరెస్ట్

హైదరాబాద్: తెలంగాణలో మరో కేసు సంచలనంగా మారుబోతోంది. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్స్‌లో గోల్‌మాల్ జరిగిం దని కేసు రిజిస్టర్ అయింది. ఇందులో మాజీ మంత్రి హరీష్‌రావు వ్యక్తిగత సిబ్బంది అరెస్టు కావడం కేసులో కీలకంగా మారుతోంది. ఇప్పటికే ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు నలుగుర్ని అరెస్టు చేశారు. వారిలో హరీష్‌రావు పీఏ నరేష్ ఉన్నాడు. జరుగుతున్న ప్రచారంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కార్యాలయం స్పందించింది. 'హరీష్ రావు పీఏ సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాజే సిందనే వార్తతో జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు వెల్లడిరచింది. వాస్తవం ఏమిటంటే నరేష్ అనే వ్యక్తి హరీశ్ రావు వద్ద పీఏ కాదు. అతను ఒక కంప్యూటర్ ఆప రేటర్‌గా, తాత్కాలిక ఉద్యోగిగా హరీశ్ రావు కార్యాలయంలో పని చేసే

తరువాయి 2లో..

ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు ముమ్మరం

15మంది అధికారుల చేతుల్లో ఎస్ఐబి

వివరాలు 2లో..

కందనూలులో ఎల్‌టీ సీటీ మీటర్లు మాయం?

6 ఏళ్లుగా ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర బిగించని వైనం ?

- 35 ఎల్‌టీ సీటీ మీటర్లు కనిపించకపోవడంపై అనుమానాలు ?
- ఏళ్లు గడిచినా కనిపించకపోవడంపై అధికారుల్లో ఆందోళన
- చివరి బిల్లులు పెట్టేందుకు కాంట్రాక్టర్ యత్నాలు?



ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకా లును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సరిగ్గా అమలు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పాడింది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఐపీడీఎస్, డీడీయుజీజేవై పథకాల ద్వారా మంజూరైన మెటిరియల్ క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేయకుండా సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కోట్లాది రూపాయల మెటిరియల్ దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఏర్పాడింది. సదరు విద్యుత్ శాఖ అధికారులు చూసిచూడనట్లు వదిలివేయడంతో మరింత నష్టాన్ని చవిచూ డాల్సిన పరిస్థితి ఏర్పాడింది.

మహబూబ్‌నగర్ బ్యూరో(నాగర్‌కర్నూల్), మార్చి27(నినాదం న్యూస్):

ఐపీడీఎస్,డీడీయుజీజేవై పథకాల కింద పనులు చేసేందుకు నాగర్‌కర్నూల్ టిఎస్ఎస్‌పీడీసీఎల్ సర్కిల్ పరిధిలోని నాగర్‌కర్నూల్ సబ్ డివిజన్, అచ్చంపేట సబ్ డివిజన్, కొల్లాపూర్ సబ్‌డివిజన్ పరిధిలో పనులు చేసేందుకు రూ.34.58కోట్ల రూపాయలు మంజూరి కాగా వరంగల్ జిల్లా హన్మకొండకు చెందిన ఓ విద్యుత్ కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం పనులను అప్పగించింది. కాగా అందుల్లో దాదాపు రూ.22.86కోట్లు ఇప్పటికే విడులైనట్లు తెలుస్తోంది. మూడు అగ్రిమెంట్‌ల ద్వారా 2017లో సదరు కాంట్రాక్టర్ పనులను దక్కించుకున్నట్లు తెలుస్తోంది.

తరువాయి 2లో..

- చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్‌లో గెలవడం అసాధ్యం
- రంజిత్‌రెడ్డి అంటే జనానికి ఏం తెలుసు
- ఆయనను ఎంపిగా గెలిపించాకనే ప్రజలకు పరిచయం
- కేవలం అధికారం, ఆస్తుల కోసమే కాంగ్రెస్‌లో చేరిక
- చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి తీరుపై కెటిఆర్ విమర్శలు
- బిజెపి రైతు రుణమాఫీ గురించి మాట్లాడడమా
- దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది

ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అయోమయం నెలకొని ఉంది. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు. సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయను.. రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పిన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి.. కేవలం అధికారం, ఆస్తుల కోసమే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారని కేటీఆర్ పేర్కొన్నారు.

- ఆ పార్టీకి ఎంపీ అభ్యర్థులు కూడా దొరకట్లే

హైదరాబాద్,మార్చి27(నినాదం న్యూస్):

రంజిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చి గెలిపిం చుకున్న తర్వాతనే, ఆయన ఎవరో ప్రపంచానికి తెలిసిందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే లతో కేటీఆర్ సమావేశమై, లోక్‌సభ ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2019లోనే ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. అయినా కూడా ప్రతి కార్యకర్త కష్టపడి గెలిపించారని గుర్తు చేశారు. రంజిత్ రెడ్డికి రాజకీ యంగా పార్టీలో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామ న్నారు. నియోజకవర్గంలో కూడా ఆయనకు స్వేచ్ఛ ఇచ్చామని తెలిపారు. రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశారు. పార్టీ సీనియర్ నాయకురాలు కవిత తన సోదరి అని చెప్పుకునే రంజిత్ రెడ్డి.. ఆమెను అరెస్టు చేసిన రోజే నవ్వుకుంటూ కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వార్థపరుడు అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాదు.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళాడు అని చర్చించుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. గతంలో ఎన్నికలకు ముందు అప్పటి మాజీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి కూడా పార్టీ కన్నా తానే ఎక్కువ అనుకొని ఇతర పార్టీలోకి వెలితే ఫలితం ఏమైందో అందరికీ తెలుసు. ఒక పార్టీ కన్నా తానే పెద్ద అనే అహంకారం ఉన్న వ్యక్తులు రాజకీయాల్లో గెలవరు. అదే నిజమైతే దేశంలో పార్టీలు ఉండవు. స్వతంత్ర అభ్యర్థులే గెలుస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి మనసులు

తరువాయి 2లో..

సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం

పెళ్లి ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు దుర్మరణం

సంగారెడ్డి :
సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఆందోల్ మండలం మన్సాన్‌పల్లి శివారులో పెళ్లి బృందంతో వెళ్తున్న ఓ ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడిరది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలు ముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తెలంగాణలో మండుటెండలు

భగభగమంటున్న సూరీడు

అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణలో ఎండల తీవ్రత పెరిగింది. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తు తన్నాడు. మంగళవారంఆదిలాబాద్ జిల్లాలో ఏ ఏడాదిలోనే అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

02

హైదరాబాద్‌లో ఎపి ఆఫీసులకు ముగిసిన గడువు

పదేళ్లు పూర్తవుతున్నందున కొనసాగింపు కుదురకపోవచ్చు

కొనసాగుతున్న ఏపీ ఆఫీసులు ఖాళీ చేయాల్సిందే

హైదరాబాద్,మార్చి27(నినాదం న్యూస్):

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై జూన్ 2వ తేదీతో పదేళ్లు పూర్తవుతుంది. ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ తెలం గాణకు మాత్రమే పరిమితమవుతుంది. దీంతో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి ఇక్కడ కొనసాగుతున్న ఆఫీసులు, గెస్ట్ హౌస్ లు ఖాళీ చేయాల్సి ఉంటుంది. లేదంటే కిరాయిలు కట్టాల్సిందే. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం, సమైక్య ఏపీ విభజన జరిగిన 10 ఏళ్ల తర్వాత, అవశేష రాష్ట్రం ఏపీ తన ఆధీనంలో ఉన్న భవనాలను, హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్‌హౌస్‌ను కూడా ఖాళీ చేసి తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించాలి. అంటే జూన్ 2 లోపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏదో ఒక నిర్ణ తీసుకోవాలి.

తరువాయి 2లో..

సిద్ధార్థ్, అతిథి రావు ఒక్కటయ్యారు

మొదటిపేజీ తరువాయి

తమిళనాడుకు చెందిన పురోహితులు వీరి పెళ్లి తంతును సంప్రదాయబద్ధంగా జరిపించారు. కాగా వివాహం తంతు పూర్తయ్యే వరకు ఆలయంలోకి మీడియాను, స్థానికులను, ఇతరులు ఎవరిని అనుమతించకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేసుకున్నారు. పెళ్లి ఫోటోలు బయటకు రాకుండా ఆలయ కమిటీ సభ్యుల సెల్ ఫోన్లను సైతం లోపలికి అనుమతించలేదని సమాచారం. కాగా వనపర్తి చివరి సంస్థానాధీశులు రాజా రామేశ్వర రావు మనుమరాలే అదితి రావు హైదరీ కావడం విశేషం. అలాగే శతాబ్దాల క్రితం వనపర్తి సంస్థానాధీశులు కట్టించిన రంగనాథ స్వామి ఆలయంలోనే సిద్ధార్థ్, అదితిల వివాహం జరగడం మరో విశేషం. అయితే వీరి పెళ్లికి సంబంధించి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. అలాగే వీరి పెళ్లి ఫొటోస్ కూడా ఇంకా బయటకు రాలేదు. సిద్ధార్థ్, అదితి కలిసి మహా సముద్రం చిత్రంలో నటించారు. ఈ చిత్రీకరణలో ఏర్పడిన పరిచయమే ఆ తర్వాత ప్రేమగా మారిందని తెలుస్తోంది. వీరిద్దరికీ రెండో వివాహం అని తెలుస్తోంది. తన చిన్ననాటి స్నేహితురాలు మేఘనను పెళ్లి చేసుకున్న సిద్ధార్థ్ 2007లో ఆమెకు విడాకులు ఇచ్చాడు. అప్పటి నుంచి సిద్ధార్థ్ ఒంటరిగానే ఉంటున్నాడు. అలాగే అదితికి కూడా ఇది సెకండ్ మ్యారేజ్. గతంలో సత్యదీప్ మిశ్రాను వివాహం చేసుకుంది. అతడితో 2012లో విడాకులు తీసుకుంది. తెలుగులో వి, సమ్మోహనం, అంతరిక్షం వంటి చిత్రాల్లో అదితి నటించింది. ప్రస్తుతం ఆమె సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కింస్తున్న హీరామండిలో నటిస్తుంది.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కుంభకోణం

మొదటిపేజీ తరువాయి

వారు. ఆర్థిక, ఆరోగ్య మంత్రిగా పదవీకాలం పూర్తయిన తర్వాత, ప్రభుత్వ ఆదేశాలు డిసెంబర్ 5న ఆదేశాల ప్రకారం, ఆ ఆఫీస్‌ను తర్వాత రోజు రోజున మూసివేసి, సిబ్బందిని పంపేశాం. ఆ రోజు నుంచి నరేష్ అనే వ్యక్తితో హరీశ్ రావు కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. అయితే ఆఫీసు మూసివేసే క్రమంలో ఎలాంటి సమాచారం లేకుండా కొన్ని సీఎంఆర్ఎఫ్ చెక్కులను తన వెంట తీసుకువెళ్లినట్లు మా దృష్టికి వచ్చింది. దీనిపై వెంటనే మా కార్యాలయం స్పందించి, నరేష్ అనే వ్యక్తిపై ఆనాడే నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. చట్ట ప్రకారం, తగు చర్యలు తీసుకోవాలని కోరాం. కాబట్టి, ఆ వ్యక్తితో హరీశ్ రావుకి గానీ, కార్యాలయానికి గాని ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. ఈ వాస్తవాలు గుర్తించకుండా తప్పుడు ప్రచారం జరుగుతోంది. ఒక వ్యక్తి చేసిన తప్పును, మొత్తం కార్యాలయానికి వర్తింపచేయడం బాధాకరం. ఎంతో మంది అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మా కార్యాలయం సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా, ఎన్నో విధాలుగా సహాయంపడిరది. ఈ విషయం అందరికి తెలిసిందే. వాస్తవాలు గుర్తించాలని కోరుతున్నాం.' అంటూ ప్రకటన రిలీజ్ చేశారు.

హైదరాబాద్‌లో ఎపి ఆఫీసలుకు ముగిసిన గడువు

మొదటిపేజీ తరువాయి

ఖాళీ చేయడమా..? లేకుండా కిరాయిలు కట్టడమా అనే నిర్ణయాన్ని అమలు చేయాల్సి ఉంటుంది. గడువు ముగిసే నాటికి ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరదు. జూన్ 4వ తేదీన అక్కడి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. దీంతో ఏం జరుగబోతోందనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం లేక్ వ్యూ అతిథి గృహం, లక్డీకాపూల్ లోని సీఐడీ ఆఫీసు, ఆదర్శ్ నగర్ లోని హెర్మిటేజ్ భవనం ఏపీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. వీటిని ఖాళీ చేయడానికి మరో ఏడాది పాటు గడువు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ సర్కారును అభ్యర్థించింది. దీనిని తెలంగాణ సర్కారు తిరస్కరించినట్టు సమాచారం. అయితే అద్దె ప్రాతిపదికన ఏడాది పాటు వినియోగించుకునేందుకు వకాశం ఇస్తుందని తెలుస్తోంది. 2016లో అప్పగి ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిని రాజధానిగా ప్రకటించారు. పలు విభాగాలను, శాఖల కార్యాలయాలను అక్కడికి మార్చారు. ఏడాది పాటు ఈ తరలింపు పక్రియ కొనసాగింది. 2019లో ఏపీ ప్రభుత్వం కొన్ని భవనాలను తెలంగాణ సర్కారుకు అప్పగించింది. అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ గా ఉన్న నరసింహన్ ఈ భవనాలను ఆస్తిపన్ను నుంచి మినహాయించాలని తెలంగాణ సర్కారుకు సూచించారు. లేక్ వ్యూ గెస్ట్ హౌస్, సీఐడీ ఆఫీసు, హెర్మిటేజ్ భవనాలను అవసరాల కోసం ఏపీ ప్రభుత్వం వినియోగించుకుంటుందని చెప్పారు. అప్పటి ప్రభుత్వం అంగీకరించింది. ప్రస్తుతం గడువు ముగిసినందున ఈ మూడు భవనాలను ఏపీ ప్రభుత్వం ఖాళీ చేస్తుందా.. లేక అద్దె చెల్లిస్తుందా..? అనేది ఆసక్తికరంగా మారింది.

తెలంగాణలో మండుటెండలు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో రానున్న 3 రోజులు ఉష్ణోగ్రతలు పెరుగనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడిరచారు. సాధారణం ఉష్ణోగ్రతలు కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముందని తెలియజేస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఈ క్రమంలో ఆరుబయట పనిచేసేవారితో పాటు పగటి పూట ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణలో గత కొద్ది రోజులుగా పొడి వాతావరణం ఉండగా.. ప్రస్తుతం ఎండల తీవ్రత మరింత పెరిగింది. భానుడి భగభగలు ప్రారంభమయ్యాయి. మార్చి 26 నుంచి ఉష్ణోగ్రతలు మరింత అధికమయ్యాయి. అత్యధిక ఉష్ణోగ్రతలు ఆదిలాబాద్ జిల్లాలో నమోదయ్యాయి. మార్చి 26న తలమడుగు, జైనథ్ మండలాల్లో గరిష్ఠంగా 42.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదనైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. బేల మండలం చప్రాలలో 42.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో 42 డిగ్రీలు నమోదయింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో 40.8 డిగ్రీల నుంచి 42.3 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళికా సంస్థ ఎండల పెరుగుదలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. ఆరుబయట పనిచేసే వారు, మధ్యాహ్నం పూట ప్రయాణాలు చేసేవారు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయటకు వెళ్లకపోవటమే ఉత్తమని చెబుతున్నారు. కాటన్ దుస్తులు ధరించాలని.. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, తలపై టోపీ వంటి ధరించాలని చెబుతున్నారు. వడదెబ్బకు గురి కాకుండా నీళ్లు ఎక్కువగా తాగాలని.. పండ్ల రసాలతో పాటు కొబ్బరినీళ్లు తీసుకోవాలని సూచిస్తున్నారు. మసాలా ఫుడ్స్‌కు దూరంగా ఉండి తేలికైన ఆహారం తీసుకోవాలని అంటున్నారు.

ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు ముమ్మరం

హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు పోలీసులు ముమ్మరం చేశారు. 15 మంది అధికారులు చెప్పు చేతుల్లో ఎస్ఐబీ కీలుబొమ్మగా మారింది. అధికారులు ఎస్ఐబి కంట్రోల్ చేసినట్లుగా గుర్తించారు. రిటైర్డ్ ఐజీ ప్రభాకర్‌రావుతో పాటు ఒక మాజీ డీఐజీ నేతృత్వంలో ఎస్ఐబీ నడిచింది. ముగ్గురు మాజీ ఎస్పీలు, ఐదుగురు అదనపు ఎస్పీల కంట్రోల్‌లో ఎస్ఐబీ నడిచింది. అదనపు ఎస్పీ భుజంగరావు, తిరుపతన్నను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. రిటైర్డ్ అయిన తర్వాత కూడా ముగ్గురు అదనపు ఎస్పీలు, ఐదుగురు డిఎస్పీలు అక్కడే తిష్ట వేశారు. ప్రణీత రావు నేతృత్వంలో మాజీ అధికారులు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. ప్రణీతరావుకి పూర్తిగా ఐదుగురు ఇన్స్పెక్టర్లు సహకరించినట్లు గుర్తించారు. ఎస్ఐబిలో మొత్తం 38 మంది సిబ్బందితో ప్రణీత్‌రావు లాగర్ రూమ్ నడిపారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో పలువురి నంబర్లను ట్రాప్ చేసిన మాజీలు.. రిటైర్డ్ అయిన అధికారులు ఓఎస్డీ పేరుతో ఎస్ఐబీలో చలామణి అయ్యారు. సర్వీస్‌లో ఉన్న అధికారుల పేర్లతో ఓఎస్డీలు అక్రమాలను సిట్ గుర్తించింది. ప్రణీత్ రావుకి సహకరించిన వారందరినీ విచారించేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు.

కందనూలులో ఎల్‌టీ సీటీ మీటర్లు మాయం?

మొదటిపేజీ తరువాయి

అందులో ఇప్పటికే రూ.11.72 కోట్లకు పైగా బిల్లులు పొందినట్లు సమాచారం. కాగా పనులు పూర్తి కాకుండానే మిగితా బిల్లులు పొందేందుకు సదరు కాంట్రాక్టర్ నాగర్‌కర్నూల్ సర్కిల్ కార్యాలయంలోని ఓ ఉన్నతాధికారి ద్వారా ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు మేల్కోనకపోతే ప్రభుత్వ సొమ్ము భారిగా నష్టపోయే అవకాశం ఉంది.

ఆ 35 ఎల్‌టీ సీటీ మీటర్లు ఏమైనట్లు ?

పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ క్షేత్రస్థాయిలో అధికారులు సూచించిన చోట 100కు పైగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. వాటితో పాటు 100కుపైగా బిగించిన ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎల్‌టీసీటీ మీటర్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కాగా 2017 నుంచి విడుతల వారిగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. కాగా బిగించిన ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎల్‌టీ సీటి మీటర్లను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయ్యకుండా వదలివేయడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. దాదాపు 35కుపైగా ఎల్‌టీసీటీ మీటర్లను క్షేత్రస్థాయిలో బిగించకుండా వదిలివేసినట్లు విశ్వాసనీయ సమాచారం ద్వారా తెలుస్తోంది. బిగించకుండా వదిలివేసిన ఎల్‌టీసీటీ మీటర్లు గత 6 ఏళ్లుగా కనిపించకుండా పోవడం పట్ల సదరు అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఒక్కవేళ ఏదైన కారణం చేత ఎల్‌టీసీటీ మీటర్లను బిగించనట్లయితే అట్టి మీటర్లను సదరు అధికారులకు సమాచారం అందించి విద్యుత్ శాఖ స్టోర్‌లో అందించడం కాని, సదరు క్షేత్ర స్థాయి అధికారికి గాని అప్పచెప్పాలి. కాని ఇక్కడ అలంటిది ఏమి జరగలేదు. పూర్తి స్థాయిలో మంజూరైన ఎల్‌టీసీటీ మీటర్లను మొత్తం తీసుకెళ్లిన సదరు కాంట్రాక్టర్ పూర్తి స్థాయిలో బిగించకుండా, మిగిలి ఉన్న 35 ఎల్‌టీసిటి మీటర్లను అధికారులకు అప్పజేప్పకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. క్షేత్రస్థాయిలో లైన్ పనులు పూర్తికాకపోవడంతోనేపాటు మొత్తం ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేకపోవడంతోనే ఎల్‌టీ సీటీ మీటర్లను ఏర్పాటు చేయలేదనే చర్చ జోరుగా సాగుతోంది. అసలు ఈ ఎల్‌టీ సీటీ మీటర్లు ఉన్నట్లా ? లేనట్లా ? అనే పలు సందేహాలు ప్రజల నుంచి ఉత్పన్నం అవుతున్నాయి. ఇదిలా ఉండగా ఎల్‌టీ సీటి మీటర్ల అంశంపై ఎటు తేల్చక ముందే సదరు కాంట్రాక్టర్‌కు పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లించేందుకు అధికారులు రంగం సిద్ధ చేయడం పట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి సీటీ మీటర్ల మిస్సింగ్ అంశాన్ని చేదించాలని ప్రజలు కోరుతున్నారు.

మీటర్లకు, బిల్లుల చెల్లింపునకు సంబంధం లేదు

కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించేందుకు, సీటీ మీటర్ల బిగింపుకు ఏం సంబంధం లేదు. బిగించని సీటీ మీటర్లను కాంట్రాక్టర్‌ను నుంచి రికవరి అయ్యేలా చూస్తాం.

రవికుమార్,
డీఈఈ కన్‌స్ట్రక్షన్ విభాగం,
నాగర్‌కర్నూల్

ఇడుపులపాయలో వైఎస్ సమాధివద్ద నివాళి

ఎన్నికల ప్రచార బస్సుకు ప్రారంభం
తల్లి విజయమ్మ ఆశిస్సులు తీసుకున్న జగన్

అమరావతి : వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార బస్సు యాత్రను ప్రారంభించారు. కడప జిల్లా ఇడుపులపాయలోని తండ్రి వైఎస్సార్ సమాధివద్ద నివాళి అర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా తల్లి విజయమ్మ ఆశీస్సులు తీసుకున్నారు. 21 రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలల్తో మేమంతా సిద్ధం పేరుతో బస్సుయాత్ర, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసిన జగన్ రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపారు. బస్సు యాత్ర వేంపల్లి ,వీరపునాయునిపల్లి, ఉరుటూరు, యర్రగుంట, సున్నపురాల్ల పల్లి మీదుగా నిర్వహించి ప్రొద్దుటూరులో సాయంత్రం నిర్వహించే బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నారు. అక్కడి నుంచి దువ్వూరు, చాగలమర్రి క్రాసింగ్ మీదుగా ఆళ్లగడ్డకు చేరుకుని అక్కడే రాత్రి బస చేస్తారని పార్టీ శ్రేణులు వెల్లడిరచారు. మేమంతా సిద్ధం పేరుతో జగన్ బస్సు యాత్రను ప్రారంభించారు. ఇడుపుల పాయ నుంచి బస్సు యాత్ర ప్రారంభమైంది. గత ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా అనేక హమీలను సీఎం జగన్ ఇచ్చారు. వాటిని నెరవేర్చకపోతే ఈ ఎన్నికల్లో ఓటడగనని అప్పుడే చెప్పారు. సంపూర్ణ మద్యపాన నిషేదం చేయకున్నా ఓటడగబోనని తెలిపారు. సీపీఎస్ ను వారంరోజుల్లో రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరిస్తానని చెప్పి.. జీపీఎస్ ను తెచ్చి ఉద్యోగులను త్రిశంకు స్వర్గంలో జగన్ ఉంచారు. వైసీపీకి 25కు 25 ఎంపి సీట్లు ఇస్తే ప్రత్యేక హోదా సాధించి తీరుతాం అన్నారు. రాజ్య సభ సీట్లు కలుపుకుంటే అంతకు మించి ఇచ్చినా హోదా ఊసే లేదు. అధికారంలోకి వచ్చాక హోదా విషయంలో వినతి పత్రాలకు మాత్రమే జగన్ పరిమితమయ్యారు మినహా కేంద్రం మెడలు వంచిందీ లేదు.. హోదా అడిగిందీ లేదు. కాళ్లు, గెడ్డాలు పట్టుకోని హోదా కోసం బతిమాలగలం... తప్ప కేంద్రాన్ని ఎదిరించలేం అంటూ జగన్ చేతులెత్తేశారు. ప్రత్యేక హోదా సాధన కోసం అప్పట్లో టీడీపీ ఎంపీలు రాజీనామా చేయాలని పదే పదే ప్రశ్నలు అడిగారు. ఇప్పుడు హోదా అంశంపై జనానికి జగన్ ఏం చెపుతారంటూ విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. నేటికీ విశాఖ రైల్వే జోన్‌పై జగన్ నోరు మెదపిన పాపాన పోవడం లేదు. పోనీ అధికారంలోకి వచ్చాక ధరలను అలాగే ఉంచారా? అంటే అదీ లేదు. నిత్యావసరాల నుంచి విద్యుత్ చార్జీలు, బస్సు టికెట్ రేట్లను అనేక సార్లు ఇబ్బడి ముబ్బడిగా పెంచేశారు. పెరుగుతున్న నిత్యవసరాల ధరలను స్థిరీకరిస్తామని ఆఖరుకు జగన్ చేతులెత్తేశారు. పైగా మద్యపాన నిషేధం విధిస్తామని చెప్పారు. అది జరగకపోగా.. జే బ్రాండ్‌ల పేరిట సొంతంగా మద్యాన్ని తయారు చేసి మరీ జనాన్ని మత్తులో ముంచేశారు.

పెరుగుతున్న ఎండలతో ప్రజలు అప్రమత్తం కావాలి

కొత్తగూడెం : జిల్లా అధికారులంతా వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా అధికారులు హెచ్చరించారు. జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై దృష్టి పెట్టాలని, ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరువ అయ్యిందని తెలిపారు. ప్రధానంగా కొత్తగూడెంలో ఎండలు ఎక్కువ కాబట్టి వడదెబ్బ మృతులను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక, వైద్య శాఖ అధికారులు ప్రజలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. వేసవిలో అధక ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలనికోరారు. వేసవి ఉష్ణోగ్రతలపై అధికారులకు సూచనలను చేశారు. ప్రయాణం చేసేటప్పుడు గొడుగులు లేదా, తలకు వస్త్రాన్ని చుట్టుకొని వెళ్లాలని, ధరించే దుస్తులలో తెలుపురంగు దుస్తులను వాడాలన్నారు. వీలైనంత వరకు అందుబాటులో ఉన్న నిమ్మరసం, లేదా మజ్జిగను తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రాథమిక అరోగ్య కేంద్రాలలో, వైద్య శిబిరాలలో తప్పక ఉంచాలని స్పష్టం చేశారు. పిల్లలు గర్భిణులు, వృద్ధులు వేసవిలో ఎక్కువగా తిరగకుండా చూడాలన్నారు. కార్‌పార్కింగ్‌లు చేసేటప్పుడు కారులో ఎవ్వరినీ ఉంచరాదని, చెట్ల నీడలోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

''''

మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు

ఏలూరు : జిల్లాల్లో ఈ వేసవిలో ఎక్కడా కూడా తాగునీటి ఇబ్బంది అనే మాట లేకుండా చర్యలకు ఉపక్రమించారు. అవసరమైతే ప్రత్యేక మోటర్లు ద్వారా నీటిని చెరువుల్లోకి మళ్లించాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో తహశీల్దార్లు ప్రజల దాహార్తి తీర్చడానికి ప్రత్యేక చలివేంద్రాలు నెలకొల్పాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో సాధ్యమైనంత వరకు ప్రజలు సుదూర ప్రయాణాలను ఉదయం వేళల్లో, లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే చేయాలి తప్ప మండు వేసవిలో ప్రయాణాలు చేయవద్దని సూచించారు. రబీ పంట చేతికొచ్చిన దృష్ట్యా రైతులకు పూర్తిస్థాయిలో గిట్టుబాటు ధర కల్పించడానికి కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. అగ్నిమాపక యంత్రాలు పూర్తి కండీషన్‌తో ఉంచాలన్నారు.

ఎసిబి వలలో పంచాయితీ సెక్రటరీ

యాదాద్రి భువనగిరి : ఇంటి పర్మిషన్ కోసం లంచం డిమాండ్ చేస్తూ పంచాయతీ సెక్రటరీ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పొడిచేడు పంచాయతీ సెక్రటరీ కిరణ్ ఇంటి నిర్మాణ పర్మిషన్ కోసం ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు కిరణ్‌కు రూ. 3వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కాంగ్రెస్‌లో తీవ్ర అయోమయం

మొదటిపేజీ తరువాయి

కలిసినంత మాత్రాన? మిలాఖత్ అయినంత మాత్రనా.. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతాయనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచారంలో ప్రస్తావించాల్సిన అంశాలపై రోజుకో నియోజకవర్గం నేతలతో మాట్లాడుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని నేతలతో సమావేశమయ్యారు. గత ఎన్నికల్లో చేవెళ్ల నుంచి విజయం సాధించిన రంజిత్ రెడ్డి ఈ మధ్య కాలంలోనే కాంగ్రెస్‌లో చేరారు. దీనిపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీ వీడిపోతున్న వారిని, ముఖ్యంగా ఎంపీ రంజిత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రవ విమర్శలు చేశారు. పార్టీ సీనియర్ నాయకురాలు తన సోదరి అని చెప్పుకుని కవితపైన కేంద్ర ప్రభుత్వ సంస్థలు సోదాల పేరుతో దాడి చేసి అరెస్టు చేసిన రోజే.. రంజిత్ రెడ్డి నవ్వుకుంటు పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరిన స్వార్థపరుడు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాదు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళారని చర్చించుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి మనుసులు కలిసినంత మాత్రాన మిలాఖత్ అయినంత మాత్రనా.. కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతాయనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. ఎంపీ ఎలక్షన్‌లపై కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అయోమయం నెలకొని ఉంది. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు. సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం. చేవెళ్ల నియోజకవర్గంలో 13న కెసిఆర్ బహిరంగ సభ ఉంటుంది. సామాజిక సమీకరణాల రీత్యా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు సులభం అవుతుంది. అని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజులతోపాటు బీసీల కోసం కొన్ని దశాబ్దాలుగా అండగా నిలబడిన వ్యక్తి అని అన్నారు. ఒకవైపు బీసీల కోసం పాటుపడుతూనే, మరోవైపు అన్ని సామాజిక వర్గాలను, మైనార్టీలను కలుపుకుపోయిన మంచి మనిషి, నాయకుడు కాసాని అంటు కితాబు ఇచ్చారు.

బిజెపి రైతు రుణమాఫీ గురించి మాట్లాడడమా

మల్కాజ్‌గిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ నాయకులు రైతు రుణమాఫీ గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటదని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన

మల్కాజ్‌గిరి పార్లమెంట్ సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. ఈటల రాజేందర్.. హుజురాబాద్, గజ్వేల్‌లో ఓడిపోయి.. ఇక్కడ టికెట్ తెచ్చుకున్నాడు. మేడ్చల్‌లో రాజేందర్ మాట్లాడుతూ రైతులపై ప్రేమ కురిపించాడు. 2 లక్షల రుణమాఫీ ప్రకటిస్తే నేను పోటీ నుంచి తప్పుకుంటాను అని కాంగ్రెస్ సర్కార్‌కు సవాల్ విసిరాడు. ఆయన టీఆర్ఎస్‌లో ఉన్నా అనుకుంటున్నాడు. బీజేపోళ్లు రైతు రుణమాఫీ గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటది. మోదీ 10 ఏండ్లలో పద్నాలుగున్నర లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిండు. ఎవరివి అంటే.. బడా బడా బాబులు, కార్పొరేట్ సేట్లు, పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు, అదానీ, అంబానీల రుణాలు మాఫీ చేసిండు. అలాంటి పార్టీలో కూర్చొని రుణమాఫీ గురించి మాట్లాడితే చాలా చండాలంగా, దరిద్రంగా ఉందని ఈటల రాజేందర్‌పై కేటీఆర్ విరుచుకుపడ్డారు. దమ్ము, ధైర్యం ఉంటే.. మోదీ ప్రభుత్వం కంటోన్మెంట్, మల్కాజ్‌గిరికి ఏం చేసిందో చెప్పి ఓటు అడుగు. ఈ పదేండ్లలో ఏం చేసింద్రు అనిగట్టిగా అడిగితే జై శ్రీరాం అంటున్నరు. అది తప్ప ఏం లేదు. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో 11,560 కోట్ల రూపాయాలు ఇవాళ బీజేపీ ఖాతాలో ఉన్నాయి. ఢల్లీ లిక్కర్ స్కాంలో ఒకాయన వద్ద రూ. 60 కోట్లు తీసుకొని బయటకు పంపింది వాస్తవం కాదా..? మోదీ నీతిమంతుడు అని అంటున్నారు. ఎందుకు నీతిమంతుడు 609 స్థానంలో ఉన్న అదానీని 2 స్థానంలో కూర్చోబెట్టినందుకా మోదీ నీతిమంతుడా..? అని ప్రశ్నించారు. బీజేపోళ్లు గోస ముఖం పెట్టంగానే ఆగం కాకండి. రాజేందర్ మంచి డైలాగులు కొడుతారు. హుజురాబాద్‌లో సాదుకుంటారా.. సంపుకుంటారా అని డైలాగులు వేశారు. ఓటు వేసిన పాపానికి హుజురాబాద్‌ను మళ్లీ చూడలేదు. రాగిడి లక్ష్మారెడ్డికి రాజేందర్‌లాగా సీనియార్టీ లేకపోయినా.. సీన్సియారిటీ ఉంది. కాంగ్రెస్, బీజేపీల నుంచి పోటీ చేస్తున్న ఆ ఇద్దరు కేసీఆర్ వద్ద పదవులు పొంది వెన్నుపోటు పొడిచి పోటీలో నిలబడ్డారు. కష్టకాలంలో కేసీఆర్ వెంట నడుస్తున్నా లక్ష్మారెడ్డిని గెలిపించాలి. ఇక్కడ లక్ష్మారెడ్డి కాదు.. కేసీఆర్ నిలబడ్డారు అని గెలిపించాలి అని కేటీఆర్ పేర్కొన్నారు.

దళారీ వ్యవహారం... రైతు కంట్లో కారం

- సిండికేటుగాళ్లతో ఆగమవుతున్న మిర్చీ రైతులు
- స్టోరేజీ కొరత సృష్టించి అమ్మకం అనివార్యం చేస్తున్న వ్యాపారులు
- రూ 35 వేల నుండి 07 వేలకు పడిపోయిన ధర

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 25 (నినాదం న్యూస్): రాత్రింబవళ్లు ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతు దళారుల సిండికేటుకు చితికిపోతున్నాడు. ప్రభుత్వం కల్పించిన వసతులతో గిట్టుబాటు ధర పొందే అవకాశాలున్నా, వ్యాపారులు సృష్టిస్తున్న అనివార్యతను అదిగమించలేక విలువైన పంటను రైతులు ఎంతో కొంతకు వొదిలేసుకుంటున్నారు. దీనిలో మిర్చీ రైతుల గోసయితే మరీ దారుణంగా మారింది. గతేడాది క్వింటాలుకు రూ35 వేలు పలుకగా సదరు సిండికేటుగాళ్ల మూలంగా క్రమేపీ రూ 22 వేలు,ఆపై రూ 17 వేలు, అటుపై రూ14వేలు ప్రస్తుతం కేవలం రూ 7 వేలకు పడిపోయింది. ఇలా ఈ ఏడాది మిరప రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. గతేడాదితో పోల్చితే ఈ సారి సీజన్ ప్రారంభం నుంచే క్రమంగా ధరలు పడిపోతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు, పంట సాగుకు అధిక వ్యయం మిర్చి రైతులను కుదేలు చేస్తుండగా, వీటికి తోడు రెండు రోజులు నుండి వాతావరణ పరిస్థితుల్లో అనూహ్యంగా వస్తున్న మార్పుల కారణంగా తేమశాతం పెరగి అది మిర్చీ రైతులపై త్రీవ ప్రభావం చూపుతుంది. గత ఏడాది డిసెంబర్ నుండి ఈ నెల 18 వరకు 15.57 లక్షల మిర్చి బస్తాలు మార్కెట్ కి రాగా, ఈసారి ఊహించని విధంగా ఎక్కువ సరుకు మార్కెట్ కు చేరింది. ఉమ్మడి వరంగల్ తో పాటు చుట్టుపక్కల రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, చతిస్ గడ్, తదితర ప్రాంతాల నుండి మార్కెట్ కు సరుకు వస్తుండంతో ఈ ఏడాది 40 లక్షల బస్తాల వరకు వచ్చే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు అంచనావేస్తున్నాయి. అంతర్జాతీయంగా మారిన పరిణామల వల్ల మిర్చి ధరలు పడిపోవడం అదే అనువుగా మార్కెట్లో వ్యాపారులు అధికారులు సిండికేట్ గా మారుతున్నదంతో రైతులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి.

శీతల గిడ్డంగుల కృత్రిమ కొరత... మార్కెట్లో ఈనెల 12న నాణ్యత ఉన్న తేజ రకం మిర్చి పంటకు జెండా పాటలో క్వింటాలకు రూ. 20, 200 పలికింది. సోమవారం రూ. 19, 400, మంగళవారం 19,600 ధరకు పరిమితమయ్యింది. రెండు రోజుల నుండి వాతావరణ పరిస్థితి కారణంగా మిర్చిలో తేమశాతం పెరిగిందని దాని మూలంగానే ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నట్టు వ్యాపారులు చెబుతున్నారు. అయినా ఈ ధరలు ఒక ల్యాటు వరకు మాత్రమే పరిమితం చేసి మిగిలిన బస్తాలన్నీటికీ జెండా పాట పై రూ 2000 నుండి రూ 6000 వరకు ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఎంతో కష్టపడి పండించిన తమ పంట అమ్ముకుందామని వస్తే రోజుల తేడాలోనే వేలల్లో వ్యత్యాసం ఉంటుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా శీతల గడింగుల్లోని స్థలం కొరత సృష్టించటం మూలంగానే వారు చెప్పిన ధరకు సరుకు అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

దళారుల మూలంగా వేలల్లో నష్టపోతున్నాం
- గుర్రాల నరసింహులు రైతు
- ఎర్రగుంటపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

ఈ ఏడాది వండర్ హోట్ రకానికి చెందిన మిర్చి పంట సాగు చేశాను. పెట్టుబడి కింద రెండు లక్షల రూపాయల వరకు ఖర్చయింది. మొదటి సారి ఏడు బస్తాలను మంగళవారం మార్కెట్ కు తీసుకురాగా, క్వింటాలుకు రూ 17వేల వరకు పలుకుతుంటే, మిర్చిలో తేమ శాతం ఉందని వ్యాపారులు కేవలం రూ 12000 ధరే ఖరారు చేశారు. దీంతో రూ 5 వేలు నేను నష్టపోవాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా నా కళ్లల్లో కన్నీళ్లు తిరిగాయి.

గడువులోగా సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 27 (నినాదం న్యూస్): ప్రభుత్వం సూచించిన గడువులోగా (సీఎంఆర్) కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాలను పూర్తి చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాలపై, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్, 23-24, సంవత్సర లక్ష్యం 38.039 మెట్రిక్ టన్నులనీ ఈ లక్ష్యాలను ప్రభుత్వ సూచించిన గడువులోగా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత మిల్లర్లను ఆదేశించారు లేని పక్షంలో సంబంధిత మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అందులో భాగంగానే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో 185 సెంటర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరుపతి సంఘం ఆధ్వర్యంలో 125 ఐకెపి ఆధ్వర్యంలో 49 జీసిసి ఆధ్వర్యంలో 7 తదితర 4 కేంద్రాలను ఏప్రిల్ 1వ తేదీన ఏర్పాటు చేయడం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని, సంబంధిత కేంద్రాలలో మౌలిక వసతులు విద్యుత్ సరఫరా, టాయిలెట్స్, టార్పాలిన్, ప్యాడి క్లీనర్స్, గన్ని సంచులు, వేయింగ్ మిషన్, తదితరు సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వం సూచించిన తేమశాతం మేరకు మ్యాచ్చర్, చూసి ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అకాల వర్షాల కారణంగా పంట ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల నియమ నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ నాయకుల ద్వారా ప్రారంభోత్సవాలు చేయకూడదని, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులకు సూచనలు జారీ చేశారు. ప్రతి కేంద్రంలో వ్యవసాయ శాఖ, ఐకెపి, సహకార శాఖ, హార్టికల్చర్, సంబంధిత అధికారులు, బృందంగా ఏర్పడి కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు చేయుటలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, వ్యవసాయ శాఖ అధికారి హరి ప్రసాద్, డీఎస్ఓ రాజేందర్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిహెచ్ఓ మరియన్న, మిల్లర్లు, తదితర సంబంధిత పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా కల్యాణ మహోత్సవం

కోదాడ,మార్చి 27 (నినాదం న్యూస్): కోదాడ మండలం, తొగర్రాయి గ్రామం లోని ప్రముఖ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా స్వామివారిని పెళ్లి కుమారుడిగా గరుడ వాహనం పైన ముస్తాబు చేసి, అమ్మవార్లను పెళ్లి కూతురులుగా అలంకరించి పల్లకిలో వేంచింపచేసి దివిటీ ఉత్సవం, ఎదురుకోలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు స్వామి యొక్క వైభవాన్ని అమ్మవార్ల యొక్క విశేషాలు ప్రవచనం ద్వారా వివరించారు. ఆ తరువాత కళ్యాణ మండపానికి చేరుకున్న స్వామివారు అమ్మవార్లకు తిరుకళ్యాణ మహోత్సవం జరిపారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, పట్టువస్త్రాలు సమర్పణ, జీలకర్ర బెల్లం, ఆభరణాల సమర్పణ, మాంగల్య ధారణ, ముత్యాల తలంబ్రాలు వంటి వైదిక క్రతువులను వేద మంత్రాలతో అర్చకులు విష్ణువర్ధన ఆచార్య, రాకేష్ శర్మ, రామకృష్ణ ఆచార్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు - జ్యోతి, దేవాలయ చైర్మన్ వెంకటేశ్వర రావు - సంధ్య, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపిటిసి గురవమ్మ, దేవాలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీధర్, సురేష్ మరియు పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- ఏప్రిల్ 1వ తేదీలోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరుగకుండా కొనుగోళ్లు జరపాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 27 (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు, వ్యవసాయ, సహకార, డిఆర్డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో 2023-24 యాసంగి ధాన్యం కొనుగోళ్ల పై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 189 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, సుమారు లక్ష 20 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికపుడు కేంద్రాల నుండి మిల్లులకు తరలించాలని తెలిపారు. నిబంధనల ప్రకారంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఏప్రిల్ 1వ తేదీ వరకు ప్రతి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు దాన్యం కొనుగోలు ప్రక్రియ నడుస్తుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని, ఉల్లంఘన జరిగితే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రజా ప్రతినిధులకు చెందిన ఫ్లెక్సీలు, ఫోటోలు లాంటివి లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ,హమాలీలు వడ దెబ్బకు గురి కాకుండా టెంట్లు, షేడ్ నెట్ లు, చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి నీడ ఉండేవిధంగా చూసుకోవాలని త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్యాడి క్లీనింగ్ మిషన్లను, తేమ శాతాన్ని కొలిచే మాయిచ్చర్ మిషన్లను, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. లీగల్ మెట్రాలజీ అధికారుల ద్వారా ధ్రువీకరణ పొందిన కాంటాలు, ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్ లను ఉపయోగించాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రెండు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ఒక దానిలో నాణ్యత ప్రమాణాల గురించి , మరొక ఫ్లెక్సీలో అధికారుల ఫోన్ నెంబర్లు, అలాగే రైతులు పాటించవలసిన నిబంధనలు, పాటించకూడని నిబంధనలను సంబంధిత ట్రాన్స్పోర్ట్ నంబర్‌ను తెలిపే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ విస్తీర్ణాన్ని బట్టి కొనుగోలు కేంద్రానికి కావలసిన గన్ని బ్యాగులను ముందే సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు కేంద్రం ఇన్చార్జులు ఏ రోజుకారోజు 16 పాయింట్లతో కూడిన డాటాను తప్పక ఆన్లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. టాగ్ చేసిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని తరలించాలని ట్యాగింగ్ లేని మిల్లులకు ధాన్యం తరలిస్తే కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లు కూడా ట్యాగ్ చేయక పోతే దిగుమతి చేసుకోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులూ ఉన్న వాట్సప్ గ్రూపు ద్వారా అధికారులకు తెలియజేయాలన్నారు. ఏప్రిల్ 1వ తేదీ కల్ల తప్పకుండా మండలానికి ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు బరోసా కల్పించాలన్నారు. రైతులు ధాన్యం వివరాలకు సంబంధించి ప్రతి కొనుగోలు కేంద్రంలో రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. వానా కాలం పంట కొనుగోలుని విజయవంతంగా నిర్వహించామని అదే స్ఫూర్తితో యాసంగి పంటను ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు తమ సెల్ ఫోన్ నెంబర్లను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. రైతులు రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టకుండా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తాలు, తేమ, గులకరాలు, మట్టి లాంటివి లేకుండా నాణ్యత పాటించాలని రైతులకు రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నాణ్యత కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతులు తమ వెంట పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీలను తీసుకువెళ్ళాలని సూచించారు. వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ చేపట్టడం జరిగిందని దీని ద్వారా వ్యవసాయ శాఖ ఏ.ఈ.ఓలు వారి ప్రాంతంలోని రైతులు పండించిన పంటల వివరాలను నమోదు చేశారని దానికి అనుగుణంగా ధాన్యం కొనుగోలు జరపడానికి సులువుగా ఉంటుందని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి రైతు వేదికలో, గ్రామపంచాయతీలలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు ట్యాగింగ్ లేకుండా ధాన్యాన్ని దించుకోకూడదని, గత సంవత్సరంకు సంబంధించిన స్టాకు మిల్లుల వద్ద ఉంటే వెంటనే వాటికి సంబందించిన వివరాలు తెలియజేయాలని మిగిలిన సిఎంఆర్ ను మే చివరి వరకు పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా రైతుల సమస్యల కోసం పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి ఆ నంబర్ ను రైతులకు తెలియజేయాలని ప్రతి గ్రామ పంచాయతీ లలో, రైతు వేదికలలో పోస్టర్స్ అంటించాలి. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైసు మిల్లులను ఆ మండలానికి సంబందించిన తాసిల్దార్, ఎంపిడివో, వ్యవసాయ అధికారులు ప్రతీ రోజు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. రైస్ రీసైక్లింగ్ అనేది జరగకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ఏదైనా రైతు మద్దుతు ధర కంటే ఎవరైనా తక్కువ దరకు విక్రయించొద్దని, దళారుల బారిన పడి తక్కువకు విక్రయించొద్దని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ నరేష్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాఘవేందర్, పౌర సరఫరాల అధికారి నర్సింగ్ రావు, డిసిఓ శైలజ, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, తూనికలు కొలతల అధికారి శ్రీలత, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, రవాణా అధికారి సంధాని, కొనుగోలు కేంద్రాల ఇన్ ఇన్చార్జ్‌లు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటమే విజయానికి తొలి మెట్టుగా మొదలైన రాజకీయ ప్రస్తానం

- అజాత శత్రువుగా, అందరి వాడుగా ప్రసిద్ధి
- ఎమ్మెల్యేగా మానుకోట అభివృద్ధికి బాటలు
- కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావడంలో కీలక భూమిక
- సీఎం ముఖ్య సలహాదారుడిగా మరింత పెరిగిన బాధ్యత
- కేసముద్రం మండలానికి దక్కిన అరుదైన గౌరవం

సౌమ్యుడు.. మృదుస్వభావి.. స్నేహశీలి.. సున్నితమనస్కుడు.. ఎవరినీ నొప్పించని తత్వం ఆయన సొంతం... ఓటమితో మొదలైన ఆయన రాజకీయ జీవితం ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్ లో ముఖ్య భూమిక పోషించే స్థాయికి ఎదిగేలా చేసింది. ఆయన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశారు. ఒకానొక దశలో ఆయన రాజకీయ జీవితం ముగిసిందని ప్రచారం జరిగింది. కానీ, ఏనాడూ ఆందోళన చెందలేదు. ఆవేశపడ లేదు. పడి లేచిన కెరటంలా రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు ఆయనే వేం నరేందర్ రెడ్డి, ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్ లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య సలహా దారుడిగా పనిచేస్తున్నారు. ఆయన కుటుంబ, రాజకీయ నేపథ్యం, ప్రజలకు చేసిన సేవ కార్యక్రమాలపై 'నినాదం' స్పెషల్ స్టోరీ మీకోసం..

కేసముద్రం, మార్చ్ 27, (నినాదం న్యూస్): వేం నరేందర్ రెడ్డి.. ఇప్పుడు ఆ పేరుకు ప్రత్యేక పరిచయం అవసరం లేదు, కేసముద్రం మండలము అర్పణపల్లి గ్రామం లో జన్మించిన రైతు బిడ్డ రాష్ట్రానికే దిక్సుచి అంటే, తను పడిన కష్టం, అంకుటిత దీక్ష, మడమ తిప్పని మనస్తత్వం అన్ని కలిసి తనని రాష్ట్రం లో గొప్ప నాయకుణ్ణి చేశాయి.

వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని... తెలంగాణ ఉద్యమంలోనూ వేం నరేందర్రెడ్డి కుటుంబం కీలక భూమిక పోషించింది. రజాకార్ల దురాగాతాలకు ఎదురొడ్డి పోరాడిన వేం పుల్లారెడ్డి (నరేందర్ రెడ్డి తాత) వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న నరేందర్ రెడ్డి ఆదినుంచి నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్నారు. ఆయన కుటుంబ మంతా రాజకీయ మయమే. గూడూరు మండలం తీగలవేణి కి చెందిన పుల్లారెడ్డి నవాబుల కాలంలో రజాకార్ల దోపిడీకి వ్యతి రేకంగా పోరాటాలు నడిపిన చరిత్ర ఉంది. కేసముద్రం మండలం అర్పనపల్లిలో కూడా ఆస్తులు సంపాదించుకుని అక్కడే స్థిరపడ్డారు. ఆయన కుమారుడే వేం చెన్నకృష్ణారెడ్డి. ఈయనే నరేందర్ రెడ్డి తండ్రి, తన పద హారేళ్ల వయస్సులోనే రజాకార్ల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించి, తీగలవేణి నుంచి అర్ప నపల్లికి వచ్చి కొద్దికాలం పాటు రజాకార్ల నిర్బంధంతో అజ్ఞాతంలో గడిపిన వ్యక్తి కృష్ణ రెడ్డీ, గ్రామ పెద్దగా వ్యవహరిస్తూ గూడూరు, కేసముద్రం, నెక్కొండ మండలాల్లోని దాదాపు 50 గ్రామాల్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా.. తానే ఆదుకున్నారు. అంతేకాదు... నాయక్పల్లి, తీగలవేణి, అర్పనపల్లి గ్రామాలు కలిపి ఒకే గ్రామపంచాయతీ కింద ఉన్నప్పుడు సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై దాదాపు 20 ఏళ్లు ప్రాతినిధ్యం వహించారు. ఇక్కడి వ్యవసాయాన్ని నమ్ముకుని పనిచేసిన ఆయనకు ఇద్దరు కుమారులు సంతానం. పెద్ద కుమారుడు వేం పురుషోత్తం రెడ్డి, చిన్న కుమారుడే వేం నరేందర్ రెడ్డి. ఈయన తన సోదరుడైన దివంగత వేం పురుషోత్తం రెడ్డి మొదట్నుంచి నరేందర్రెడ్డితో కలిసి రాజకీయాల్లో పనిచేశారు.

క్రమశిక్షణ గల కార్యకర్తలు... అన్నదమ్ములు... వేం సోదరులు 1977 నుంచి జనతా పార్టీలో ఉంటూ పూర్తిస్థాయి రాజ కీయాల్లో కొనసాగారు. 1983 తెలుగుదేశం ఆవిర్భావంతో ఇరువురు టీడీపీలో చేరారు. క్రమశిక్షణ గల కార్యకర్తలుగా గుర్తింపు తెచ్చుకున్నారు. వేం నరేందర్ రెడ్డి కళాశాలలో గ్రాడ్యు యేషన్ చేస్తున్న కాలంలోనే సెక్రటరీగా విద్యార్థి సంఘ నేతగా పని చేశారు. కేసముద్రంలో రీక్రియేషన్ క్లబ్ ఏర్పాటు చేసి దాదాపు 15ఏళ్ల పాటు అనేక సేవా కార్యక్రమాల్లో చేపట్టారు.

కాంగ్రెస్‌లో క్రియాశీలకం... ఆయన 26 జూన్ 2021 లో తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమి తుడయ్యాడు. ఆయనను 2023 తెలంగాణ శాసన సభ ఎన్నికల ప్రచార కమిటీ, ప్లానింగ్ కమిటీ కన్వీనర్ గా కాంగ్రెస్ పార్టీ నియమించింది. వేం నరేందర్ రెడ్డిని 2024 జనవరి 20న తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారాల ప్రధాన సలహాదారుగా నియమించడంతో ఆయన బాధ్యత మరింత పెరిగింది.

రాజకీయ రంగ ప్రవేశం... మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామంలో 1960లో జన్మించారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాస్యం స్థానికంగానే సాగింది. అనంతరం వరంగల్ సీకేఎం కాలేజీలో బీఏ పూర్తి చేశారు. 2001లో నల్లబెల్లి జడ్పీటీసీగా బరిలో నిలిచి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. కానీ, అప్పటి పరిస్థితుల నేపథ్యంలో ఓడిపోయారు. అనంతరం వేం నరేందర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నుంచి 2004లో మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మహబూబాబాద్ నియోజకవర్గం అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009లో జరిగిన ఎన్నికల్లో ఎస్టీక్ రిజర్వ్ అయ్యింది. దీంతో 2010లో పశ్చిమ వరంగల్ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. వేం నరేందర్ రెడ్డి 2015లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో ఎమ్మెల్సీ కోటా స్థాయికి జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయాడు. 2015లో ఓటుకు నోటు కేసు తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో ఆయన 29 అక్టోబర్ 2017లో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన 26 జూన్ 2021లో తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితుడయ్యారు. ఆయనను 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచార కమిటీ, ప్లానింగ్ కమిటీ కన్వీనర్ గా కాంగ్రెస్ పార్టీ నియమించింది. సీఎం అనుముల రేవంత్ రెడ్డితో పదహారేళ్ల స్నేహబంధంతో వేంనరేందర్ డ్డికి కాంగ్రెస్ సర్కార్లో సముచిత స్థానం లభించింది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడిగా వేం ను నియమించింది.

స్నేహానికి ప్రతీక రేవంత్ రెడ్డీ, నరేందర్ రెడ్డి

2004 నుంచి ఇద్దరు స్నేహితులు..

వేం నరేందర్ రెడ్డికి, సీఎం రేవంత్ రెడ్డికి 2004 నుంచి ఇద్దరు మంచి స్నేహితులు 2004 లో వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. రేవంత్ రెడ్డి జడ్పీటిసీ గా, స్థానిక సంస్థ ఎమ్మెల్సీ గా, 2009లో ఎమ్మెల్యే గెలిచారు. యువ నాయకత్వం కావడంతో అప్పటి నుంచి స్నేహ బంధం మరింత చిగురించింది. అప్పటి నుంచి ఏ కష్టమొచ్చినా... ఇద్దరు కలిసే ఉన్నారు. ఏ విషయమైనా పరస్పరం చర్చించుకునేవారు. స్థానిక నాయకుడు కావటం తో వేం పైన ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. నరేందర్ రెడ్డి భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వేడుకుంటూ.....

సంపాదకీయం

మోడీ ధృతరాష్ట్ర కౌగిలి రాజకీయాలు !

ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడం వల్ల ప్రయోజనం ఉంటుందా అన్న అనుమా నాలు చాలామందికి ఉన్నాయి. ఎందుకంటే ఎపిలో, తెలంగాణలో ఏదో కేసుల్లో అందరినీ ఇరికించి ఏడ్పించినవారే. రేవంత్ రెడ్డిని కేసులో ఇరికించిన కెసిఆర్‌కు భంగపాటు తప్పలేదు. అలాగే జగన్ కూడా టిడిపి వారిని అరెస్ట్ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వాన్ని నడిపారు. ఈ క్రమంలో రాజకీయాలను పరిశీలిస్తే కక్షసాధింపు రాజకీయాలను ప్రజలు సహించరని గుర్తించాలి. అక్రమాలు లేదా అన్యాయాలు జరిగితే అన్ని కేసులను ఒకే తరహాలో చూసి, వాటిపై చర్య తీసుకోవాలి. కేజ్రీవాల్ అరెస్ట, కవితల అరెస్ట్ మోడీ ప్రభుత్వానికి సాధారణంగానే కనిపించవచ్చు. కానీ ఇంతకన్నా ఘోరంగా ఉన్నాయనుకుంటున్న కేసుల్లో ఇది రంగంలోకి దిగడం లేదు. ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్, అంతకుముందు చంద్రబాబుల అవినీతి విషయంలో పెద్దగా దర్యాప్తు సాగలేదు. అందుకే ప్రజలకు కేంద్రం దర్యాప్తులపై అనుమానాలు ఉన్నాయి. తెలంగాణలో మోదీ పర్యటించిన రోజే కేసీఆర్ కుమార్తె కవితను ఢల్లీ మద్యం కేసులో అరెస్టు చేశారు. సరిగ్గా వారం రోజులకు ప్రధాని భూటాన్‌లో ఉన్నప్పుడు ఢల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌ను అరెస్టు చేశారు. కవిత అరెస్టుతో కేసీఆర్ ఆత్మరక్షణలో పడిపోయారు. ఇది కెసిఆర్ ఊహించివుండదు. ఇక కేజీవ్రాల్ అరెస్టు వల్ల వచ్చే రాజకీయ పర్యవసానాలను ఎదుర్కోవడానికి కూడా బిజెపి సిద్ధమై ఉండే వుంటుంది. అందుకే ఈ ఇద్దరి అరెస్ట్‌ను ప్రజలు పెద్దగా స్పందించడం లేదు. ఎందుకంటే ఇంతకన్నా ఎక్కువగా అక్రమాలు, అన్యాయాలు చేసిన వారిని వదిలి పిచ్చుకలపై పడ్డారన్న భావన ప్రజల్లో ఇప్పుడిప్పుడే చర్చ సాగుతోంది. అందువల్ల అవినీతికి సంబంధించిన ఎలాంటి కేసులైనా వదలకుండా ముందుకు సాగితేనే బిజెపి నిజాయితీ గురించి సానుకూలంగా స్పందిస్తారు. ఈసారి ఢల్లీ ఎన్నికలు ఆరవ దశలో మే 25న నిర్ణయించారు. అంటే కేజీవ్రాల్ అరెస్టు జరిగిన రెండు నెలలకు ఢల్లీలో ఎన్నికలు జరుగబోతున్నాయన్నమాట. ఢల్లీలో పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ఈ మాత్రం సమయం చాలునని నరేంద్రమోదీ అంచనావేసుకుని ఉంటారని అనిపిస్తోంది. ఢల్లీలో గత ఎన్నికల్లో ఏడుకు ఏడుసీట్లు గెలిచిన బీజేపీ ఈసారి ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ చేతులు కలపడంతో కొంత ఎదురు గాలి తప్పదని భావించి ఉంటుంది. కేజీవ్రాల్‌ను అరెస్టుచేయడం ద్వారా ఆప్‌ను పూర్తిగా అణచివేయాలన్న లక్ష్యం మోడీలో కనిపిస్తోంది. అంతెందుకు మోడీ తన హయాంలో ప్రాంతీయ పార్టీలను దగ్గరకు తీసుకోవడం, వాటిని తుదముట్టించడం అన్న యత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో మోడీ వల్ల ప్రజలకు అంతా మంచే జరిగితే ప్రజలు వీటిని పెద్దగా పట్టించుకోరు. అలాకాకుండా తన రాజకీయ ఎదుగుదలకు అడ్డంగా ఉన్న పార్టీలను మట్టుబెట్టి, ప్రజలను కూడా ధరలు ఇతరత్రా జిఎస్టీ లాంటి పన్నులతో దెబ్బ తీయాలని చూస్తే ప్రజలకు కూడా ఎక్కడో ఒకచోట గట్టిగా దెబ్బకొడతారని బిజెపి గుర్తిస్తే మంచిది. అందుకే కేజ్రీవాల్ అరెస్ట్ తరవాత పరిశీలిస్తే ఢల్లీ ఎన్నికల షెడ్యూలే కాదు, ఇతర రాష్ట్రాల్లోఎన్నికల తేదీలు కూడా బీజేపీ వ్యూహరచనకు అనుగుణంగా ఉన్నాయని గమనించవచ్చు. బీజేపీ పెద్దగా ప్రభావం చూపలేని తమిళనాడు, కేరళ ఎన్నికలు మొదటి రెండు దశల్లోనే ఎన్నికలను నిర్వహిస్తున్నారు. బీజేపీ తనకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికలను వివిధ దశల్లో చివరి వరకూ నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌కూ, బీజేపీకీ మధ్య ముఖాముఖి పోటీ జరిగితే బీజేపీదే పై చేయి అవుతుందని మోదీ భావనగా కనిపిస్తోంది. అందుకే ప్రాంతీయ పార్టీలను దెబ్బతీస్తే కాంగ్రెస్ చచ్చిన పాము కనక దాని సంగతి తరవాత చూసుకో వచ్చన్న భావన ఉన్నట్లుగా కనిపిస్తోంది. తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వాన్ని, గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఒకే గాటన కట్టి విమర్శలు చేయడం వల్ల కూడా బిజెపికి పెద్దగాలాభం ఉండదు. ఇక్కడ కవితను అరెస్ట్ చేయడం వల్ల బిఆర్ఎస్‌ను దెబ్బతీయడం జరగవచ్చు. కానీ అప్పుడే రేవంత్‌పై నిందలు వేస్తే మాత్రం ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని బిజెపి గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఇటీవలే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ దూకుడును తట్టుకొని బీజేపీ ప్రభంజనం సృష్టించడం కూడా అంత సులువు కాదు. 17 సీట్లు గెలుస్తామని చెప్పడం అతిశయోక్తి కాక తప్పదు. మోదీ ఎంత బలవంతుడైనా స్థానిక నేతలు బలంగా లేకపోతే విజయం సాధించడం కష్టం. స్థానిక నాయకత్వం బలంగా లేకపోవడం కారణంగా తెలంగాణలో కనీసం 17మంది గట్టి నాయకులను తయారు చేసుకోలేక పోయారు. ఇతర పార్టీ నేతల్ని, వ్యాపారస్తుల్ని లాగి వారికి అప్పటికప్పుడే సీట్లు ఇవ్వడం చూస్తే దీనిని అర్థం చేసుకోవచ్చు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోనూ బిజెపికి సొంతంగా బలం లేదు. అక్కడ పొత్తులో భాగంగా టిడిపి, జనసేన ఊపులో ఒకటి రెండు సీట్లు గెలిస్తే ఎక్కువే. ఆరు సీట్లకు పోటీ చేస్తున్న బీజేపీని తెలుగుదేశం గెలిపిస్తే తప్ప గట్టెక్కలేరు. కేరళలో కేంద్ర మంత్రులతో పోటీ చేయించినా ఖాతా తెరుస్తుందా అన్నది అనుమానమే. కర్ణాటకలో కూడా బీజేపీ గత ఎన్నికల్లో 28కి 26 సీట్లు గెలిచినా ఈసారి అన్నిసీట్లు గెలవడం సాధ్యపడదని ప్రచారం సాగుతోంది. అధికారం పోవడంతో మళ్లీ యడ్యూరప్పకు ప్రాధాన్యత పెంచారు. అలాగే గాలి జనార్దన్ రెడ్డి స్థాపించిన 'కల్యాణ రాజ్య ప్రగతి పక్ష' పార్టీ వల్ల బీజేపీకి వచ్చిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయనను బీజేపీలో చేర్చుకోవల్సివచ్చింది. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపచేయడం, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను, పార్టీ నేతలను అరెస్టు చేయడం, ప్రత్యర్థులపై ఏజెన్సీలను ప్రయోగించడం వంటి చర్యల ద్వారా తమ పార్టీ బలం పెంచుకోగలమని బీజేపీ నేతలు అనుకుంటే అది పొరపాటు కాగలదు. అక్రమార్కులను నిజంగానే లోపల వేస్తున్నదని గట్టిగా నమ్మిక వస్తే తప్ప బిజెపివన్నీ రాజకీయ ఎత్తుగడలుగానే ప్రజలు భావిస్తారు. అందువల్ల ఇలాంటి చర్యలకన్నా ప్రజలకు ఏం మంచి చేస్తే తమ వెంట ఉంటారో ఆలోచన చేస్తే మంచిది.

జాతి తలరాతను మార్చేది రాజకీయాలే

(ప్రజల తల రాతను మార్చేది ఎన్నికలే)

రాజకీయాలు అంటే అవి నాయకులకే పరిమితమైన వనిసాధారణ పౌరసమాజం రాజకీయాల పట్ల ఆసక్తి శ్రద్ధ పెట్టకపోవడం శోచనీయం. బ్రిటిష్ పాలన విముక్తి కొరకు జరిగిన పోరాటాల్లో ప్రాణాలకు తెగించి పోరాడిన భారత దేశ ప్రజలు స్వాతంత్ర్య అనంతరం రాజకీయాలపట్ల ఉదాసీన వైఖరి అవలంభించడం వల్ల రాజకీయాలు నేరచరితుల రౌడీల మాఫీయాల ధన స్వాముల పరమైనాయి.

రాజకీయాలు నాయకులకు మాత్రమే రిజర్వ్ చేయబడ్డాయన్న మానసిక భావన సమాజంలో స్థిరపడి పోయింది.

మనం రాజకీయాల గురించి పట్టించుకోక పోయిన మన సమాజములో ఆర్థిక 'సామాజిక సాంస్కృతిక 'సాంఘిక ఉద్యోగ ఉపాధి పెట్టుబడి ఉత్పత్తి ఉత్పాదకత స్వదేశీ విదేశీ వర్తకం వ్యారం విధ్య వైద్యం ఆరోగ్యం విదేశీ విధానాల రూపకల్పనలో మౌలిక మార్పులు తెచ్చి మన జీవితాలను భవిష్యత్తును మన పిల్లలభవిష్యత్తును మార్చ గలిగేది రాజకీయాలు మాత్రమేనన్నది చారిత్రిక వాస్తవం .

★మనిషి రాజకీయ జీవి★

మనిషి పుట్టుకతో సంఘజీవి అధికారం కోసం రాజకీయ జీవి అవసరాల కోసం ఆర్థిక జివి పుట్టుకతో పలు రకాల పాత్రలు పోషిస్తాడు .

★ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు★ ప్రజలు తమకున్న ఓటు హక్కుతో ఐదు సంవత్సరాల పదవీ కాలానికి ప్రజా ప్రతినిధులను ఎన్నుకొని ప్రభుత్వాల ఏర్పాటులో క్రియా శీలకంగ పాల్గొంటారు. ఓటు అనే ఆయుధంతో ఓటరు తమ ఆకాంక్షలు అవసరాలు తీర్చే ప్రభుత్వాలకు అధికారం ఇస్తాడు .

★అభివృద్ధి సాధకులకు ఎన్నుకోవాలి★

జాతి తల రాతలు మార్చే సమాజ సేవకులను సామర్థ్యం' సత్తాగల అభివృద్ధి సాధకులను చట్ట సభలకు అభ్యర్థులుగా ఎన్నుకోవాలి. ఓటు వేసే ముందు గత ఎన్నికల్లో పార్టీలు ఇచ్చిన వాగ్దానాల అమలును ఎన్నికల మేనిఫెస్టో పట్ల ఆలోచించాలి.

★తల రాతను మార్చేది ఓటు★

బాధ్యత గల పౌరుడిగా మన జీవితాన్ని తద్వారా జాతి తల రాతను మార్చేది మన ఓటుతోనే వీలవుతుందనే వాస్తవాన్ని మరువ రాదు. ఎవరికి ఓటు వెయ్యాలి ? ఎందుకు ఓటు వేయాలి? జాతి భవిష్యత్తు 'దేశఐక్యతా సమగ్రత' దేశ సార్వభౌమా ధికార రక్షణ భద్రత దేశ రక్షణ ఆర్థిక వ్యవస్థ స్వయంసమృది సుస్తిరాభివృద్ధి ఉపాధి ఉత్పాదక సామర్థ్యం ప్రజల జీవన ప్రమాణాల స్థాయిని మెరుగు పరిచే పార్టీ అభ్యర్థులను చట్ట సభ సభ్యులుగా ఎన్నుకోవాలి.

రాజకీయ పార్టీల విదానాలు సిద్ధాంతాలు కట్టుబాట్లు నిబద్ధత నిజాయితీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవలంబించే రాజకీయ వ్యూహాలు ఉద్యమాలను పరిశీలించాలి . ఏ పార్టీ, మన దేశాన్ని, మన ధర్మాన్ని రక్షించడానికి కట్టుబడి ఉంది? ఏ పార్టీ లంచ గొండితనంతో కూరుకుపోయి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుంది. అభివృద్ధి సంక్షేమం పేరున అమలౌతున్న పథకాల ప్రయోజనాలు అధికారంలో ఉన్న వారి కుటుంబానికి లబ్ది చేకూరుస్తున్నాయనే అంశాల మీద ఓటర్లు అవగాహన కలిగి వుండాలి .

సహజ వనరులు మానవ వనరుల అభివృద్ధికి ఉపయోగపడే దీర్ఘ కాలిక ప్రయోజనాలకు పెద్ద పీట వేసి పేదరికం నిరుద్యోగం తగ్గించి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే సరైన పార్టీకి ఓటు వేసి ప్రగతి శీల సమాజ స్థాపనకు చేయూత నివ్వాలి. మన ఓటుతోనే ప్రభుత్వాలు ఏర్పడతాయి! మనం ఓటు వేసేది ఎవరికో అధికారం ఇవ్వటానికి కాదు. మన జాతి తల రాతను మార్చి ఉజ్జ్వల భవిష్యత్తు కోసం ఓటరు ఓటు వేసే ముందు పార్టీల మేనిఫెస్టో అంశాలు నిర్ణీత పదవీ కాలంలో అమలు అవుతాయా? లేదా? తెలుసుకోవాలి . రాజకీయాల పట్ల ప్రతి పౌరుడు ఆసక్తి అవగాహన కలిగి వుండాలి. మనం రాజకీయం చేయక పోయినా రాజకీయాలు తెలుసు కోవటం నేటి తక్షణ అవసరం .

★ఓటు బుల్లెట్ కంటే బలమైంది★(ఓటు నిశ్శబ్ద విప్లవం)

దేశ రాజకీయాలకు వెగటు పుట్టిస్తున్న ధన' రౌడీ రాజకీయాలతో పరువు మాస్తున్న ఎన్నికల ప్రక్రియను ప్రక్షాళన చేయడానికి తమ ఓటు హక్కు వినియోగం ద్వారా అవినీతి అక్రమాల చెరలోంచి జనస్వామ్యానికి స్వేచ్ఛ ప్రసాదించే ప్రజా ఉద్యమానికి విజ్ఞత గల ఓటర్లు నేతృత్వం వహించాలి. ఓటు బుల్లెట్ కంటే బలమైంది.ఓటు ఒక నిషబ్ద విప్లవం ఓటే మన ఆయుధం! దానితోనే మనం పోరాడాలి. మన ధర్మాన్ని మనం నిలబెట్టుకోవాలి! మన బతుకులు మనం చక్కపరచుకోవాలి!

రాజకీయాలలో ప్రతి పౌరుడు క్రియా శీలక బాగస్వామి కావాలి . రాజకీయాలగురించి చర్చించాలి .

★నోటుకు ఓటు అమ్ముకో వద్దు★

ఓటు వేసే ముందు విజ్ఞత ఓటరు రాజకీయ పార్టీల హామీల ఓట్ల వేలం పాటల హోరులో హైరానా పడి నోటుకు ఓటు అమ్ముకోవద్దు. మన కులం వాడని, మన జిల్లా వాడని, మన ప్రాంతం వాడని ఓటు వేయకండి!

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి ఏపార్టీ వాడని చూడకు ఏ పాటి అభివృద్ధికి పాటుపడే వాడో ఆలోచించు.నీతి నిజాయితీగా పనిచేసేవాడికి, అవసరమైనప్పుడు జాతి భవిష్యత్తు అభివృద్ధికి సంక్షేమానికి దేశ రక్షణలో క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా అండగా నిలబడే పార్టీకి పేద బడుగు బలహీన వర్గాల జీవితాలలో జీవన ప్రమాణాలు మెరుగుపరిచే నూతన అభివృద్ధి వ్యూహా లతో ముందుకు వచ్చే పార్టీకి అభ్యర్థులకు ఓటు వేయండి

ప్రజా సంక్షమానికి పాటు పడని నేతలను ఓటు ద్వారా నిగ్గ తీయండి. ప్రజా ఆకాంక్షలు తీర్చని వారిని శంకర గిరి మాన్యాలు పట్టించే శక్తిని సమకూర్చేది ఓటు హక్కేనని విజ్ఞత గల ఓటర్లు.గుర్తించాలి. ఓటర్లు జాతి తల రాతను మార్చి రాసే విధాలుగా అవతరించాలి. ప్రజాస్వామ్య రక్షణ ప్రతి ఓటరు సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ప్రజాస్వామ్యాన్ని జన స్వామ్యంగా మార్చే ప్రక్రియలో ఓటర్లు సారథులుగా నిలువాలి.

నేదునూరి కనకయ్య
(నేదునూరి కళ్యాణ్)
అధ్యక్షులు తెలంగాణ ఎకానమిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
కరీంనగర్9440245771

నిరుద్యోగ నిర్మూలన పగటి కలేనా?

ఏడు దశాబ్దాల స్వాతంత్ర్య భారత దేశ ప్రణాళికలు' శాస్త్ర 'సాంకేతిక రంగాలలో సాధించిన గణనీయమైన అభివృధి దేశాన్ని ప్రపంచములో ఐదవ ఆర్థికశక్తి గా నిలిపినప్పటి (ఆవిర్భవించినప్పటి) పేదరికం నిరుగ్యోగ నిర్మూలన ఒక నినాదంగానే మిగిలిపోయింది. "భారత దేశం సుసంపన్నమైందే కాని భారతీయులు పేదవారు(" India is rich but Indians are poor) అన్న ఆర్థిక సూక్తి ఆర్థిక వ్యవస్థలోప్రతిబింబించడం శోచనీయం. పేదరికం 'నిరుద్యోగం పరస్పర ప్రభావిత అంశాలు. పేదరికం నిరుద్యోగితకు దారితీస్తే నిరుద్యోగం పేదరికాన్ని విస్తృత పరుస్తుంది . నిరుద్యోగ సమస్య సామాజిక ఆర్థిక సమస్యగా పరిణమించింది. "పనిచేయాలన్న ఆసక్తి అర్హతలు ఉన్నప్పటికీ పని లభించని స్థితిని నిరుద్యోగం" అంటారు. నిరుద్యోగ యువత లో అభద్రత 'అసహనం'ఆందోళన పెరిగి సామాజిక అశాంతికి దారితీయడం శోచనీయం .దేశ యువత నిరాశ నిస్పృహల్లో చిక్కుకొని "ఆత్మ హత్యలకు " పాల్పడుతున్నారు .

పెరుగుతున్న నిరుద్యోగ సమస్య ప్రజాస్వామ్య విధానాల ఉనికికి ప్రమాదకరంగా మారుతుంది .ఏ సమాజం లొఅయితే నిరుద్యోగం పెరుగుతుందో ఆసమాజంలో దారిద్ర్యం' అరాచకం' అవినీతి అక్రమాలు సామాజిక ఆర్థిక సంక్షోభాలతొ సతమతమతమౌతూ అభివృద్ధికి నోచుకోదు. నిరుద్యోగులు తమ జీవితాలను అనేకఇబ్బందులతో అతి తక్కువ వేతనాల వద్ద అల్ప ఆదాయం తొ గడపవలసిన గడ్డు పరిస్థితులు ఎదుర్కోవడం గమనార్హం.

ఆహార భద్రత 'సామాజిక భద్రత వ్యవస్థ లేకపోవడం పేదరికం లాంటి కారణాలతో చాలామంది ప్రజలు అవసరమైనా కూడు ,'గూడు ' గుడ్డ పొందలేని స్థితిలో జీవితాలు గడుపుతున్నారు . అల్ప పౌష్టికాహారం 'అనారోగ్యం ఆహార కొరత అల్ప కొనుగోలు శక్తి అల్ప జీవన ప్రమాణాలతో జీవితాలను వెలిబుచ్చుతున్నారు. కనీస అవసరాలు తీర్చుకోడానికి కావలసిన ఆదాయం పొందడం లేదు. దేశములోదాదాపు 80 శాతం మంది కార్మికులు కనీస ప్రమాణాలు పాటించని పరిశ్రమలలో తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారు. దేశంలో కేవలం ఏడు శాతం మంది మాత్రమే ఆర్థికఉద్యోగ భద్రత ఉన్న పరిశ్రమల్లో పనిచేస్తున్నారు.

★నిరుద్యోగం అంచనాలు,★

భారత ఆర్థిక వ్యవస్థ లో 7శాతం చొప్పున వార్షిక వృద్ధి జరిగినప్పటికి ఉద్యోగాల కల్పనలో వెనుకబడి వున్నాము.ఉద్యోగాల కోసం ఎదిరి చూసే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది.

1972_73సంవత్సరాల తర్వాత నిరుద్యోగిత రేటు పెరుగుతుందని అనేక అధ్యయనాల్లో తేలింది. 2004_05 నుంచి211_12 సంవత్సరాల మధ్య చదువుకున్న గ్రామీణ ప్రాంత మహిళల్లో నిరుద్యోగిత శాతం7.5__నుండి15.2 శాతం మధ్య ఉండగా 2017_18సంవతరం నాటికి 17.3 శాతానికి పెరిగిందని "ఎన్ ఎస్ ఎస్"(NSS) నివేదిక తెలిపింది. గ్రామీణ ప్రాంత పురుషుల్లో 2004_05 నుంచి2011_12 మధ్య నిరుద్యోగిత శాతం 3.5 నుండి 4.4%మధ్య ఉండగా 2017 _18 నాటికి 10.5 శాతానికి పెరిగిందని నివేదిక తెలిపింది .అంతర్జాతీయ కార్మిక సంస్థల(ILO) అంచనా ప్రకారం 2017లో 19.27 కోట్లు ఉన్న నిరుద్యోగుల సంఖ్య 2018 నాటికి 19.2 కోట్లు ఉండవచ్చును అని అంచనా వేసింది. ఉపాధి కోసం ఎదురుచూసే వారి సంఖ్య 19 కోట్ల వద్ద ఉండటం ఆందోళన కలిగించే అంశంగా పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ సిఎంఇ నివేదిక ప్రకారం దేశములో ఆదాయ వనరులు తగ్గడం కొత్త ప్రాజెక్టులు రాకపోవడం ప్రైవేట్ రంగంలో ఉద్యోగుల సంఖ్య తగ్గడం కరోనా మహమ్మారి వల్ల ఆర్థిక వ్యవస్థ కుదేలుకావడం.తదితర కారణాల వల్ల 2022అక్టోబర్ 24 వ తేదీ నాటికి దేశములో నిరుద్యోగిత రేటు 7.9 శాతం పట్టణ ప్రాంతాలలో 7.4 శాతం గ్రామీణ ప్రాంతాలలో 8.2 ఉన్నది .దేశీయంగా డిమాండ్ బాగా తగ్గడం పెరుగుతున్న ధరలు ఆర్థిక రికవరీ నెమ్మదిగా పెరగడం మొన్నగు అంశాలు ఉద్యోగ అవకాశాలను దెబ్బతీస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి

ఆర్థిక మందగమనం' లాక్ డౌన్ వల్ల నిరుద్యోగం పెరిగిందని "సి ఎం ఐ " పేర్కొంది.నిరుద్యోగిత పెరుగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దేశములో అత్యధిక నిరుద్యోగిత(23.2 శాతం)జమ్ము కాశ్మీర్ వుండగా 8 యేళ్ల తెలంగాణ రాష్ట్రం (8.3 శాతం)తో8 వ స్థానములో వుంది. దనిక రాష్ట్రంగా గుర్తించబడిన తెలంగాణలో ఉద్యమ ఆకాంక్ష ఐయిన ఉపాధి కల్పన కలగానే మిగిలిపోయింది రాష్ట్రములో రోజు రోజుకు నిరుద్యోగం పెరిగిపోతుంది. పట్టభద్రులు సెకండరీ విద్యా పూర్తి చేసిన వారు మహిళల్లో నిరుద్యోగులు ఎక్కువగా మిగిలి పోతున్నారు.

ప్రైవేట్ రంగములో కంపెనీలు ఆర్థిక పరిస్థితులను సాకుగా చూపుతూ ఉద్యోగులను తొలగిస్తున్నారు.

★రాష్ట్రములో కొత్త ప్రాజెక్టులు రాలేదు★2021 డిసెంబర్ లో కొత్త ప్రాజెక్టులు ఈరుపస్తు 2.77 శాతం ఉండగా2022 మర్చినాటికి1.32 శాతం వున్నాయి.జునెలో 1.66 శాతం సెప్టెంబర్ లో 1.17 శాతంగా వున్నాయి.పాత ప్రాజెక్టులు మూతపడం కొత్త ప్రాజెక్టులు రాకపోవడం ఉన్న ప్రాజెక్టుల్లో రేషనలైజేషన్ విధానాలను అమలు చేయటంవల్ల ఉద్యోగుల తొలగింపుతో నిరుద్యోగం పెరుగుతుంది.

★ప్రభుత్వ విధానాలు_ఉపాది★

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించిన ఆర్థిక విధానాలు అమలు చేసిన సూక్ష్మ' స్థూల స్థాయి ప్రణాళికలు యువతకు ఉపాధి కల్పనలో విఫలం కావడం వల్ల గ్రామీణ యువత పట్టణాలకు వలస వెల్లి అసంఘటిత రంగములోఎక్కువ పనిగంటలు పనిచేస్తూ అల్ప వేతనాలు పొందుతూ శ్రమ దోపిడికి గురౌతున్నారు.ప్రభుత్వాల ఆర్థిక విధానాలు ప్రభుత్వ రంగములో పెట్టుబడుల ఉపసంహరణ కార్పొరేట్ రంగానికి 'ప్రైవేట్ రంగానికి పెద్ద పీట వేసే సంస్కృతి రాజ్యమేలడం ' అన్ని రంగాలలో పేరుకుపోయిన అవినీతి పాలకుల ఉదాసీనత వైఖరి "ఉపాధి కల్పన ను ఒక కలగా "మార్చివేశాయి. పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు యువతను ఓటు బ్యాంక్ గా ఉపయోగించుకునే సంస్కృతి మారాలి .రాజకీయ పార్టీలు నిరుద్యోగ సమస్య నివారణ పట్ల అనుసరించే పద్ధతులను ఎన్నికల మేనిఫెస్టో లో చేర్చాలి.నిరుద్యోగ నిర్మూలనకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. ప్రతి రాజకీయ పార్టీ యువత విభాగాన్ని ఏర్పాటు చేసి "యువత సాదికారిత "సాధన దిశగా శిక్షణ అవగాహన చైతన్య సదస్సులు సమావేశాలు నిర్వహించాలి.యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించాలి. యువతను ఉత్పాదకవనరుగా తీర్చిదిద్దాలి.ఎన్నికల ముందు "ఉచితాలు "ఆర్థిక ప్రలోభాలతో" యువతకు మాయమాటలు చెప్పి గెలిచిన తర్వాత ఉపాధి కల్పన పట్ల సాచివేత 'ఉదాసీనత నిర్లక్ష్య విధానాలను అవలంబించడం వల్ల యువతకు ఉపాధి కల్పన ఎండమావిగా మారింది.ఉద్యోగ వయోపరిమితి పెంపు '"నిరుద్యోగ భృతి" లాంటి తాత్కాలిక తాయిలాలు ప్రకటించడం మీద చూయించిన శ్రద్ధ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే మరిచి పోవడములో పోటీ పడే రాజకీయ సంస్కృతి కి చరమ గీతం పాడాలి.ప్రతి ఎం'పి 'ఎం 'ఎల్ ఏ 'తన నియోజక పరిధిలో ఉన్న ప్రభుత్వ 'ప్రైవేట్ రంగాలలో వున్న ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి ఉద్యోగ నియామక క్యాలెండర్ రూపొందించి అమలు చేయాలి. దేశ జనాభాలో 60శాతం మించి వున్న యువతకు పని కల్పించి నపుడే దేశం ప్రగతి సాధిస్తుంది. యువతకు కావలిసింది వయోప రిమితి పెంచడం కాదు.

– నేదునూరి కనకయ్య

ఓటర్లు మార్పు కోరుకుంటున్నారు

బిజెపి కూటమికి 400 సీట్లు దాటడం ఖాయం

రాష్ట్ర బిజేపీ అధ్యక్షుడు అన్నామలై

చెన్నై,మార్చి27(ఆర్ఎన్ఎ): తమిళనాట ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బిజెపికి గతంలో లేనంతగా ప్రజల్లో ఆదరణ పెరిగిందని రాష్ట్ర బిజేపీ అధ్యక్షుడు అన్నామలై అన్నారు. తమిళనాడులో ద్రవిడ పార్టీల వ్యామోహం నుంచి ప్రజలు బయటపడే ఆలోచన చేస్తున్నారని అన్నారు. అందుకే ఇప్పుడు మార్పు రాకుంటే మరెప్పుడూ రాదని, అందుకోసం తాను నిరంతరం శ్రమిస్తున్నానంటూ కోయంబత్తూర్ లోక్‌సభ నియోజకవర్గ బిజేపీ అభ్యర్థి అన్నామలై అన్నారు. కోవై లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని తిరుప్పూర్ జిల్లా పల్లడం శాసనసభ నియోజకవర్గంలో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం లోపాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్పును కోరుకుందామని అంటూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా అన్నామలై మాట్లాడుతూ... ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు వ్యత్యాసమైనవని, ఈ ఎన్నికల్లో బీజేపీ తప్పక గెలవాల్సి ఉందన్నారు. 400 స్థానాలు బిజేపీ చేజిక్కించుకొనేలా ఓటర్లు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందుకోసం విరామం లేకుండా శ్రమిస్తున్నారన్నారు. తన తల్లిని చూసి రెండు నెలలు గడిరచిందన్నారు. ఈ నియోజకవర్గ ప్రస్తుత ఎంపీ ఎవరో కూడా ప్రజలకు తెలియదని, కానీ తాను బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నో సార్లు నియోజకవర్గంలో పర్యటించానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అవసరమని, తనకు అవకాశం కల్పిస్తే సాధించుకు వస్తానని తెలిపారు. బీజేపీ(ఃపఖ) అధికారంలో ఉన్న గుజరాత్‌లో 50 శాతం వ్యవసాయం పెరిగిందని, కానీ, రాష్ట్రంలో 14 శాతం తగ్గిందన్నారు. బీజేపీ కూటమి అభ్యర్థులను 40 నియోజకవర్గాల్లో గెలిపించాల్సిన అవసరం తనపై ఉందన్నారు. అందువల్లే తాను కలుసుకోలేదని భావించకుండా, మోదీయే అన్నామలై అనుకొని ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరో ఐదేళ్లు మీకు సేవ చేసుకొనే అవకాశం తనకు కల్పించేందుకు మరో 25 రోజులు మాత్రమే ఉన్నాయని అన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు మంత్రి టీఆర్బీ రాజా డబ్బు సంచులతో తిరుగుతున్నారన్నారు. కోవైను వ్యవసాయం, పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు చేపడతానని అన్నామలై హామీ ఇచ్చారు.

ప్రజలందరికీ సంపూర్ణ తాగునీటిని అందించాలి

కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ప్రతినిధి, 26 (నినాదం న్యూస్) ధాన్యం కొనుగోలు, త్రాగునీటి సరఫరా పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలివేసవిలో తాగు నీరు ఇబ్బందులు రాకుండా చూడాలి విడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రమేష్ తో (స్థానిక సంస్థలు) జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. విడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని , ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్, ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాల న్నారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ ల పరిధిలో తాగు నీటి సరఫరాను నిత్యం పర్య వేక్షించాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లాలో త్రాగునీటి అవసరాల మేరకు బోరు బావులను, పాత త్రాగునీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని, త్రాగునీటి సరఫరా నిమిత్తం అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని , ఎక్కడ నిధులకు ఆటంకం లేనందున అత్యంత ప్రాధాన్యతతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు.

గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో ఉన్న త్రాగునీటి వ్యవస్థను ఒకసారి పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు పూర్తిచేయాలని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో చివరి వార్డ్, గ్రామాలలో చివరి ప్రాంతం వరకు త్రాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీస ఽకోవాలని, సరఫరాలో అంతరాయం ఏర్పడితే ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నయ ఏర్పాట్లు సత్వ రమే చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ఈ ఈ మిషన్ భగీరథ సంపత్ కుమార్, అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

కుత్బుల్లాపూర్, మార్చి 27 (నినాదం న్యూస్): కుత్బు ల్లాపూర్ నియోజక వర్గం నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మేడా శ్రీనివాస్, 3వ డివిజన్ కాంగ్రెస్ నాయ కురాలు షేక్ రఫియా బేగం ఆధ్వర్యంలో 3వ డివిజన్ వాసులు జి.లోకనాథ్, టి.శాంతి స్వరూప్, ఎం.రాము, ఏ.వేణు మాధవ్ రెడ్డిలు బుధవారం కొలను హనుమంతరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, నిజాంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారందరికీ కొలను హనుమంత రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

జిమ్, మాల్స్ వల్ల వాహనాలతో
కాలనీవాసులకు ఇబ్బందులు
పరిస్థితులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

కుత్బుల్లాపూర్, మార్చి 27 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ గాజులరామారం ప్రాంతంలోని రాంకీ వద్ద ఏర్పాటుచేసిన జిమ్ము, మాల్ వల్ల రోడ్లపై వాహనాలు నిలిపివేయడంతో స్థానిక కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి కాలనీవాసులతో కలిసి పరిస్థితులను పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి కాలనీవాసులకు ఏర్పడుతున్న ఇబ్బందులు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆస్తిపన్ను రాయితీని
వినియోగించుకోండి
డిసి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, మార్చి 27: (నినాదం న్యూస్) : కార్పొరేషన్ స్థిరాస్తి మరియు వాణిజ్య పన్నుల వసూళ్లలో జిహెచ్ఎంసి లో మూడవ స్థానంలో ఉంది. ఇప్పటి వరకు రూ.30 కోట్లు వసూలు చేశారు.డిప్యూటీ కమిషనర్ మరో కోటి రూపాయల వసూలుకు ఆశిస్తున్నారు.ఓటిఎస్ పథకం మార్చి 31న ముగుస్తుంది. ప్రజలు ఈపథకం ప్రయోజనాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అల్వాల్ కార్పొరేషన్ స్థిరాస్తి మరియు వాణిజ్య పన్నుల వసూళ్లలో 3వ స్థానంలో ఉందని అల్వాల్ మున్సిపల్ డిప్యూ టీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ, అల్వాల్ కార్పొరేషన్ ఇప్పటి వరకు రూ.30 కోట్లు వసూలు చేసిందని, గత వార్షిక సంవత్సరం 27 కోట్లు వసూలు కాగా ఈ వార్షిక సంవత్సరం 30 కోట్లు స్థిరాస్తి పన్ను వసూలు అయ్యాయని, ఇప్పటికీ 90 శాతం పూర్తయ్యాయని తెలిపారు. మరో నాలుగు రోజుల్లో మరో కోటి రూపాయల వసూలుకు ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 31న ఓటిఎస్ పథకం ముగు స్తుంది కాబట్టి, స్థిరాస్తి పన్ను తీర్చాల్సి ఉన్న ప్రజలు ఈ పథకం ప్రయోజనం అవకాశాన్ని ఉపయోగించుకోవాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

వాహనాల తనిఖీలు

అల్వాల్, మార్చి27(నినాదం న్యూస్): ఈ సేవ అల్వాల్ ,వద్ద తనిఖీలు చేపట్టిన పోలీస్ బృందం పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగే ప్రక్రియలో ఎలక్షన్ కోడ్ అమలు చేసే పనిలో చెక్ పోస్ట్ లవద్ద డబ్బు మద్యం అడ్డుకునేందుకు ఈ చెక్ పోస్టు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయా పోలీస్ స్టేషన్లో 24 గంటల పాటు చెక్ పోస్ట్ లు పనిచేసేలా ఏర్పాటు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో అల్వాల్ ఎస్సై జ్యోతి ,సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి తరలిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

మల్కాజిగిరి, మార్చి 27 (నినాదం న్యూస్) తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంకు మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలతో కలిసి తరలివెళ్లారు.ఈ సందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కా జిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రులు చామకూర మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీలు వాణి దేవి, బొగ్గారపు దయానంద్, నవీన్ రావు, ఏగ్గే మల్లేశం, ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్ రెడ్డి, వివేకానంద గౌడ్, మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మూర్గేశ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురామ్ రెడ్డి, జేపీసీ నాయకులు వెంకన్న, ఢిల్లీ పరమేష్, డోలి రమేష్, భాగ్యనంద్, సత్తయ్య, ఉపేందర్, శోభన్, లక్ష్మణ్ యాదవ్, అరుణ్, శోభ, విజయ, నాగ కుమారి, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్థికసాయం

చొప్పదండి మార్చి 26(నినాదం న్యూస్) చొప్పదండి మున్సిపల్ పరిధిలో సిఎస్ఐ చర్చి దగ్గర కొత్తూరి హనుమమ్మ గత కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం మరణించడం జరిగింది. వారి ఆర్థిక పరిస్థితి బాగులేనందున చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ తరపున వారి దహన సంస్కారాల నిమిత్తం రూ.3వేలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిట్ట కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, దుడం ఈశ్వర్, గంగు రాజు, సభ్యులు పాల్గొన్నారు .

నూతన దంపతులను ఆశీర్వదించిన కార్పొరేటర్



కుత్బుల్లాపూర్, మార్చి 27 (నినాదం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకుడు రఘునందన్ కుమార్తె వేద వర్ధిని, చరణ్ కుమార్ ల వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ నవీన్ రావు తో పాటు కుత్బుల్లాపూర్ కార్పొరేటర్లు రావుల శేషగిరి, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్‌లు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. శంషాబాద్ క్లాసిక్ గార్డెన్ లో బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి కుమారుడి వివాహానికి హాజరైన కార్పొరేటర్. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డిపోచంపల్లికి చెందిన మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి కుమారుడి వివాహం శంషాబాద్ క్లాసిక్ 3 గార్డెన్ లో జరిగిన వైష్ణవి రెడ్డి వంశీకృష్ణారెడ్డి వివాహానికి గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగారం మల్లేష్, మురళీకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఓబిసి సామాజిక సమావేశం

అల్వాల్, మార్చి27(నినాదం న్యూస్): మచ్చ బొల్లారం డివిజన్ లో ఓ బి సి సామాజిక సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఇంచార్జ్ రాజే శ్యామ్. తెలంగాణ రాష్ట్ర ఓబిసి అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన ముద్ర లోన్స్ గురించి వివరించారు 18 రకాల చేతివృత్తులపై అవగాహన చేపట్టారు ఈ విశ్వకర్మ యోజన కింద ఓ బి సి కి చెందిన వారు వివిధ రకాల చేతివృత్తుల కు కేంద్ర ప్రభుత్వం బాసటగా ఉంటుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దానికి తగ్గట్టు బ్యాంకుల నుండి లోన్స్ తీసుకుని అభివృద్ధి పదేలా వ్యాపార అభివృద్ధిలో మూడు నెలల పాటు ట్రైనింగ్ ఉంటుందని, ట్రైనింగ్ సమయంలో రోజుకు 500 రూపాయలు ఇచ్చుకుంటూ తర్వాత స్టైపండు కూడా ఇస్తారని తెలియపరిచారు. ఈ కార్యక్రమం నిర్వాహకురాలు మొయి సుజాత ,జిల్లా ఓబీసీ ప్రెసిడెంట్ మంగేష్, నందనం దివాకర్ ,తాళ్ల వినయ్, శంకర్ సీనియర్ నాయకులు మల్లికార్జున గౌడ్ ,దండుగుల వెంకటేష్, బైరి శంకర్ సుధా, పద్మిని సుజాత పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు భయపడం

- రియల్ ఎస్టేట్ వ్యాపారి భూదాన భూమిని అక్రమంగా దోచేయాలని చూస్తుండు
- గ్రామీణ పేదల సంఘం డిమాండ్

ఖమ్మం మార్చి 27, (నినాదం న్యూస్): భూదాన్ భూములో పేదల నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయాలని బెదిరిస్తూ ఖమ్మం నగరానికి చెందిన ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి వారి వారి నివాసులపై దాడులకు పాల్పడటం సమంజసం కాదని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ పేరయ్య అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం పట్టణ శివారులోని వెలుగుమట్లలో సుమారు 62 ఎకరాల 7కుంటల భూదాన భూమి వుంది.ఈ భూములపై గత 15 సంవత్సరాలుగా పేదలు హక్కులు సంపాదించుకుని ఇండ్లు నిర్మించుకోవడానికి పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చుకున్నా,ధర్నాలు చేసినా చివరకు హైకోర్టు సైతం జోక్యం చేసుకున్నా పేదప్రజల న్యాయమైన ఈసమస్యను పరిష్కరిం చటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.పేదలకు అరు గ్యారంటీలు అమలుచేసి ఇస్తామని అనునిత్యం ప్రచారం చేసుకునే ప్రభుత్వం సమస్యలను గాలి కొదిలేస్తే...పట్టణ అభివృ ద్ధికి అనునిత్యం పాటుపడుతున్న ప్రజలే స్వయంగా సంఘం అద్వ ర్యంలో పోరాడి హక్కులు సంపాదించుకుని ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటుంటే ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన వేజెళ్ల సురేష్ అనే వ్యక్తి ఇచ్చిన నిరాధారమైన పిర్యాదుతో ది:25-03-2024 న సాయంత్రం వేళలో కాలనీలోకి అక్రమంగా చొరబడి ఇళ్లలో దూరి ఇష్టానుసారంగా దౌర్జన్యంగా మహిళలు స్నానం చేస్తున్నారని చెప్పిన వినకుండా విచక్షణ కోల్పోయి నట్టిం ట్లోకి వెళ్లి అన్నం గిన్నెలను కూరచట్లను విసిరేస్తూ కాలనీ పేదలను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమంగా కేసులు పెట్టి అరెస్టులు చేయడంలాంటి పాశవికవిధానాలకు పోలీస్ వ్యవస్థ పాల్పడింది.నిజానికి 31.07కుంటల భూమికి పోలిసు,రెవెన్యూ వారు జోక్యం చేసుకోరాదని హై కోర్ట్ వారి నుండి ఉత్తర్వులు ఇచ్చియున్నది. మిగతా 31.00 ఎకరాల భూమికి స్టేటస్ కో(యధా స్టధం)ఆర్డర్ కొనసాగుతూ ఉన్నాయని తెలిసి కూడా అధికారపార్టీ అనుచరుల కనుసన్నలలో జరిగిందని కాలనీ ప్రజలు భావిస్తున్నారు. అధికారపార్టీ అనుచరులకు ఈ భూముల విషయంలో ప్రయోజనంకల్గించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం బరితెగించి పోలీసులతో పేదలపై ఈ దౌర్జన్యకాండకు పాల్పడిందంటున్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ పేదప్రజల వ్యతిరేక విధానాన్ని గ్రామీణ పేదల సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. పేదలపై పోలీసులు జరిపిన పాశవిక దమకాండ హేయమైనది. ప్రభుత్వం వెంటనే ఈ భూములపై హక్కులు పొందిన పేదలంద రికీ ఇండ్లస్థలాలోని గృహాలకు కరెంట్ మీటర్,మంచి నీటి కుళాయిలు తక్షణమే ఏర్పాటు చేసి,పోలీసుల దౌర్జన్యాలను,అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని గ్రామీణ పేదల సంఘం డిమాండ్ చేస్తున్నది. కార్యక్రమంలో ఇండ్ల స్థలాల కమిటీ అధ్యక్షులు కామ్రేడ్ జంగం రాంచందర్, గ్రామీణ పేదల సంఘం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ షేక్ అక్తర్ ఉన్నిషా బేగం, దంతోజు సంధ్య,దశరద గంగమ్మ,షేక్ అనీఫా.మహమ్మద్ సహీన తదితరులు పాల్గొని మాట్లాడారు.

పలు కార్యక్రమాలకు
హాజరుకావాలని మేయర్‌కు ఆహ్వానం

కుత్బుల్లాపూర్, మార్చి 27 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోళ్లను నీలా గోపాల్ రెడ్డి నీ పలువురు మర్యాదపూర్వకంగా కలిసి వారు చేపట్టే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికలో అందజేశారు. అందులో భాగంగా గీతాంజలి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ బౌరంపేట్ బ్రాంచ్ ప్రిన్సిపల్ గాయత్రి బోర్లగడ్డ, వెస్ట్ మారేడ్ పల్లి బ్రాంచ్ ప్రిన్సిపల్, నారి సేన ఫౌండర్ వేద మరి అద్భుతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి అధ్వర్యంలో నిర్వహించే "నారి శక్తి" ఉమెన్ హుడ్ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు. సరోవర స్ట్రీట్ హోటల్ ప్రారంభోత్సవానికి ఆహ్వానం. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సరోవర్ స్ట్రీట్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరు కావాలనీ హోటల్ నిర్వాహకులు మురళి కృష్ణ,కిషోర్ మేయర్ కులను నీలా గోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యఅతిథిగా హాజరై హోటల్లు ప్రారంభించాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

మరకత శ్రీ లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు

అల్వాల్, మార్చి,27 (నినాదం న్యూస్): మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజిగూడ లో ప్రపంచంలో అరుదైన అత్యంత విశిష్టమైన మరకతంలో మార్చిన శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి ఆలయంలో శుభ బుధవారం స్వామివారికి 32వ శరీర ద్రవ్యాలతో విశేష పూజలు నిర్వహించారు. మోదకములు ,తేనె మల్లెపూలు,తామర పువ్వులతో విశేష పూజలు లక్ష్మీ గణపతి మూల మంత్రం, శ్రీ మహాలక్ష్మి హోమం, నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు, నిర్వాహకలు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. గురువారం సంకట హర చతుర్థి నేపథ్యంలో విశేష అభిషే కాలు ఉంటాయని, పాల్గొన్న వారికి విద్య ,విదేశీయాన ,ఉద్యోగ, వివాహ, సంతాన ఐశ్వర్య ప్రాప్తి కలుగుతుందని తెలియపరిచారు. ఆలయ అన్న ప్రసాద ట్రస్ట్ ద్వారా ప్రతిరోజు దేవాలయ ప్రాంగణంలో, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర గల చిలకలగూడ చౌరస్తాలో బసవ తారక క్యాన్సర్ హాస్పిటల్ దగ్గర అన్న ప్రసాద వితరణ ఉంటుందని ,భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆలయ సభ్యులు వెంకట్రావు దంపతులు భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా వైష్ణవి-హరీష్ గౌడ్ వివాహం



మహేశ్వరం, మార్చి 27 (నినాదం న్యూస్) తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ జిల్లా రంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు డొంకని హేమలత రాజేశ్వర్ గౌడ్ కుమార్తె వైష్ణవి హరీష్ గౌడ్‌తో వివాహం వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నియోజకవర్గ మంగలపల్లి పరిధిలోని ప్రధాన రహదారిపై సరిత ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా వివాహం నిర్వహించారు. వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, రంగారెడ్డి జిల్లా జనసేనపార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ రూప్ సింగ్ నాయక్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్, పార్టీ సీనియర్ నాయకులు ఈ వేడుకల్లో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని వారి బంధువులు కుటుంబసభ్యులు మిత్రులతో హాజరై నూతన వధూవరులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్దలు స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, మార్చి 27, (నినాదం న్యూస్): గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, తల్లాడ మండలంలోని గొల్లగూడెం, తెలగవరం, అంజనాపురం, మిట్టపల్లి, మల్సూర్ తాండ గ్రామాల్లో పర్యటించి, త్రాగునీటి సరఫరాపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం త్రాగునీటి సరఫరా, బోర్లు, ఓపెన్ బావులు, నీటి వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి విషయమై క్రొత్త బోర్లు, పైప్ లైన్, మోటార్ల మరమ్మతులు తదితరాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. తాగు నీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల న్నారు. బోరుబావులు, పాత త్రాగునీటి వనరులు పునరుద్ధరించాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, తల్లాడ తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో చంద్రమౌళి, ఇర్రిగేషన్ డిఇ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు ఉన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా గౌరిశెట్టి



ఇల్లందు,మార్చి27(నినాదం న్యూస్):మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా గౌరిశెట్టి కృష్ణాను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నియామక ఉత్తర్వులు అందజేశారు.బుధవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ నందు జరిగిన కార్యక్రమంలో మండల కాం గ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులను అందించారు.గౌరీశెట్టి కృష్ణ మాట్లాడుతూ..తనపై ఎంతో నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్‌కు ధన్యవా దాలు తెలిపారు.తనకు అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ పార్టీ ఆదేశాలను అనుసరించి కాంగ్రెస్ పార్టీ పిలు పుమేరకు ప్రతీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజ లకు వివరిస్తూ అవగాహన కల్పిస్తామన్నారు.రానున్న లోక్ సభ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తానన్నారు.తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు,రాష్ట్ర సేవా దళ్ ప్రధాన కార్యదర్శి కోదుమూరు దయాకర్ రావు,జిల్లా అధ్యక్షుడు కేశ బోయిన నరసింహారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి కోదుమూరు కోటేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమితులైన గౌరిశెట్టి కృష్ణను కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి క్లబ్ సభ్యులు,తదితరులు అభినందించారు.

పల్లె దవాఖానలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

- దవాఖానాను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్

ఖమ్మం, మార్చి 27, (నినాదం న్యూస్): పల్లె దవాఖానలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలోని పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. షుగర్, బి పి. వ్యాధిగ్రస్థులకు ప్రతి నెలా మందులు ఇవ్వాలన్నారు. వ్యాధినిరోధక టీకాలు ఎంతమంది పిల్లలకు ఇచ్చినది, ఇంకా ఎంత మందికి ఇవ్వాల్సింది అడిగి తెలుసుకున్నారు. వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాల్సిన ప్రతి ఒక్క పిల్లవాడికి అందించాలన్నారు. పాము, కుక్క కాట్లకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఇడిడి చార్ట్ ప్రదర్శించాలన్నారు. గర్భిణులకు అవసరమైన పరీక్షలు సమయానుసారం చేయించాలని ఆయన తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా తల్లాడ మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో చంద్రమౌళి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థుల నమోదు పెరిగేలా కార్యచరణ చేపట్టాలి

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ గౌతమ్

ఖమ్మం, మార్చి 27, (నినాదం న్యూస్): విద్యార్థుల నమోదు పెరిగేలా ప్రణాళికాబద్ధ కార్యాచరణ అమలుచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్, తల్లాడ మండలంలోని గొల్లగూడెం, తెలగవరం, అంజనాపురం, మల్సూర్ తాండ గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠాశాలలు సందర్శించారు. పాఠశాలల్లో ఏర్పాటుచేయనున్న పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన తనిఖీ పిమ్మట, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో విద్యార్థుల నమోదు, ఉపాధ్యాయుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. నమోదు తక్కువగా ఉండడంతో వచ్చే విద్యా సంవత్సరంలో నమోదులు పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు, ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు, ఈ దిశగా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, నమ్మకం పెంచాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మల్సూర్ తాండలోని మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలతో ముచ్చటించి వారిని ఉత్తేజ పరిచారు. మంచిగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని తెలిపారు.కలెక్టర్ తనిఖీ సందర్భంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లాడ మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో చంద్రమౌళి, అధికారులు తదితరులు ఉన్నారు.

భానుడు భగభగ తల్లడిల్లి పోతున్న జనం

ఉదయం వేళల్లో 30 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు..

మణుగూరు బొగ్గు గనుల్లో అధిక ఉష్ణోగ్రత

మణుగూరు మార్చి 27 (నినాదం న్యూస్) : వేసవి సీజన్ ఆరంభంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. రియన్స్ గానే భగభగలాడిపోతూ తాను ప్రతాపాన్ని చూపుతున్నాడు, దీంతో ప్రజలు బయటకు రావాలంటే భయపడిపోతున్నారు. చినపాక నియోజకవర్గం లో ఏడు మండలాల్లో ఎండ వేడిని తాళలేక జనం అల్లాడిపోతున్నారు. ఈ ఏడాది అనావృష్టి కారణంగా వర్షాలు అధికంగా వర్షించకపోవడంతో భూగర్భ జలాలు ఎండిపోయాయి. దీంతో బోరింగ్‌లు చేతి పంపుల్లో నీళ్లు కూడా రాక జనం నానా అవస్థలు పడుతున్నారు. ఉదయం 10 గంటలకే ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలు నమోదు అవుతున్నాయి కాగా మధ్యాహ్నం సమయంలో 40 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఉష్ణోగ్రతలు రికార్డు . సృష్టిస్తున్నాయి. దీంతో జనం మధ్యాహ్న సమయంలో రోడ్డు ఎక్కిఎందుకు కూడా దెంగుతున్నారు. మధ్యాహ్నం వేళలో రోడ్లు వెలవెలబోతున్నాయి మణుగూరు బొగ్గు గనుల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో గనుల్లో పనిచేసే కార్మికులు అలసటకు గురై అస్వస్థతకు బారిన పడుతున్నట్లు సమాచారం. అధిక ఉష్ణోగ్రతల కారణంగా చిన్నపిల్లలు వృద్ధులు అల్లాడిపోతున్నారు. అస్వస్థత గురైనటువంటి వాళ్ళు వైద్యశాలలో కీ కొడుతున్నారు ముఖ్యంగా వాంతులు విరోచనాలతో ఇబ్బందులు పడుతున్నారు. కాగా నియోజకవర్గంలో కరకగూడెం మండలం ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ ప్రాంతంలో నివసించే అటవీ జంతువులు తాగునీరు లభించగా మైదాన ప్రాంతాల్లో సంచరిస్తూ గ్రామాల్లోకి వస్తున్నాయి దీంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. దీనికి తోడు ఉదయం నుంచి వడగ లుపులు వేయడంతో జనం శీతల పానీయాలకు ఎగబడుతున్నారు మార్కెట్లో సీతను పానీయాలకు కొబ్బరి బొండాలకు జ్యూస్లకు ధరలు చుక్కలు ఉంటాయి. ఎండలు తీవ్రత ఇదే విధంగా కొనసాగితే రాబోవు రోజుల్లో జనం మృత్యువాత పడే అవకాశాలు కూడా ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాకనాటి అనంతరెడ్డి (పెద్దరెడ్డి)మృతి

పాలేరు మార్చి 27(నినాదం న్యూస్) నేలకొండపల్లి మండల పరిధిలోని కోనాయిగూడెం గ్రామానికి చెందిన పాకనాటి అనం తరెడ్డి (పెద్దరెడ్డి)80 బుధవారం మృతి చెందారు. పాకనాటి అనంతరెడ్డికి ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు. కరు డుగట్టిన కాంగ్రెస్ నాయకుడిగా గుర్తింపు పొంది కొనాయి గూడెం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారు. పాకనాటి అనంతరెడ్డి మరణ వార్త తెలిసిన వెంటనే నేలకొండ పల్లి పట్టణ వర్తక సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రేగూరి హనుమంతరావు కొనయిగూడెం గ్రామానికి చేరుకొని మృతునికుటుంబానికి సంతాపం సానుభూతి తెలియజేసి అనంతరం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేగూరి హనుమంతరావు మాట్లాడుతూ పాకనాటి అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీకి నిరంతరం సేవ చేసాడని గ్రామ అభివృద్ధి కూడా విశేష కృషి చేసినట్లు తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మండల నాయకులు నెల్లూరి భద్రయ్య, జంగం లక్ష్మీనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, సేవాదళ్ కన్వీనర్ తురక పాపయ్య, పాకనాటి కర్ణ రెడ్డి, పులిమి వీరారెడ్డి, కొమ్మినేని శ్రీదేవి, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.,

గడువులోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాలను పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

ఖమ్మం మార్చి 27, (నినాదం న్యూస్): ప్రభుత్వం సూచించిన గడువులోగా (సీఎంఆర్) కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాలను పూర్తి చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ 2023-24 సంవత్సర లక్ష్యాన్ని ప్రభుత్వ సూచించిన గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. లక్ష్యం సాధించని మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు.
జిల్లాలో మొత్తం (223) సెంటర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరుపతి సంఘం ఆధ్వర్యంలో (152), ఐకెపి ఆధ్వర్యంలో (42) డిసిఎంఎస్ ఆధ్వర్యంలో (30) కేంద్రాలను ఏప్రిల్ 1వ తేదీన ఏర్పాటు చేయడం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని, సంబంధిత కేంద్రాలలో మౌలిక వసతులు విద్యుత్ సరఫరా, టాయిలెట్స్, టార్పాలిన్, ప్యాడి క్లీనర్స్, గన్ని సంచులు, వేయింగ్ మిషన్, తదితర సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వం సూచించిన తేమశాతం మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆకాల వర్షాల కారణంగా పంట ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.
ప్రస్తుతం ఎన్నికల నియమ నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ నాయకుల ద్వారా ప్రారంభోత్సవాలు చేయకూడదని, సంబంధిత అధికారులను సూచించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులకు సూచనలు జారీ చేశారు. ప్రతి కేంద్రంలో వ్యవసాయ శాఖ, ఐకెపి, సహకార శాఖ, హార్టి కల్చర్, సంబంధిత అధికారులు, బృందంగా ఏర్పడి కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు చేయుటలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు,.. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, డిఎం సివిల్ సప్లై శ్రీలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌ను అభినందించిన డిఎస్పీ

మణుగూరు మార్చి 27 (నినాదం న్యూస్) : మణుగూరు పోలీస్ స్టేషన్ కు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకు బుధవారం మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. హోలీ పండుగను పురస్కరించుకొని యువకులు ఆగతాయకంగా రంగులు చల్లుకొని ఆ తర్వాత గోదావరి నదికి స్థానాలు వెళ్లడం జరిగిందని అన్నారు. అక్కడ స్థానాలు నిర్వహిస్తూ ఆకుతాయకంగా నదిలోకి వెళ్లడంతో నదిలో సుడిగుండాల నుండి ప్రవాహానికి కొట్టుకొని పోతుండగా చుట్టుపక్కల వారికి ఆకలి వేయడంతో, అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు శనై వినయ్ ఇద్దరు కానిస్టేబుళ్లు అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించి నదిలోకి దూకి ముగ్గురు యువకుల్ని కాపాడారని తెలిపారు. అనంతరం వారిని మణుగూరు పోలీస్ స్టేషన్ తరలించి వారి తల్లిదండ్రులకు అప్పజెప్పడంతో పోలీస్ శాఖ అందించిన సేవలు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. పోలీస్ శాఖలో నిజాయితీగా పనిచేస్తూ అత్యంత ధైర్యసహసాలతో కూడిన విధులు నిర్వహించే సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తామని అని తెలిపారు. ప్రజలు కాపాడే క్రమంలో ఆపదలో ఉన్న ఎవరైనా సరే 100 కు ఫోన్ చేసి రక్షణ పొందవలసిందిగా డీఎస్పీ సూచించారు. పోలీస్ అంటే 24 గంటలు ప్రజలకు సేవలు అందించడమే ప్రధాన ధ్యేయమని ఆయన తెలిపారు. నేరాలు అదుపు చేసేందుకు ప్రజలతో మమేకమై ప్రజలు దండలతోనే నేరాలు అదుపు చేసి కార్యక్రమము చేపడుతున్నామని అని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరింత ప్రచారం నిర్వహిస్తామని అందుకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ సతీష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులుపై అధికారులు దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, మార్చి 27, (నినాదం న్యూస్): పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్, తల్లాడ మండలంలోని గొల్ల గూడెం, తెలగవరం, అంజనాపురం, మల్సూర్ తాండ గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు కాంపౌండ్ వాల్/ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, విద్యాశాఖ ఇఇ నాగశేషు, తల్లాడ మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో చంద్రమౌళి, ఇర్రిగేషన్ డిఇ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు ఉన్నారు.

ఏప్రిల్ 15 లోగా పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు పూర్తి చేయాలి

సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, మార్చి 27, (నినాదం న్యూస్): పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన పనులు ఏప్రిల్ 15 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మన ఊరు-మన బడి, ఎస్డీఎఫ్ క్రింద కవర్ గాని 380 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద సౌకర్యాల కల్పనకు మంజూరులు ఇచ్చామన్నారు. ఇందులో 74 ఉన్నత, 306 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయన్నారు. ఇట్టి 380 పాఠశాలల్లో 542 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఆయన అన్నారు. 276 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 78 పాఠశాలల్లో కాంపౌండ్ వాల్ నిర్మాణాలు మంజూరు చేయగా, 19 చోట్ల పనులు పూర్తి కాగా, 29 చోట్ల ప్రగతిలో ఉన్నాయన్నారు. ఎల్ఇడి లైట్లు, గదికి కనీసం రెండు ఫ్యాన్ల ఏర్పాటు ఉండాలన్నారు. టాయిలెట్లు వాడుకలో ఉండి, రన్నింగ్ వాటర్ సదుపాయం ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రం బయట వీధి లైట్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు వేరే వేరే వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెయింటింగ్ అవసరమున్నచోట, చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ 23 నాటికి పాఠశాలలు సెలవు దినాలు ప్రారంభమవుతాయని, అప్పుడు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందుబాటులో ఉండరని, కావున ఏప్రిల్ 15 లోగానే పనులు పూర్తి అయ్యేలా పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. విద్యుద్దీకరణకు సంబంధించి, వ్రేలాడే వైర్లకు పైపింగ్ చేపట్టి నీట్ గా పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో కేవలం ఎన్నికల వసతుల్లాగా కాగా శాశ్వత ప్రాతిపదికన వసతుల కల్పన చేయాలన్నారు. వేసవి సెలవుల అనంతరం పిల్లలు పాఠశాలలకు వచ్చినప్పుడు, పాఠశాలల రూపురేఖలు చూసి సంతోషపడుతారని, పిల్లల నమోదులు పెరుగుతాయన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల విధుల ఉత్తర్వులు జారీచేసినట్లు, అట్టి ఉత్తర్వులు, గురువారం లోగా సంబంధిత సిబ్బందికి అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి ఏప్రిల్ 1, 2 తేదీల్లో ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. శిక్షణా కేంద్రం వద్దే ఎన్నికల విధుల సిబ్బందికి ఫారం-12 పోస్టల్ బ్యాలెట్లు, ఫారం-12ఏ అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి, పీఆర్, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మునిసిపల్ శాఖల ఇంజనీర్లు, మండల విద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రి ఇన్చార్జిగా ఎల్వి. కృష్ణ ప్రసాద్

చొప్పదండి మార్చి 27(నినాదం న్యూస్) జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఎల్ .కృష్ణ ప్రసాద్ కు అదనపు బాధ్యతలుగా చొప్పదండి ఆస్పత్రి డిడివో గా నియమిస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న డాక్టర్ కృష్ణ ప్రసాద్ చొప్పదండి ఏరియా ఆసుపత్రి డ్రాయింగ్ అధికారి (డిడివో) గా అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు..

యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధం

- కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

నల్గొండ బ్యూరో, మార్చి 27 (నినాదం న్యూస్)
2023-24 యాసంగి దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. ఈనెల 28 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 2023- 24 యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై బుధవారం ఆయన జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలోని ఉదయాదిత్య భవన్లో ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ధాన్యం కొనుగోలులో గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు సూచించారు.ఎండలు ఎక్కువగా ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు,నీడ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ధాన్యం సగటు నాణ్యతా ప్రమాణాల ప్రకారం తేమ, తాలుశాతం సరిగా ఉండేలా చూసుకోవాలని, ఈ విషయం పై కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రైతుల ద్వారానే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మధ్య దళారుల ప్రమేయం ఉండరాదని, అంతర్ రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ నిరంతరం తనిఖీలు ఉంటాయని తెలిపారు. నిర్వాహకులు ఒకవేళ బయటి రాష్ట్రం నుండి వచ్చే ధాన్యాన్ని కొనుగోలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు సందర్భంలో ఏవైనా సమస్యలు వస్తే స్థానిక తహసిల్దార్, ఆర్డీవోలు పరిష్కరించడానికి అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రభుత్వం గ్రేడ్- ఏ ధాన్యానికి 2203/- రూపాయల మద్దతు ధరను, సాధారణ రకానికి 2183/- మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ మద్దతు ధరల పట్టికలతో కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. లోకసభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ప్రజా ప్రతినిధులు ఎవరు ప్రారంభించకూడదని అలాగే ప్రారంభంలో ప్రజా ప్రతినిధులెవరు పాల్గొనకూడదని స్పష్టం చేశారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి రాజకీయపరమై ఫ్లెక్సీలు ఉండకూడదని, ఈ విషయంలో నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలని, లేనట్లయితే ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో పౌరసరఫరాలు, డిఆర్డిఏ, వ్యవసాయ, జిల్లా కో-ఆపరేటివ్ , మార్కెటింగ్, తూనికలు కొలతలు, ట్రాన్స్పోర్ట్ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, డిఆర్డిఏ నాగిరెడ్డి,డి సి ఓ కరుణాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, జిల్లా తూనికలు కొలతలు అధికారి రామకృష్ణ,జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్,జిల్లా రవాణా అధికారి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 27 (నినాదం న్యూస్)
ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఓరియంటల్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ టి పి అనురాధ తెలిపారు .బుధవారం పట్టణంలోని ఎస్ .వి. డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం అధ్వర్యంలో నిర్వహించిన ఓరియంటల్ ఇన్సూరెన్స్ అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..... 2,047 సంవత్సరం నాటికి భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి వంద సంవత్సరాలు పూర్తికానున్న నేపథ్యంలో భారత దేశంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. వివిధ రకాల పాలసీలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ డా. వి. వెంకటేషులు మాట్లాడుతూ...ఆర్థిక ఇబ్బందుల గురించి భవిష్యత్తులో ఇబ్బంది పడకుంట బీమా పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ ధరావత్ వినోద్ కుమార్, కళాశాల కామర్స్ విభాగం హెడ్ నల్లాన్ చక్రవర్తి, అధ్యాపకుడు జానకి రెడ్డి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల నిరసనల ర్యాలీ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 27 (నినాదం న్యూస్)
జర్నలిస్టులపై ఐఎంఏ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఐక్య జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేటలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి సూర్యాపేట పట్టణంలో కొత్త బస్టాండ్ వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ఐక్య జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐక్య జర్నలిస్టుల సంఘం నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులను ఐఎంఏ వారు నల్ల గొర్రెలతో పోల్చడం ఖండిస్తున్నామని అన్నారు.తక్షణమే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉపయోగించిన పదాలను ఉపసంహరించుకొని తక్షణమే జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని జర్నలిస్టుల జేఏసీ హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్ లత కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

గ్రామాలలో ఉపాధి హామీ కూలీల శాతం పెంచాలి..

- జిల్లా డిఆర్డిఓ నాగ పద్మజ

పరకాల, మార్చి 27 (నినాదం న్యూస్)
పరకాల మండలంలోని 10 గ్రామాలలో ఉపాధి హామీ కూలీల శాతం పెంచాలని హనుమకొండ జిల్లా డిఆర్డిఓ నాగ పద్మజ అన్నారు. బుధవారం పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని డి ఆర్ డి ఓ నాగ పద్మజ ఆకస్మిక సందర్శన చేశారు. తొలిసారిగా మండల కార్యాలయానికి వచ్చిన జిల్లా అధికారి డి ఆర్ డి ఓ ను పరకాల మండల ఉపాధి హామీ అధికార బృందం పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉపాధి హామీ రికార్డులను పరిశీలించి ఉపాధి హామీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ గ్రామాలలో ఏప్రిల్ ఒకటి నుండి ఉపాధి హామీ కూలీల శాతం పెంచాలని ప్రతి గ్రామంలో 200కు పైగా ఉపాధి హామీ కూలీలు పనిచేయాలని నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని అన్నారు . ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీల లో 100% మొక్కలు బ్రతికుండేలా చర్యలు చేపట్టాలని కాళీ బ్యాగులు కనపడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఇందిర. ఈసీ రజనీకాంత్. టెక్నికల్ అసిస్టెంట్ సుమలత. కంప్యూటర్ ఆపరేటర్స్ మొగిలి. శ్రీకాంత్. 10 గ్రామాల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి కోదాడ మండల ఎంపీటీసీలు...

- పార్టీలో చేరిన చిమిర్యాల ,నల్లబండగూడెం ఎంపీటీసీలు..
- కోదాడ మండలంలో పూర్తిస్థాయిలో పాగా వేసిన కాంగ్రెస్..
- ప్రస్తుతం కాంగ్రెస్ కు ఆరుగురు ఎంపీటీసీలు...

కోదాడ, మార్చి 27 (నినాదం న్యూస్)
కోదాడ మండలం ఎంపిటిసిలు కాంగ్రెస్ గూటికి చేరారు. చిమిర్యాల ఎంపీటీసీ కలకొండ సౌజన్య బాలకృష్ణ, నల్లబండ గూడెం ఎంపీటీసీ ఎర్రమల క్రాంతి కుమార్ కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సారధ్యంలో రాబోవు ఎంపీ ఎన్నికలలో పార్టీకి భారీ మెజార్టీ వచ్చేలా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పిటిసి మందలపు కృష్ణకుమారి శేషు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకట చారి, మాజీ టీపీసీసీ మెంబర్ కొత్త గురవయ్య, అమర్నాయిని వెంకటేశ్వరరావు, దామరచర్ల వీర ప్రసాద్, నేల్లూరి అప్పారావు, గయం పట్టాభి రెడ్డి, కొల్లు సత్రయ్య, ఇర్ల సీతారామరెడ్డి,వంకాయలపాటి రాంబాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బొల్లె బిక్షపతిని పరామర్శించిన చల్లా

పరకాల, మార్చి 27 (నినాదం న్యూస్)
గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హనుమకొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వరంగల్ జిల్లా రైతుబందు మాజీ కో ఆర్డినేటర్ బొల్లే బిక్షపతి ని బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా బిక్షపతి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.చల్లా ధర్మారెడ్డి వెంట పరామర్శించిన వారిలో నడికుడ మండల దురిషెట్టి చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి, మార్చి 27 (నినాదం న్యూస్)
మండల కేంద్రానికి చెందిన కొలుకులపల్లి సత్తయ్య, బుచ్చమ్మ దంపతుల కుమార్తె వర్షిక ,లింగస్వామిల వివాహ మహోత్సవాన్ని మండల కేంద్రంలోని శ్రీ సాయి సుమంగళి గార్డెన్లో బుధవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు పవన్ కుమార్, జిల్లా అధికార పార్టీ ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, కోఆప్షన్ సభ్యుడు ఎండి జహంగీర్, కాసారపు శ్రీనివాస్, గోవింద్ యాదగిరి, శ్రీధర్ రెడ్డి, భోగరాజు మధు, కొప్పుల శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కౌన్సిలర్..

పరకాల, మార్చి 27 (నినాదం న్యూస్)
పరకాల పురపాలక సంఘం ఒకటో వార్డు పరది లోని సి ఎస్ ఐ మిషన్ పాఠశాలను స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ సందర్శించి మధ్యాహ్న భోజన పథకమును పరిశీలించి స్వయంగా పిల్లలకు భోజనం వడ్డించి పిల్లలతో కలిసి భోజనం చేసి స్కూల్ యాజమాన్యానికి తగు సూచన లు, సలహాలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలకు అందించే ఆహారం నాణ్యతగా కలిగి ఉండాలని మెనూ ప్రకారం వారికి ఆహారం అందేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

పరకాల, మార్చి 27 (నినాదం న్యూస్)
గతం వారం రోజులుగా ఎండ తీవ్రత పెరగడంతో ఉపాధి హామీ కూలీలు ఎండకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పరకాల మండల ప్రజా పరిషత్ అధికారి పెద్ది ఆంజనేయులు ఏపీవో ఇందిర ఆదేశాల మేరకు పరకాల మండలం నాగారం గ్రామంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం కోమల ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల సహకారంతో ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఉపాధి హామీ కూలీల బాధలను గుర్తించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేసినందుకు ఉపాధి హామీ కూలీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు ఆశా వర్కర్ కేత..ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్పొరేటర్, బిఆర్ఎస్ నాయకులు

వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 27 (నినాదం న్యూస్)
హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ లో బుధవారం వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు సమక్షంలో గ్రేటర్ వరంగల్ మున్సి పాలిటి కార్పొరేషన్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గ హనుమకొండ 56వ డివిజన్ గోపాల పురం బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, సుమారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు 200 మందిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఏఐసిసి కిసాన్ సెల్ వైస్ ఛైర్మన్, టీపీసీసీ క్రమశిక్షణా సంఘం ఛైర్మన్ ఎం కోదండ రెడ్డి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, రుద్వేగ్ రెడ్డి, జన్ను అనిల్ 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీరం రవీందర్ రెడ్డి, కందుకూరి పూర్ణచందర్, రజినీకాంత్, బొమ్మ చంద్రమౌళి గౌడ్, వియ్యాల సునీత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికి మించిన ఉద్యోగం లేదు

డోర్నకల్, మార్చి 27 (నినాదం న్యూస్)
తమ గురువు సట్టు సోమయ్య ఉద్యోగ విరమణ సమావేశంలో గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ జరుపుల కాలునాయక్....కాజీపేట మండలంలోని రాంపూర్ హైస్కూల్లో పదవీ విరమణ పొందుతున్న సట్టు సోమయ్య పదవి విరమణ సమావేశంలో జడ్పీఎస్ఎస్ ఎల్లంపేటకు చెందిన వారి శిష్యులు జర్పుల కాలు నాయక్,మక్కా ఆంజన్ గౌడ్,కంచనపల్లి ఉపేందర్, లింగంపల్లి.దయానంద్,రమేశ్ బాబు,పగిండ్ల లక్ష్మయ్య, బానోత్ జగన్,డీఎస్ జ్యోతి,డాక్టర్ రజిత కుమారిలు మాట్లాడుతూ సత్తు కాదు స్వర్ణమని ఈ సమాజానికి సందేశం ఇచ్చిన సౌమ్యులు సోమయ్య ,దర్శనం కావాలంటే మేమే నిదర్శనం అని వివిధ రంగాలలో స్థిరపడిన అతని పూర్వ విద్యార్థులం మేమే సాక్ష్యం అని తెలియజేస్తున్నాం. సోమయ్య కేవలం తరగతి గదిలో 40 మందికి విద్యాబోధన చేసే ఉపాధ్యాయుడు కాదు సామాజిక ఉపాధ్యాయుడని కొనియాడారు. మేమందరం జీవితంలో స్థిర పడడంలో వారి పాత్ర కీలకమన్నారు.

వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 27 (నినాదం న్యూస్)
వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్సు హాల్లో తాగునీటి సమస్య, ఉపాధిహామీ పనుల పై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్లతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో తాగు నీటికి ఎలాంటి కొరత లేదని మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడంలో సరైన పర్యవేక్షణ, సమన్వయం అవసరం ఉందన్నారు. కొన్నిసార్లు సరఫరాలో ఇబ్బందులు తలెత్తవచ్చని అయినప్పటికీ ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో నీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు స్థానికంగా ఉన్న బోర్లు, మోటార్లు రిపేర్లు చేయించి పెట్టుకోవడం, లీకేజీ లు లేకుండా చూసుకోవడం అవసరమైతే ప్రైవేట్ బోర్లు లీజుకు తీసుకుని నీటి సరఫరా సక్రమంగా జరిగే విధంగా చూడాలని సూచించారు. పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ సిబ్బంది ఉదయాన్నే క్షేత్ర స్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలు తెలుసుకొని, పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారంలో 3 రోజులు తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల వారీగా వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. నీటి సరఫరా వ్యవస్థ లో ఏమైనా సమస్యలు ఉంటే గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను అదేశించారు. అదేవిధంగా, తాగు నీటి వృధాను అరికట్టి, నీటి పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో నీటి వనరులు, సరఫరా వ్యవస్థలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వేగంగా పరిష్కరిచాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల కోసం సంప్రదించేందుకు పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి, ఎంపీడీవో, ఎంపీవో, ఆర్ డబ్ల్యూఎస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫోన్ నంబర్లు ప్రతి గ్రామపంచాయతీ భవనం ముందు బోర్డులు రాయించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు లేబర్ మొబిలైజేషన్ పెంచాలి ఉపాధి హామీ పనుల్లో లేబర్ మొబిలైజేషన్ తక్కువ ఉందని కారణాలపై నివేదిక సమర్పించాలని సిబ్బందిని కలెక్టర్ అదేశించారు. పని ప్రదేశాల్లో తాగునీరు, షేడ్ నెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి వారం సకాలంలో మస్టర్ పూర్తి చేసి సమయానికి కూలి డబ్బులు అందే విధంగా చూడాలని, నిర్లక్ష్యంగా బాధ్యతా రహితంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నర్సరీలలో, హరితారంలో నాటిన మొక్కలకు సక్రమంగా నీటిని అందించి రక్షించాలని ఆదేశించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, ఫాగింగ్, బ్లీచింగ్ చేస్తూ దోమలు, అంటువ్యాధులు ప్రబలకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పి.డి డీఆర్డీవో ఉమాదేవి, డీపీవో రమణ మూర్తి , మిషన్ భగీరథ ఎస్. ఈ జగన్మోహన్, వెబ్ ఎక్స్ ద్వారా ఎంపీడీవో లు, ఎపి.ఒ లు, డి. ఈ లు, ఎ.ఈ లు పంచాయతీ సెక్రెటరీ లు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకున్నా దర్జాగా అడ్మిషన్లు

- అల్‌ఫోర్స్ యజమాన్యం వింత వైఖరి
- నష్టపోతున్న విద్యార్థులు
- అనుమతులు లేదంటున్న ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు

నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 27 (నినాదం న్యూస్)
నిజామాబాద్ నగరంలో కొత్తగా ఆల్‌ఫోర్స్ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశారు. దానికి ఇంటర్మీడియట్ బోర్డు అనుమతి ఇవ్వలేదు. కానీ అప్పుడే అడ్మిషన్లు ప్రారంభించారు. నిర్మాణంలో ఉన్న భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ లో అడ్మిషన్లను ప్రారంభించారు. పదవ తరగతి పరీక్షలు ముగియకముందే పీఆర్వోలను నియమించి అడ్మిషన్ల ప్రక్రియలను చేపట్టారు. మొన్నటి వరకు నిర్మల్ నుంచి ఆపరేట్ చేసిన యజమాన్యం తాజాగా నిజామాబాద్ కు చెందిన కొందరినీ రిక్రూట్ చేసి ఆఫీస్ తెరిచారు. ఆఫీస్ కు తలుపులు ఉండవు, పైన గదుల్లో తరగతుల నిర్వాహణ పరంజామ ఉండదు. కానీ అడ్మిషన్లను మాత్రం చేపట్టారు. పదవ తరగతి పరీక్షలు కాకముందే నీట్, ఎంసెట్, సివిల్స్ పరీక్షల్లో విజయం సాధించాలంటే మా కళాశాలల్లో చేర్పించాలంటూ పెద్ద ఎత్తున నగరం చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అందులో ఉన్న నం బర్ ఆధారంగానే కళాశాల వివరాలు తెలుస్తాయి తప్పితే కళాశాలకు వస్తే అక్కడ ఏమి లేదు. నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ చూపుతూ అందులోనే తరగతులను నిర్వహిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారు. కనీసం కలర్ పనులు కూడా పూర్తి కాకుండానే అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టడం విడ్డూరం. కళాశాలకు క్రీడా మైదానం, పార్కింగ్ పరిస్థితి అగమ్యగోచరం. కళాశాలలో టీచింగ్ స్టాఫ్ గురించి గానీ, నాన్ టీచింగ్ స్టాఫ్ గురించి గానీ చెప్పేవారు లేరు. కేవలం అడ్మిషన్ కొరకు ఒక పెద్ద షట్టర్ లో 20 కుర్చీలు వేసి అడ్మిషన్లు చేపట్టారు. ఇదే విషయంపై జోనల్ ఇంచార్జి అనిల్ కుమార్ ను వివరణ కోరగా అనుమతులు వస్తాయని చెప్పడం విశేషం.

ఆల్‌ఫోర్స్‌కు ఇంటర్మీడియట్ బోర్డు గుర్తింపు లేదు

నిజామాబాద్ లో కొత్తగా ముబారక్ నగర్ వద్ ఏర్పాటు చేసిన ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల కు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నుండి ఇంతవరకు ఎలాంటి గుర్తింపు లేదని జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ స్పష్టం చేశారు. పలు విద్యార్థి సంఘాల ఫిర్యాదు చేసిన మేరకు తాము పరిశీలన చేశామని, ఇంతవరకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నుండి కానీ, జిల్లా ఇంటర్ విద్యా కార్యాలయం నుండి



కానీ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు ఇంకా అనుమతి ఇవ్వలేదని తెలియజేశారు. ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలకు అసలు ఇంతవరకు ఎలాంటి గుర్తింపు లేదని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ షెడ్యూలు విడుదల అయిన తర్వాత గుర్తింపు పొందిన కళాశాలలో మాత్రమే చేర్పించాలని స్పష్టం చేశారు. కావున విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ప్రకటనలకు మోసపోరాదని జిల్లా ఇంటర్ విద్య అధికారి స్పష్టం చేశారు.

పెంచిన టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలి

- ఏఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ డిమాండ్

వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 27 (నినాదం న్యూస్)

టెట్ పరీక్ష ఫీజును అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెనుబారం పడుతుందని, ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ అన్నారు.గతంలో ఒక్క పేపర్ రాస్తే రూ. 200, రెండు పేపర్లకు రూ 300 ల చొప్పున ఫీజు ఉండేది కానీ, ఇప్పుడు అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం ఒక పేపర్ కి రూ 1000 రూపాయలు, రెండు పేపర్లకి రూ 2000 వేల రూపాయల ఫీజు పెంచడం వలన నిరుద్యోగుల పై అధిక ఆర్థిక భారం పడుతుందని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం హయాంలో నిరుద్యోగులు కోచింగ్ సెంటర్ల ల లో వేల రూపాయల ఫీజులు కట్టి కోచింగ్ లు తీసుకొని ప్రభుత్వ అసమర్థత వల్ల పరీక్షలలో అవకతవకలు జరిగి, నిరుద్యోగులు ఆర్థికంగా మానసికంగా నష్టపోయి ఉన్నారని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాన్ని మానవ దృక్పథంతో ఆలోచించి, నిరుద్యోగుల మీద ఆర్థిక పరమైన భారం పడకుండా పాత ఫీజు విధానాన్ని కొనసాగించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రకటనలో కోరారు.

వీగిపోయిన చైర్మన్ అవిశ్వాసం

మల్హార్ రావు, మార్చి 27 (నినాదం న్యూస్)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవి పై పాలకవర్గ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్లు జిల్లా సహకార అధికారి శైలజ తెలిపారు. బుధవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన బల నిరూపణ కార్యక్రమానికి అందరు సభ్యులు గైడ్ హాజరు కావడంతో అవిశ్వాసం వీగిపోయినట్లు తెలిపారు. దీంతో గత చైర్మన్ చెప్యాల రామారావు పూర్తి పదవీకాలంలో కొనసాగనున్నారు.

కేసముద్రం ముస్లిం మైనార్టీ మండల కమిటీ ఎన్నిక అప్రజాస్వామికం

కేసముద్రం, మార్చి 27 (నినాదం న్యూస్)
కేసముద్రం విలేజ్ మసీదులో ఈ నెల 24న నిర్వహించిన మండల ముస్లింల కులసంఘం నూతన కమిటీ ఎన్నిక పూర్తిగా అప్రజాస్వామికమని కేసముద్రం టౌన్ ముస్లీం పెద్దలు షేక్ మహ్మద్ అలీ, షేక్ జాని, సయ్యద్ నయీమోద్దీన్, ఎంఏ.రవూఫ్, మహమ్మద్ గౌసొద్దీన్, ఎండీ. రజాక్ ఖాన్, మహబూబ్, అబ్బాస్ హుస్సేన్, సయ్యద్ యూసుఫ్, సర్వర్ ఖాన్, షేక్ హశం, అయూబ్ ఖాన్, జలీల్ అన్నారు. కేసముద్రం స్టేషన్ మస్జిద్ లో బుధవారం కేసముద్రం స్టేషన్ ముస్లీం లుఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ముస్లీం కుల సంఘం కమిటీ ఏర్పాటును ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని అన్నారు. అప్రజాస్వామికంగా ఏర్పాటు చేసిన ఈ కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేసముద్రం స్టేషన్ లో ముస్లిం సోదరుడు మహ్మద్ ఆజాం ఖాన్ మరణించి ఉండగా ముస్లిం సోదరులు అంతా శోక సంద్రంలో ఉండి, భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తు సమయంలో మండలంలోని ముస్లిం పెద్దలకు అందరికి కనీస సమాచారం ఇవ్వలేదని ఆరోపించారు, ప్రస్తుత రంజాన్ పర్వదిన ఉపవాసాలు కొనసాగుతున్నాయని, తమ ఇష్టానుసారంగా ముస్లిం మండల కమిటీని ఎన్నుకున్నారని, మండల కేంద్రంలో నిత్యం ప్రజల వెంట ఉండే పెద్దలకు తగిన గౌరవం ఇవ్వకుండా, ముస్లిం సోదరులకు కనీస సమాచారం ఇవ్వకుండా ఎన్నుకున్న ఈ కమిటీ చెల్లదని అన్నారు, నూతన కమిటీని రంజాన్ పండుగ అనంతరం మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలను కలుపుకుని అందరి ఆమోదం మేరకు ఎన్నిక నిర్వహిస్తామని ప్రకటించారు.

నారాయణ విద్యార్థి తన్విష్‌ను అభినందించిన కలెక్టర్

నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 27 (నినాదం న్యూస్)

చిన్న వయస్సులో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. నిజామాబాద్ నగరానికి చెందిన నారాయణ పాఠశాల విద్యార్థి తన్విష్ ను బుధవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డిఈవో దుర్గాప్రసాద్ లు అభినందించారు. వారి చేతుల మీదుగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డును అందజేశారు. సుభాష్ నగర్ లోని నారాయణ పాఠశాలకు చెందిన తన్విష్ 1వ తరగతి చదువుతున్నాడు. చిన్న వయస్సులో 28 భారతీయ రాష్ట్రాల రాజధానులు, ఖండాలు, వర్ణమాలలు, జాతీయ చిహ్నాలు, గా యత్రి మంత్రం, గణితంలో లెక్కలను చదవడం ద్వారా ఇండియ బుక్ ఆఫ్ రికార్డు సాధించాడు. ఇలాంటి రికార్డ్స్ సాధించినందుకు విద్యార్థి తన్విష్ మేధాశక్తికి కలెక్టర్, డిఈవో అభినందించారు. మున్ముందు ఇలాంటి రికార్డులు సొంతం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల తెలంగాణ జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం శివాజి పటేల్, ప్రిన్సిపాల్ జ్యోత్స్న, విద్యార్థి తల్లిదండ్రులు వెంకటేష్, సుష్మారాణితో పాటు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాగిన 5కె రన్

నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 27 (నినాదం న్యూస్)
ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో నిర్వహించిన 5కె రన్ ఉత్సాహంగా సాగింది. వివిధ వర్గాల వారు స్వచ్ఛందంగా 5కె రన్ లో పాల్గొని ప్రజాస్వామ్య పరిణతి చాటారు. వివిధ శాఖల అధికారులతో పాటు డ్వాక్రా సంఘాల సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 5కె రన్ లో భాగస్వాములయ్యారు. 5కె రన్ విజయవంతానికి ముందస్తుగానే విస్తృత స్థాయిలో చేపట్టిన ఏర్పాట్లు సత్ఫలితాలు ఇచ్చాయి. పాత కలెక్టరేట్ నుండి చేపట్టిన 5కె రన్ ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్ జెండా ఊపి ప్రారంభించారు. ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ వివిధ వర్గాల వారు ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల మీదుగా తిరిగి ఓల్డ్ కలెక్టరేట్ మైదానం వరకు పరుగు నిర్వహించారు. నోడల్ అధికారి నేతృత్వంలో అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ 5కె రన్ విజయవంతం చేశారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి కీలకమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ఈ సందర్భంగా సూచించారు. పద్దెనిమిదేళు ళ్ నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల సంఘం కల్పిస్తున్న అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా ఓటును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. 5కె రన్ లో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శంకర్, స్వీప్ నోడల్ అధికారి సురేష్ కుమార్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ముత్తెన్న, జిల్లా యువజన అధికారిని శైలీ బెల్లాల్, మున్సిపల్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు చట్టం పరిధిలో పని చేయాలి

- పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు

మల్హార్ రావు, మార్చి 27 (నినాదం న్యూస్)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్, మంథని నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పుట్ట మధు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటున్న అధికారులు అధికార పార్టీకి కండువ లేని కార్యకర్తల వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాడిచర్ల సొసైటీ చైర్మన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం షెడ్యూల్ ప్రకారం మంగళవారం చర్చ జరగనుండగా, ఎవరి స్వార్థం కోసం మరుసటి రోజుకు వాయిదా వేశారని జిల్లా డి సి ఓ ను ప్రశ్నించారు. డబ్బు అధికారంతో తమ డైరెక్టర్లను లొంగదీసుకోవాలని చూశారని అలాంటి వాటికి మా పార్టీ కార్యకర్తలు నాయకులు ఎప్పటికీ అమ్ముడుపోరని ఆయన అన్నారు. ఎన్నో ప్రలోభాలు పెట్టిన లొంగకుండా న్యాయం వైపు నిలిచిన డైరెక్టర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చెప్యాల రామారావు, జిల్లా యువ నాయకులు జక్కు రాకేష్, మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

- విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి
- కోదాడ పట్టణ ఏఎస్ఐ కేపీ చారి

కోదాడ, మార్చి 27 (నినాదం న్యూస్)
సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోదాడ పట్టణ ఏఎస్ఐ కేపీ చారి పేర్కొన్నారు.కోదాడ పట్టణంలోని డిగ్రీ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలు, సోషల్ మీడియా,డ్రగ్స్ మత్తు మందులు, గంజాయి నిషేధం,పైన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, మహిళలకు భద్రత రక్షణ, రోడ్డు నియమ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆన్లైన్లో నగదు లావాదేవీలు జరిపేవారు నెలకొకసారి తమ పాస్వర్డ్ మార్చుకోవడం సురక్షితమని తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్ ద్వారా సమాచారం అడిగిన చెప్పవద్దని సూచించారు.నేరం జరిగిన వెంటనే బాధ్యతలు ఫిర్యాదు చేయకపోవడం వల్లే, నేరగాళ్లు చేలగేగిపోతున్నారని అన్నారు. ఎవరైనా మోసపోయినట్లయితే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు

చేయాలని, ఫిర్యాదు చేయడంతో మీ డబ్బు మీకు దక్కే అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళల భద్రతే తెలంగాణ పోలీసుల లక్ష్యమని దానిలో భాగంగా షీ టీములు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాలు కనిపిస్తామని మనీ ట్రాన్స్ఫర్ చేయడమే గుర్తుకురాని వ్యక్తులు సంస్థలు పెట్టే మెసేజ్లకు స్పందించవద్దన్నారు. అవసరం లేని లింకులను

సకల సౌకర్యాలతో ముస్తాబైన

ఎన్నికల పోలింగ్ కేంద్రం

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 27 (నినాదం న్యూస్)
సకల సౌకర్యాలతో ముస్తాబు అయిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రం మార్చి 28న గురువారం జరగబోయే మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు వనపర్తి ఆర్డీవో కార్యాలయంలో 4వ నెంబర్ పోలింగ్ కేంద్రం సకల సౌకర్యాలతో సిద్ధమైంది. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ తో కలిసి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. 218 మంది ఓటర్లలో కూడిన 4వ నెంబర్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రం చుట్టూ వంద మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలని, అనుమతి లేని వ్యక్తుల్ని

ప్రశాంతంగా ముగిసిన మండల ఉపాధ్యక్ష ఎన్నిక

- కోదాడ వైస్ ఎంపీపీ గా ఎన్నికైన లిక్కీ గురవమ్మ
- మద్దతు తెలిపిన ఐదుగురు ఎంపీటీసీలు
- ప్రమాణ స్వీకారం చేయించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో సూర్యనారాయణ...

కోదాడ, మార్చి 27 (నినాదం న్యూస్)
కోదాడ వైస్ ఎంపీపీ ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఎట్టకేలకు కోదాడ వైస్ ఎంపీపీ గా తొగర్రాయి ఎంపీటీసీ లిక్కీ గురవమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం తొమ్మిది మంది ఎంపీటీసీలు ఉండగా, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఎన్నికకు ఐదుగురు ఎంపీటీసీలు హాజరయ్యారు. ఎన్నికకు ముగ్గురు ఎంపీటీసీలు గైర్హాజయ్యారు. గురవమ్మకు తనతో పాటు ఐదుగురు ఎంపీటీసీలు (ఎంపీపీ తో సహా) మద్దతు తెలపడంతో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో సూర్యనారాయణ గురువమ్మ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఆమెతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు వైస్ ఎంపీపీగా ఎన్నికైన

గురవమ్మ వెంకటయ్య కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. నా ఎన్నికకు సహకరించిన ఎంపీటీసీలకు, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాండురంగారావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణి, జడ్పిటిసి కృష్ణకుమారి శేషు, ఎంపీటీసీలు క్రాంతి కుమార్, హిమబిందు సుమన్ రెడ్డి, సౌజన్య బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, అమర్నేని వెంకటేశ్వరరావు, ఈర్ల సీతారాం రెడ్డి, వెంకటాచారి, ఎంపీడీవో రామచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 27 (నినాదం న్యూస్)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జిల్లా పరిధిలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సై లతో ఎస్పి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా పోలీస్‌స్టేషన్లలో నమోదైన గ్రేవ్ కేసులను పరిశీలించారు. ఆయా కేసులకు సంబంధించి అధికారులు సేకరిస్తున్న అధారాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. పాత నేరస్తులు, సమస్యాత్మక వ్యక్తులు, రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మద్యం, నగదు అక్రమ రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్‌పోస్ట్‌లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎవరైనా సరైన ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే, ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని ఎస్పి హెచ్చరించారు. దొంగతనం కేసుల విచారణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నేరస్తులను పట్టుకోవాలని, సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు ఏ. సంపత్ రావు, జి. రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిసిఆర్బి, ఎస్బి ఇన్స్పెక్టర్లు

రామకృష్ణ, వసంత్ కుమార్, భూపాలపల్లి, కాటారం చిట్యాల, మహాదేవ్ పూర్, సిఐలు నరేష్ కుమార్, నాగార్జున రావు, మల్లేష్ , రాజేశ్వర్ రావు, జిల్లా పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

416 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ షేర్ యాస్మిన్ భాష

జగిత్యాల, మార్చి 27 (నినాదం న్యూస్)
416 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో రాబోయే యాసంగి 2023-24 వరిధాన్యం కొనుగోలు విషయంలో ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించినారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు యాసంగి 2023-24 సీజన్ లో జిల్లాలో 118824 హెక్టర్లలో వరిసాగు చేయడం జరిగిందని తెలిపారు. దీనికి 565241 యం టి ఎస్ ల వరిధాన్యం కొనుగోలు కొరకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ యాసంగి సీజన్ లో మొత్తం ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని, టోకెన్ పద్ధతి పాటించాలని, రైతులకు సరిపడు టార్పాలిన్ కవర్స్ అందుబాటులో ఉంచాలని, ఏరోజుకు ఆ రోజు చెక్ చేసి రికార్డు చేయాలనీ తెలిపారు. అనంతరం జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నిబంధనలు పాటించాలి, కేంద్రాలలో అధిక తూకం వేయకూడదని కేవలం బస్తాకు 40.650 కేజీలు తూకం వెయ్యాలన్నారు, ప్రతి కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులైన నీడ, మంచినీరు, తాత్కాలిక టాయిలెట్స్ సమకూర్చుకోవాలని, విద్యుత్ కనెక్షన్, ఆన్ లైన్ వసతి ఉండాలని, ప్రతి ఒక్క అధికారి క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు, రైస్ మిల్లర్లు కానీ, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు కానీ ఫేక్ ట్రక్ చిట్ ద్వారా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోనబడునని తెలిపినారు. రైతులవద్ద నుండి కొనుగోలు చేసిన మూడు రోజులలో రైతులకు ఖాతాలో డబ్బులు పడేటట్లు తగు చర్యలు గైకోనలని సూచించారు. ఈ యాసంగి లో 62 బాయిల్డ్ మిల్లులు పాల్గొంటున్నందున ప్రతి రైస్ మిల్లులో 50-60 హమలిలను సమకుర్చుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు మిల్లుకు వచ్చిన లారిని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలతో లేకపోతే సంబంధిత పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారము ఇవ్వవలసినదిగా ఆదేశించారు. ఏ ఈ ఓ ఉద్దేశిస్తూ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు వరిధాన్యం తీసుకవచ్చిన క్రమము కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ ల సహాయంతో టోకెన్ జారిచెయ్యాలన్నారు. రైతులకు ముందుగానే నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చే విధంగా తగు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. కేటాయించిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి నాణ్యమైన ధాన్యం సర్టిఫై చేయాలన్నారు. రాబోయే కాలంలో పంట మార్పిడి విధానంపై రైతులకు

అవగాహనా కల్పించాలని, తెగులు నివారణ మార్గాలు రైతులకు తెలుపాలన్నారు. అదనపు సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, జగిత్యాల, జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా సహకార శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహాయ కమీషనర్ లేబర్ డిపార్టుమెంటు, జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి, జిల్లా రవాణా శాఖ అధికారి, లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా బాయిల్డ్ రైస్ మిల్లర్ అసోసియేషన్, జిల్లా లారి ట్రాన్స్ పోర్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బీఎస్పీ జిల్లా అధ్యక్షునిగా దొడ్డే శ్రీనివాస్

- పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తా..

జమ్మికుంట, మార్చి 27 (నినాదం న్యూస్)
మంగళవారం హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో నన్ను (దొడ్డె శ్రీనివాస్ పెద్దంపల్లి మాజీ సర్పంచ్) బీఎస్పీ జిల్లా అధ్యక్షునిగా దొడ్డె శ్రీనివాస్ ను రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ నియమించారు. జమ్మికుంట మండలంలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దొడ్డె శ్రీనివాస్‌ను బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఉత్తర్వులు జారీచేశారు. మంగళవారం హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో దొడ్డె శ్రీనివాస్ ను జిల్లా అధ్యక్షునిగా నియమించారు. శ్రీనివాస్ పెద్ద0పల్లి గ్రామ మాజీ సర్పంచ్‌గా పనిచేశారు. 2007లో బహుజన సమాజ్ పార్టీలో చేరిన ఆయన జిల్లా ఉపాధ్యక్షుడిగా, హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షునిగా, ఇన్చార్జిగా పనిచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పనిచేస్తానని, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. రానున్న సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం, కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి అంకని భాను లకు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాఫిక్ నియంత్రణకు పార్కింగ్ స్థలాలు గుర్తింపు

కరీంనగర్, మార్చి 27 (నినాదం న్యూస్)
కరీంనగర్ మార్కెట్ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తీసుకునే నియంత్రణ చర్యల్లో భాగంగా మున్సిపల్ శాఖ సమన్వయంతో , ప్రస్తుతానికి రెండు చోట్ల, ఒకటి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ బిల్డింగ్ ప్రాంతం కాగా కలెక్టర్ క్యాంపు ఆఫీస్ ఎదురుగా గల , మరొకటి పాత మున్సిపల్ బిల్డింగ్ ప్రాంతాలను పార్కింగ్ స్థలాలుగా గుర్తించి మార్కెట్ కు వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్ కొరకు కేటాయించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఖరీముల్లా ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్నీ గ్రహించి వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం మీదుగా మాంగళ్య షాపింగ్ మాల్ వరకు వున్న రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయరాదని , ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు. కాదని ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైన జరిమానాలు విధించబడతాయని ప్రజలు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ స్వామి తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మీడియా సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, మార్చి 27 (నినాదం న్యూస్)
పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్ జిల్లా ట్రైనింగ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఎంసీఎంసీ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఎంసీఎంసీ పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా విభాగాలను పర్యవేక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అందించేందుకే మీడియా సెంటర్ ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. పెయిడ్ న్యూస్ ను గుర్తించడంతో పాటు ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి సారించా లని సూచించారు. సోషల్ మీడి యాలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటిని సకాలంలో ఆమోదిస్తూ అనుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. శాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ-

పేపర్లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాతే విడుదల చేయాల్సి ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా మీడియా కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, ఏపీఆర్ఓ వీరాంజనేయులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కొండయ్య, కలెక్టరేట్ ఏవో సుధాకర్, డీఐఓ శివ రాములు, అధికారులు ఉష, సిబ్బంది శ్రీధర్, రాజ్ కుమార్ రాంబాబు,శ్రీధర్ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, మార్చి 27 (నినాదం న్యూస్)
జమ్మికుంట పట్టణంలో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకలకు హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, టిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, కౌన్సిలర్లు పాతకాల రమేష్, గాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాలభైరవ విగ్రహ ప్రతిష్ట

కరీంనగర్, మార్చి 27 (నినాదం న్యూస్)
కరీంనగర్ పట్టణం మార్కండేయ నగర్ లో బుధవారం శ్రీ కాలభైరవ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.. విగ్రహ దాత , బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ స్వామి దేవాలయ అర్చకులు సంపత్ శర్మ, వేద పండితులు చెన్నూరు సృజన్ శర్మ ల వేదమంత్రోత్సవాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కమటం తిరుపతి, బైరి ప్రకాష్, మహేష్, గుంజేటి శివకుమార్,అవదుర్తి శ్రీనివాస్, అందే మహేష్ , కిషోర్, నల్ల రాజేశం, బేతి బిక్షపతి, మంచికట్ల సూర్య భాను, స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

బస్ సౌకర్యం కల్పించండి

- డిపో మేనేజర్‌కు ఎమ్మెల్యే వినతి

జగిత్యాల, మార్చి 27 (నినాదం న్యూస్)
జగిత్యాల మండలం గంగాపూర్,గుట్రాజ్ పల్లి,అనంతారం ప్రజలకు బస్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ లు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన బస్సు మూణ్ణాళ్ల ముచ్చటగానే మిగిలిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల అర్ టి సీ డీఎం ను వారి కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెల్గటూర్ నుండి జగిత్యాల నుండి గంగాపుర్, గుట్రాజ్ పల్లి, అనంతారం పాత బస్ రూట్ ను పునరుద్ధరించాలని కోరారు.గంగాపూర్, గుట్రాజ్ పల్లి,అనంతారం ప్రజలకు బస్ ప్రయాణానికి వీలు కల్పించాలన్నారు. గుట్రాజ్ పల్లి ప్రజలు అనేక మార్లు బస్సు సౌకర్యం కల్పించాలని తనకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై డి ఎం వినతి పత్రాన్ని అందజేయటం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు బస్ ను ప్రారంభించి ఆ తర్వాత నిలిపివేశారని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత అయా గ్రామాల్లో ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మన్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డీ లు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన బస్సు మూణ్ణాళ్ల ముచ్చట గానే మిగిలిందని అన్నారు. ప్రభుత్వం,అధికారులు చొరవ చూపి ప్రజలకు అర్ టి సి రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం ప్రజల రద్దీకి అనుగుణంగా అయా రూట్ లలో నూతన బస్ లు కేటాయించాలి అన్నారు. రవాణ శాఖ మంత్రి దృష్టికి సైతం సమస్యను తీసుకెళ్తానని తెలిపారు. రద్దీకి అనుగుణంగా నూతన బస్ లు మరియు బస్ సౌకర్యం లేని గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలని,జగిత్యాల డిపో కు 20 నూతన బస్ లు కేటాయించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల గుట్రాజ్ పల్లి మాజీ సర్పంచ్ బాల ముకుందం,గంగాపూర్ మాజీ సర్పంచ్ జగన్,తదితరులు ఉన్నారు.

రైతుల బాధలు పట్టించుకోని ప్రభుత్వం

- మాజీ సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్

కరీంనగర్, మార్చి 27 (నినాదం న్యూస్)
అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రైతుల పట్ల కానీ, పంటల పట్ల గాని అవగాహన లేదని ఈ రొజు సర్దార్లె రవీందర్ సింగ్ అన్నారు. మానకొండూర్ మండలం లో పర్యటించి పంట పొలాలను పర్శిలించారు మాట్లాడుతూ, కనీసం వ్యవసాయం మీద ముందు చూపు లేక సరైన టైంకు పంట పొలాలకు నీళ్ళు వదలక ఎండిపోయిన పంట పొలాలను ఈరోజు వివిధ మండలలో పరిశీలన చేసిన రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ తదితరాలు.ఉన్నారు.

సైదాబాద్ మాజీ సర్పంచ్ తల్లి మృతి

జమ్మికుంట, మార్చి 27 (నినాదం న్యూస్)
జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ శైలజ రాజారాం ల తల్లి ప్రమీల అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. బుధవారం రోజున సైదాబాద్ గ్రామంలో జరిగిన అంత్యక్రియలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ఆమెకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ప్రమీల మృతి ఆ కుటుంబానికి తీరని లోటని ఆమె భౌతికంగా మన వద్ద లేకున్నా ఆమె పవిత్ర ఆత్మకు

శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం రాజా రామ్ ను ఓదార్చి ధైర్యం చెప్పారు.

వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- అధికారులంతా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి
- చిన్నారులు, గర్భిణీలు, వృద్ధులపై ప్రత్యేక దృష్టిసారించాలి
- ఉపాధి కూలీలు, కార్మికుల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- విస్తృతంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి
- ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి
- వడదెబ్బకు గురైన వారికి సకాలంలో చికిత్స అందించాలి
- తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి
- వేసవి కాలం ముందు జాగ్రత్తలపై అధికారులకు దిశా నిర్దేశం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, మార్చి 27 (నినాదం న్యూస్)
వేసవికాలం నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వేసవికాలం ముందు జాగ్రత్త చర్యలపై అన్ని శాఖల అధికారుల తో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడదెబ్బ నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులు, గర్భిణీలు, వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఉపాధి కూలీలు, కార్మికులు ఉదయం పూటనే పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధి పనులు చేసే చోట తగిన వసతులు కల్పించాలని సూచించారు. జనసంచారం ఎక్కువ ఉన్నచోట విస్తృతంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని తెలిపారు. పశువులు, పక్షులు, వన్యప్రాణులు తాగునీటికి ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో అయితే ఉదయము సాయంత్రం పూట ప్రజలు బయటకెళ్లాలని పేర్కొన్నారు. ఒకవేళ వెళ్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. బయటకు వెళ్లే సమయంలో విద్యార్థులు, ప్రజలు వాటర్ బాటిల్, టవల్ తప్పనిసరి తీసుకెళ్లాలని సూచించారు. అంగన్వాడీ సెంటర్లు, పాఠశాలల్లో విద్యార్థులు వడదెబ్బకు గురికాకుండా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే చికిత్స నిర్వహించి హాస్పిటల్ కు తరలించాలని ఆదేశించారు. ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది విస్తృతంగా పాఠశాలల తోపాటు ఉపాధి కూలీలకు, గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది ఎక్కడికక్కడ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన సేవలందించాలని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, కండక్టర్లు, డ్రైవర్లు, ప్రయాణికుల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. బస్సుల్లో ప్రాథమిక చికిత్స అందించే కిట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. స్టోన్ క్రషర్లు, గ్రానైట్ పరిశ్రమలు, ఇటుక బట్టిల్లో పనిచేసే కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో సిబ్బందితోపాటు అన్ని రకాల మందులు ఉండేలా చూడాలని చెప్పారు. జంతువులు, పక్షులను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని, ప్రతి ఇంట్లో వాటికి

ఆహారము, నీటిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎండలో విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య పరిరక్షణపై పోలీసు అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ సరఫరాతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ పవన్ కుమార్, డీపీఓ రవీందర్, డీఆర్డీఓ శ్రీధర్, సిపిఓ కొమురయ్య, ఫైర్ ఆఫీసర్ వెంకన్న, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, డీఎఫ్ఓ నర్సింగరావు, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, సిసిఎస్ ఏసిపి కాశయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ పట్నాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల, మార్చి 27 (నినాదం న్యూస్)
జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి, హనుమాజీపేట గ్రామంలో రేణుక ఎల్లమ్మ పట్నాలు, బోనాల పండగ కార్యక్రమానికి హాజరై ఎల్లమ్మ దేవిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.వెంట మాజీ సర్పంచ్ లు రజిత శేకర్,బొడ్డు దామోదర్,మాజీ ఉప సర్పంచ్ లు నారవెని నర్సయ్య, కత్తి నర్సయ్య,సంఘం అధ్యక్షులు రవి గౌడ్, అంజా గౌడ్, శ్రీను గౌడ్, వినోద్ గౌడ్, శేఖర్ గౌడ్ సంఘం సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

పసుపుని వీటితో

కలిపి తీసుకోవద్దు...

పసుపులో ఎన్నో గుణాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా చాలా మంచివి. చాలా మంది ఉదయాన్నే నీటిలో పసుపు కలిపి ఖాళీ కడుపుతో తాగుతారు. మరికొంతమంది పాలలో కలిపి తీసుకుంటారు. అదే విధంగా, కొన్నిసార్లు నాన్‌వెజ్ వండినప్పుడు వాటిని మారినేట్ చేయడానికి పసుపుని వాడతారు. అయితే, అన్ని ఆహారపదార్థాలకి పసుపుని వాడడం మంచిది కాదంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకోండి.

పాల పదార్థాలు... జలుబు, దగ్గు ఉన్నప్పుడు పాలలో కలిపి తీసుకుంటారు. కానీ, కాల్షియం ఉన్న పాల ఉత్పత్తుల్లో పసుపుని కలిపడం మంచిది కాదు. పసుపులో కర్కుమిన్ మన ఆరోగ్యానికి చాలా మంచిది. పాలలోని కాల్షియం కర్కుమిన్ శోషణని అడ్డుకుంటుంది. దీని వల్ల పసుపు వల్ల కలిగే ప్రయోజనాలు బాడీకి అందవు. కాబట్టి, పాల ఉత్పత్తులతో పాటు పసుపు తీసుకోకపోవడమే మంచిది.

ప్రాసెస్డ్ ఫుడ్... కొవ్వు ఎక్కువగా ఉండే పదార్థాలతో కూడా పసుపుని కలపొద్దు. దీని వల్ల పసుపులోని గుణాలు శరీరానికి చేరవు. అలాగే ప్రాసెస్డ్ ఫుడ్స్‌తో కూడా పసుపుని కలిపితే అందులోని లక్షణాలను కోల్పోతాం. పసుపుని ఎక్కువగా తీసుకుంటే జీర్ణ సమస్యలొస్తాయి. కాబట్టి, బ్యాలెన్స్‌డ్‌గా తీసుకోవాలి.

మిరియాలు... చాలా మంది పాలలో మిరియాలు, పసుపు కలిపి తీసుకుంటారు. ఇది కూడా మంచిది కాదు. ఎందుకంటే మిరియాల్లోని పెప్పరైన్ అనే పదార్థం కర్కుమిన్ శోషణని అడ్డుకుంటుంది. కాబట్టి, మిరియాలు, పసుపు కాంబినేషన్ మంచిది కాదు.

ఐరన్ ఫుడ్స్... ఐరన్ మన శరీరానికి చాలా మంచిది. ఐరన్ ఉంటేనే రక్తహీనత వంటి సమస్యలు దరిచేరవు. అయితే, ఐరన్ ఫుడ్స్‌లోని పసుపు వేయకూడదు. దీని వల్ల ఐరన్ పసుపులోని కర్కుమిన్ శరీరంలోకి చేరకుండా చేస్తుంది. కాబట్టి, బచ్చలికూర, పాలకూర వంటి ఐరన్ పుష్కలంగా ఉండే కూరల్లో పసుపు వేయొద్దు.

ఎలా తీసుకోవాలి?... పసుపుని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తీసుకోవాలి. గోరువెచ్చని నీటితో కలిపి తీసుకోవచ్చు. దీని వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. అన్నంలో పసుపు వేసి వండుకోవచ్చు. ఇవన్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పసుపుని ఎక్కువగా తీసుకోకపోవడమే మంచిది.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

అయనీ

సజ్జల పాయసం

కావలసిన పదార్థాలు.. సజ్జలు: ఒక కప్పు, సేమియా: అరకప్పు, బెల్లం: ఒక కప్పు, పాలు: నాలుగు కప్పులు, డ్రై ఫ్రూట్స్: పావుకప్పు, నెయ్యి: రెండు టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి: పావు టీస్పూన్.

తయారీ విధానం... సజ్జలను రెండు నిమిషాలపాటు సన్నని మంటపై వేయించి బాగా కడిగి గంటసేపు నానబెట్టాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి నెయ్యి వేడయ్యాక బాదం, జీడిపప్పు, కిస్మిస్ వేసి వేయించి పక్కన పెట్టుకోవాలి. సేమియా కూడా వేయించి పెట్టుకోవాలి. అదే కడాయిలో పాలుపోసి బాగా మరుగుతున్న దశలో.. నానబెట్టిన సజ్జలు జోడించి పది నిమిషాలు ఉడికించాలి. తర్వాత సేమియా, తరిగిన బెల్లం వేసి కలుపుతూ మరో ఐదు నిమిషాలు ఉడికించాలి. చివరిగా యాలకుల పొడి, వేయించిన డ్రై ఫ్రూట్స్ కలుపుకొంటే సజ్జల పాయసం సిద్ధం.

పాల పదార్థాలని మానేస్తే

మనం తీసుకునే ఆహారంలో పాలు, పాల ఉత్పత్తులని చేర్చితే చాలా మంచిది. ముఖ్యంగా కాల్షియం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటాయి. అందుకే, చిన్నప్పట్నుంచే పిల్లలకి పాలని అందిస్తారు. కానీ, ఓ వయసు దాటాక పాలు తాగకపోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు.

శక్తి పెరగడం.. శక్తి పెరగడానికి కూరగాయలు, నట్స్, పండ్లు ఎక్కువగా తీసుకున్నా.. తగ్గడానికి మాత్రం మీరు తీసుకునే పాలు, పాల ఉత్పత్తులే కారణమవుతాయని చెబుతున్నారు నిపుణులు. అవును, ఇందులోని సంతృప్త కొవ్వు కారణంగా ఆహార పదార్థాల్లోని శక్తి వెంటనే బాడీకి అందదు. కాబట్టి, పాలు, పాల ఉత్పత్తులని మానేస్తే బాడీకి మరీ మంచిది.

ఎముకల బలం.. పాలు తాగితే ఎముకలు బలంగా మారతాయని అనుకుంటాం. కానీ, పాలు మానేస్తేనే ఎముకలు బలంగా అవుతాయని చెబుతున్నారు నిపుణులు. పాలలో కాల్షియం ఎముకలకి మంచిది. కానీ, ఆ కాల్షియాన్ని మనం పాల నుంచి కాకుండా కూరగాయలు, పండ్ల నుంచి పొందితే ఎముకలు బలంగా మారతాయట.

జీర్ణ సమస్యలు.. కొంతమందికి రెగ్యులర్‌గా కడుపు నొప్పి, ఆకలి, ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యలు ఉంటాయి. దీనికి కారణం కూడా పాలు అని అంటారు. పాలు ఎక్కువగా తీసుకునేవారిలో ఈ సమస్యలు ఉంటాయి. పాలని తీసుకోవడం తగ్గిస్తే కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.

బరువు తగ్గడం.. పాలని తీసుకోవాలనుకున్నప్పుడు అందులో తీపి కోసం పంచదార, బెల్లం, పౌడర్స్ వంటివి కలుపుతాం. ఇవన్నీ కూడా లాక్టోస్ అని చెప్పొచ్చు. వీటి కారణంగా బరువు పెరుగుతారు. కాబట్టి, పాలని తీసుకోవడం తగ్గిస్తే బరువు ఈజీగా తగ్గుతారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి



పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

మార్కెట్

హైదరాబాద్‌లో పర్యటించిన

ఎస్బిఐ ఐబీ, జి.యం & టెక్నాలజీ ఎం.డి చల్లా శ్రీనివాసుల శెట్టి

- ఎస్బీఐ ఫౌండేషన్, ఐకార్-ఐఐఆర్ఆర్ మధ్య వరి విత్తనాల ఉత్పత్తి కై డీఎస్ఆర్ ఒప్పందం
- మంచి కలలు - నిరుపేద పిల్లలకు నిలయం
- స్వచ్ఛంద సంస్థకు టాటావింగర్ మినీబస్‌ను విరాళం

హైదరాబాద్ బ్యూరో, మార్చి 27 (నినాదం న్యూస్): ఎస్బీఐ మేనేజింగ్ డైరెక్టర్ (ఇంటర్నేషనల్ బ్యాంకింగ్, గ్లోబల్ మార్కెట్స్ , టెక్నాలజీ) చల్లా శ్రీనివాసులు శెట్టి అధికారిక కార్యక్రమాల కొరకు ఈరోజు హైదరాబాద్ ను సందర్శించారు. పర్యటనలో ఆయన బ్యాంక్ యొక్క సిఎస్ఆర్ కార్యకలాపాల్లో పాలు పంచుకోవడంతో పాటు ఐసిఎఆర్-ఐఐఆర్ఆర్ తో ఎస్బిఐ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. కోఠి లోని ఎస్బిఐ స్థానిక ప్రధాన కార్యాలయం లో జరిగిన సిఎస్ఆర్ కార్యక్రమంలో "మంచి కలలు-నిరుపేద పిల్లలకు నిలయం" అనే స్వచ్ఛంద సంస్థకు టాటావింగర్ మినీబస్‌ను విరాళంగా అందించారు. స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శరత్ కుమార్ పుప్పాలకి సి.ఎస్. శెట్టి వాహనం తాళం చెవిని అందజేశారు. టాటా వింగర్ మినీబస్‌ను ఎస్బిఐ ఎండి మరియు ఇతర ఉన్నతాధికారులు ఫ్లాగ్ ఆఫ్ చేశారు.

ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ సి.ఎస్.శెట్టి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ చేసిన గొప్ప సేవను కొనియాడారు. సీఎస్ఆర్ కార్యకలాపంలో అత్యంత క్లిష్టమైన భాగం విరాళం కోసం చెక్కు రాయడం కాదని, నిజమైన సహాయం అవసరమయ్యే స్వచ్ఛంద సంస్థ ని గుర్తించడం అని ఆయన అన్నారు. భారత ప్రభుత్వం గుర్తించిన ఎస్బిఐ ఫౌండేషన్ ద్వారా అడవి, వెనుకబడిన, అభివృద్ధి చెందని ప్రాంతాలలో ఉన్నా 112 జిల్లాలలో ప్రతిదానికి మొబైల్ హాస్పిటల్స్ అందించాలనేది తన కల అని ఆయన అన్నారు. మంచికలలు, గొప్ప కలలు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. అనాథలు, నిరుపేదలైన బాలురకు ఎంతో సేవ చేస్తున్న మంచికళలు సంస్థను ఆదుకోవడం గర్వకారణమన్నారు. "స్ట్రీట్ టు సొసైటీ" అనే నినాదంతో అనాథ/సెమీ అనాథ పిల్లలకు నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైన జీవనశైలి, పౌష్టికాహారం, ఆశ్రయం, వైద్య సంరక్షణ, పరిశుభ్రమైన వాతావరణాన్ని ఈ సంస్థ అందజేస్తోందని చెప్పారు. మినీబస్సు విరాళం ద్వారా నలభై ఎనిమిది మంది అనాథ పిల్లలకు వారి రవాణా అవసరాలకు మరియు వైద్య అత్యవసరాలకు సహాయ పడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు.

డైరెక్ట్ సీడెడ్ రైస్ (డిఎస్ఆర్)" ప్రమోషన్ కోసం ఎస్బిఐ ఫౌండేషన్ గ్రామ సేవ చొరవ కింద ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసిఎఆర్) మరియు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్) మధ్యన అవగాహన ఒప్పందం ఆగస్టులో జరిగింది. ఎస్బిఐ ఫౌండేషన్ హెడ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ, మేనేజింగ్ డైరెక్టర్ (ఐబి, జియం, టి) సి.ఎస్. శెట్టి సమక్షంలో బుధవారం సంతకాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రూ. 4,50,00,000/- (రూ. నాలుగు కోట్ల యాభై లక్షలు) చెక్కు ను సి.ఎస్. శెట్టి ఐసిఎఆర్ కి అందజేశారు. "స్థిరమైన వరి ఉత్పత్తి కోసం ప్రత్యక్ష విత్తన వరిని ప్రోత్సహించడం" కోసం ఐఐఆర్ఆర్ కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా రూ. 4,50,00,000/- (రూ. నాలుగు కోట్ల యాభై లక్షలు) చెక్కు ను సి.ఎస్. శెట్టి ఐసిఎఆర్-ఐఐఆర్ఆర్ కి అందజేశారు. "స్థిరమైన వరి ఉత్పత్తి కోసం ప్రత్యక్ష విత్తన వరిని ప్రోత్సహించడం" కోసం ఈ ఒప్పందం కృషి చేస్తుందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా శెట్టి మాట్లాడుతూ, స్టేట్ బ్యాంక్ గ్రూప్ యొక్క సిఎస్ఆర్ కార్యకలాపాలను ప్రణాళికా బద్ధంగా మరియు దూర దృష్టితో చేపట్టేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్బిఐ ఫౌండేషన్ ను స్థాపించిందన్నారు. బ్యాంక్ యొక్క 'సర్వీస్ బియాండ్ బ్యాంకింగ్' సంప్రదాయానికి అనుగుణంగా, ఎస్బిఐ ఫౌండేషన్ గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, దివ్యాంగుల సాధికారత, విద్య, సుస్థిరత, పర్యావరణం, జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి, యువత సాధికారత వంటి కీలకమైన అంశాలలో ప్రాముఖ్యతను గుర్తిస్తుందని తెలిపారు. క్రీడల ప్రచారం, నైతిక విలువలు అమలు చేయడం, వృద్ధి లో సమానత్వాన్ని ప్రోత్సహించడం మరియు సమాజాన్ని సానుకూలంగా ప్రభావితం చేయడంలో స్టేట్ బ్యాంక్ గ్రూప్ తన నైతికతను ప్రతిబింబిస్తుందని శెట్టి అన్నారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ సర్కిల్ సిజిఎం రాజేష్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ దేశానికి అన్నం పెట్టే రైస్ బౌల్ అని, ట్రాన్స్‌ప్లాంటెడ్ రైస్ (టిపిఆర్) నుంచి డిఎస్ఆర్‌కు మారడం వల్ల సాగునీరు (సుమారు 40%), సాగు వ్యయం గణనీయంగా ఆదా అవుతుందన్నారు. (20-30%) , పంట వ్యవధి మరియు జి.హెచ్.జీ. ఉద్గారాలలో గణనీయమైన తగ్గింపుతో, గణనీయమైన దిగుబడి సాధించవచ్చన్నారు.

ఈ సందర్భంగా ఎస్బీఐ ఫౌండేషన్ ఎం.డి సంజయ్ ప్రకాష్ మాట్లాడుతూ, ఎస్బీఐ ఫౌండేషన్ భారతదేశంలోని ఇరవై ఎనిమిది రాష్ట్రాలు మరియు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాలలో పనిచేస్తున్నదని, సమాజంలోని అత్యంత బలహీన వర్గాలకు వనరులను నేరుగా మరియు వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా అందుబాటులో ఉంచడానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నదని చెప్పారు. సంఘటిత మరియు స్థిరమైన అభివృద్ధిని సృష్టించేందుకు, అత్యంత పారదర్శకంగా సామాజిక రంగంలో కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఐసీఏఆర్-ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం మాట్లాడుతూ ఐసీఏఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్)ను ఆల్ ఇండియా కోఆర్డినేటెడ్ రైస్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్ (ఏఐసీఆర్ఐపీ)గా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) ఏర్పాటు చేసిందని తెలిపారు. 1965లో, హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ప్రధాన కార్యాలయం ఉందని తెలిపారు. ఏఐసీఆర్ఐపి ఏప్రిల్ 1983లో "డైరెక్టరేట్ ఆఫ్ రైస్ రీసెర్చ్"గా ఎలివేట్ చేయబడిందన్నారు. డిఆర్ఆర్ వారి స్వర్ణోత్సవ సంవత్సరంలో, 15 డిసెంబర్ 2014న "ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్)"గా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ హోదాకు అప్‌గ్రేడ్ చేయబడిందన్నారు. ఇన్స్టిట్యూట్ కార్యకలాపాలు ఐకార్ యొక్క "ఫార్మర్ ఫస్ట్" ఉద్దేశ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఐఐఆర్ఆర్ యొక్క విజన్, మిషన్ మరియు ఆదేశాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. నేరుగా విత్తన బియ్యం (డీఎస్ఆర్) వ్యవసాయ వర్గాలలో, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, పంజాబ్, హర్యానా మొదలైన రాష్ట్రాలలో వేగంగా ఆదరణ పొందుతోందని ఆయన అన్నారు. డైరెక్ట్ సీడింగ్ అనేది ఒక పంట స్థాపన వ్యవస్థ అనీ, దీనిలో వరి విత్తనాలను నేరుగా పొలంలో విత్తుతారని తెలిపారు. నర్సరీలలో మొలకల పెంపకం, తర్వాత వరదలున్న పొలాల్లోకి నాటడం సంప్రదాయ పద్ధతిని ఆయన అన్నారు. తెలంగాణ మరియు దేశవ్యాప్తంగా డీఎస్ఆర్ ప్రమోషన్ కోసం ఎస్బిఐ ఫౌండేషన్ మద్దతు ఇచ్చినందుకు డాక్టర్ రామన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా క్రాప్ ప్రొడక్షన్ హెడ్ డాక్టర్ మహేందర్ కుమార్ మాట్లాడుతూ, డిఎస్ఆర్‌ను ప్రోత్సహించడంలో మరియు స్థిరమైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ఎస్‌బిఐ అందించిన మద్దతు మరియు సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫౌండేషన్ ఎండీ సంజయ్ ప్రకాష్ (ముంబై), ఎస్బిఐ జనరల్ మేనేజర్ (ఎన్.డబ్ల్యు-1) మంజుశర్మ , జనరల్ మేనేజర్ (ఎన్.డబ్ల్యు-2) దేబాశిష్ మిత్ర, జనరల్ మేనేజర్ (సిసిజీఆర్ఓ-హైదరాబాద్) విద్యారాజా, జనరల్ మేనేజర్ అండ్ డైరెక్టర్ (ఎస్బీఐఆర్బి) వి. ప్రేమ్‌జీ, డిప్యూటీ జనరల్ మేనేజర్‌లు, సీనియర్ మేనేజ్‌మెంట్ అధికారులు మరియు ఐకార్-ఐఐఆర్ఆర్ నుండి సీనియర్ శాస్త్రవేత్తల బృందం పాల్గొన్నారు.

మాతృ మరణాలను నివారించాలి

-వైద్యాధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్ అరుణ శ్రీ

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 27 (నినాదం న్యూస్):
మాతృ మరణాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని 2023 మాత మరణాల పై వైద్యాధికారులతో సమీక్షించారు. పెద్దపల్లి జిల్లాలో వైద్య సౌకర్యాలు కల్పించినప్పటికీ మహిళలు చని పోవడానికి ఆసుపత్రులలో జరిగిన పొరపాట్లు, భవిష్యత్తులో పునరావృతం కాకూడదు అన్నారు. దీనికోసం తీసుకోనాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, సెన్సిటివ్ కేసులను గుర్తించి అవసరమైన వైద్యచికిత్స అందించాలని తెలిపారు. గర్భిణీ మహిళల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. గర్భిణీలు సక్రమంగా మందులు వాడేలా పౌష్టికాహారం తీసుకునేలా ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పర్యవేక్షించాలని తెలిపారు. గర్భిణీలను ఎర్లీ రిజిస్ట్రేషన్ చేసి అవసరమైన పరీక్షలు నిర్వహించాలన్నారు. గుండె జబ్బు లాంటి వ్యాధులు ఉన్నట్టు అనుమానం ఉంటే నిపుణలచే పరీక్ష చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జడ్పీ సీఈవో నరేందర్, డీసీహెచ్ఎస్ శ్రీధర్, ప్రోగ్రాం అధికారులు కృపా బాయి, వాణిశ్రీ, గైనకాలాజిస్ట్ లు అరుణ, రమాదేవి, స్రవంతి, విజయ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరిబాబు

మంథని మార్చి 27 (నినాదం న్యూస్):
మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బుధవారం కె.వి ఎల్ ఎన్ హరిబాబు పదవ సారి ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరిబాబు ఎన్నిక కావడం ఇది పదవసారి. మంథని బార్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శిగా ముస్కుల సహేందర్ రెడ్డి ఉపాధ్యక్షుడిగా రఘోతం రెడ్డి సహాయ కార్యదర్శిగా విజయ్ కుమార్ కోశాధికారిగా అంజనేయులు లైబ్రరీ కార్యదర్శిగా ఆర్ల నాగరాజు సాంస్కృతిక కార్యదర్శిగా కటకం శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

నిరుపేద యువతి పెండ్లికి ఆర్థిక సహాయం

రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 27 నినాదం న్యూస్:
రామగిరి మండలం లోంకకేసారం గ్రామానికి చెందిన నాంసాని లక్ష్మి రాజయ్య గతంలో అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన తల్లి తండ్రులు ఇద్దరు మృతి చెందగా వారి కూతురు సుస్మిత వివాహం మార్చి 28 న జరగనుంది అని తెలిసి మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి యువతి యొక్క ఆర్థిక పరిస్థితిని రామగిరి సేవ సమితి సభ్యుల దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన దాతలు నుండి 7000 రూపాయలు మరియు మాజీ వార్డ్ నెంబర్ ఒర్రే స్వరూప సదయ్య 10,000 రూపాయలు మరియు 100కిలోల బియ్యం యువతికి అందజేయడం జరిగింది. దాతలకు మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకునేవారు ఈ నెంబర్ 9849655990 కి ఫోన్ పే చేసి సహాయం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, ఒజ్జ ఓదెలు, మాజీ వార్డ్ సభ్యులు ఓర్రే స్వరూప సదయ్య, కొప్పుల సునీల్, పొట్యల అంజి రాజు, కొయ్యడ పరుశురాం, మామిడి హరీష్, రంగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్!

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం లోని నద్దాంగుడా గ్రామానికి చెందిన జాదవ్ విలాస్ అనే వ్యక్తి, కిరాణా షాపులో అక్రమంగా మద్యం అమ్ముతున్నాడు అన్న సమాచారం మేరకు పోలీసులు కిరాణా షాపులో తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం నిల్వ ఉంచుకున్నారు, మద్యం అమ్ముతున్నందున ఆ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల సందర్భంగా ఆ కిరాణా షాప్ యజమాని జదవ్ విలాస్ లింగాపూర్ ఎస్సై మరియు పోలీస్ సిబ్బందిపై బూతులు తిడుతూ దౌర్జన్యమ్ చేయడంతో మద్యం స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.అక్రమంగా మద్యం అమ్మడమే కాకుండా పోలీస్ విధులను అడ్డుకున్నందుకు అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.

కుటుంబ పాలనను తరిమికొడదాం

- నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దాం
- పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శ్రీనివాస్

మంచిర్యాల ప్రతినిధి మార్చి 27 (నినాదం న్యూస్):
పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో కాకా కుటుంబ పాలనను తరిమికొడదామని పెద్దపల్లి పార్లమెంటు బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పిలుపునిచ్చారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి పురవీధుల్లో బుధవారం ఆయన పర్యటించారు.బజార్ ఏరియాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారతదేశం భవిష్యత్తులో అన్ని రంగాల్లో ముందుండాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే ఉండాలని ఆయన అన్నారు.అయితే పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో గత 60సంవత్సరాలుగా తాతల కాలం నుండి కాకా వెంకటస్వామి కొడుకులు,మనవలు,ముని మనవలు మాత పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని కాక కుటుంబం పాలిస్తుందా అని ఘాటైన విమర్శలు చేశారు.వందల కోట్లకు పడగెత్తిన వారు అధికారంలోకొస్తే నియోజకవర్గాన్ని దోచుకొని దాచుకునుడే తప్ప ప్రజలకు అభివృద్ధి చేయడంలో శూన్యమే ఉంటుందన్నారు.ఈ ఎన్నికలు ధనవంతునికి పేదోనికి మధ్య జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం అని అన్నారు.బిజెపి పార్టీని గెలిపిస్తే దేశ రక్షణ,సంక్షేమంతో పాటు అభివృద్ధి చెందుతుందన్నారు.తనను గెలిపిస్తే మోడీ నేతృత్వంలో పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్,ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట కృష్ణ,రాచర్ల సంతోష్,నర్సింగ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి

మంథని ఆర్.డి.ఓ. హనుమా నాయక్

రామగిరి, మార్చి 27
నినాదం న్యూస్:
రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై మంథని ఆర్డిఓ హనుమా నాయక్ మంథని, బుధవారం రామగిరి లోని జే.ఎన్.టి.యు.హెచ్, యూనివర్సిటి కళాశాల, మంథని యందు ఎసిపి, గోదావరిఖని, ఎసిపి, రామగుండం, డి.ఎస్.పి కాటారం, నియోజక వర్గ స్థాయి ఎలక్షన్ టీంలు, సెక్టార్ అధికారులు, మాడల్ కోడ్ అధికారులు, తహసిల్దార్లు, వివిధ నోడల్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్.హెచ్.ఓ లతో మరియు రాజకీయ పార్టీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఇండియా ద్వారా లోక్ సభ ఎన్నికలు, 2024 షెడ్యుల్ జారీ చేయడం జరిగిందని, షెడ్యుల్ క్రమము 18.04.2024 నుండి 25.04.2024 వరకు రిటర్నింగ్ అధికారి, 02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటరి నియోజకవర్గము అండ్ కలెక్టర్ కార్యాలయము, పెద్దపల్లి యందు నామినేషన్లు స్వీకరించబడునని తెలిపారు. మరియు రాష్ట్రం అంతట 13.05.2024 నాడు లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ తదుపరి తేది. 04.06.2024 నాడు కౌంటింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా, ఆర్.డి.ఓ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి, మంథని నియోజకవర్గంలో ఎలక్షన్ ఖర్చుల వివరాలను

పర్యవేక్షించడానికి, జిల్లా ఎన్నికల అధికారి, పెద్దపల్లి ద్వారా, (3) ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం లను, చెక్ పోస్టుల వద్ద 24 గంటలు పర్యవేక్షించే విధంగా (3) స్టాటిక్ సర్వీలన్స్ టీం లను, వీడియో వీవింగ్ టీం, వీడియో సర్వీలన్స్ టీం, ప్రతీ మండలానికి ఒక మాడల్ కోడ్ అఫ్ కండక్ట్ ఆఫీసర్ ను మరియు పోలింగ్ స్టేషన్ ల యొక్క పర్యవేక్షనకై (37) సెక్టార్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని తెలిపారు.లోక్ సభ ఎన్నికల నిర్వహణ లో బాగంగా, మంథని నియోజకవర్గంలో శాంతి భద్రతల విషయమై మరియు సరిహద్దులలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల యందు షిఫ్ట్ ల వారిగా పోలీసు సిబ్బంది హాజరు మరియు తనిఖీ విషయమై ఎసిపి, గోదావరిఖని, ఎసిపి, రామగుండం, డి.ఎస్.పి కాటారం వారితో చర్చించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి దృష్ట్యా, సభలు, సమావేశాలు, ర్యాలీలకై రాజకీయ పార్టీలు ముందస్తుగా తమ ద్వారా అనుమతి తీసుకోవాలని, కనీసం (2) రోజుల ముందుగానే ఆన్లైన్ ద్వారా సువిధా పోర్టల్ లో దరఖాస్తు సమర్పించాలని కోరారు. లోక్ సభ ఎన్నికల నిర్వహణ లో బాగంగా, ప్రతీ తహసిల్దారు మరియు సెక్టార్ ఆఫీసర్ తమ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్ లను తనిఖీ చేయాలని మరియు ప్రతీ బి.ఎల్.ఓ ద్వారా ఓటరు లిస్టు లో అర్హులైన ప్రతీ పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలని, ప్రతీ బి.ఎల్.ఓ. ద్వారా అర్హులైన 85ప్లస్ వయసు గల ఓటర్లకు, పి.డబ్లు.డి. ఓటర్లకు ఫారం %--% 12డి లను నిభందనల మేరకు అందజేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా, ఆర్డిఓ గారు మాట్లాడుతూ, 08.02.2024 నాటికి తుది ఓటర్ల జాబితా క్రమము మంథని నియోజకవర్గములో మొత్తం ఓటర్లు (2,39,108) ఉండగా, ఇందులో మహిళలు -1,21,820, పురుషులు -1,17,271, ట్రాన్స్ జెండర్ - 17 మంది ఓటర్లు గా నమోదు అయినట్లు గా తెలిపారు. అంతేకాకుండా, జిల్లా కలెక్టరు, పెద్దపల్లి గారి ఆదేశాల క్రమము నియోజక వర్గములోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల కొరకై ఎలక్షన్ కమీషన్ ద్వారా సూచించ బడిన అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉండే విధంగా, ప్రతీ తహసిల్దారు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా, మంథని నియోజకవర్గం లోని అన్నిపోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ ఏజెంట్లను ఒక్కొక్క బూత్ కు ఒక ఏజెంట్ ను పార్టీ నుండి నియమించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఎసిపి, గోదావరిఖని, ఎసిపి, రామగుండం, డి.ఎస్.పి కాటారం, నియోజక వర్గ స్థాయి ఎలక్షన్ టీంలు, సెక్టార్ అధికారులు, మాడల్ కోడ్ అధికారులు, తహసిల్దార్లు, వివిధ నోడల్ అధికారులు, మీడియా నోడల్ అధికారి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్.హెచ్.ఓ లు వివిధ రాజకీయ పార్టీల మరియు (10) మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

సుల్తానాబాద్, మార్చి 27 (నినాదం న్యూస్):
బిజెపి పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి అని బిజెపి పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పిలుపుమేరకు మండల కేంద్రంలోని సా యిరాం గార్డెన్లో బూత్ కమిటీ అధ్యక్షులు,పట్ట ణ శక్తి కేంద్రం కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసెం బ్లీ ఇన్చార్జి ప్రభారి అరుముళ్ళ పోషంహాజరై, మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్య ర్థి గోమాస శ్రీనివాస్ ను భారీమెజార్టీతో గెలిపిం చడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. అలాగే శక్తి కేంద్రం,బూత్ కమిటీల అధ్యక్షులు వారి బూత్ లలో ప్రతి ఓటర్ కు న రేంద్ర మోడీ పరిపాలనను,ప్రవేశ పెట్టిన పథకాల ను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. అలాగే సుల్తానాబాద్ పట్టణ శక్తికేంద్రం ఇంచర్జ్ లుగా గ జభింకర్ పవన్, ఏలవేణి తిరుపతి, పంతంగి శ్రీ కాంత్ వల్స సాయి కిరణ్,బుర్ర సతీష్ గౌడ్ లను నియ మించారు.ఈకార్యక్రమములో బిజెపి రా ష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు, పె ద్దపల్లి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్,పార్లమెం ట్ విస్తరక్ స్వామి, దళితమోర్చ కో కన్వీనర్ ఈ ర్ల శంకర్,జిల్లా మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు ఎస్ ఎన్ సి వనజా,పట్టణ మహిళా మోర్చ అ ధ్యక్షురాలు కూకట్ల చంద్రకళ,ఉపాధ్యక్షురాలు మాటూరి

లత,కార్యదర్శులు పోచంపల్లి ఈశ్వర్, కందునూరి మనోహర్, ఏలవేని కుమార్, మేకల రమేష్, గెల్లు కుమార్,అమ్ముల కుమార్, తదిత రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనంతోనే పాలాలు ఎండుతున్నాయ్

- రైతు పక్షాన పెద్దపల్లిలో 36 గంటల నిరసన దీక్ష
- ఎండిన పంటలకు నష్టపరిహారం అందించాలి
- 36 గంటల రైతు నిరసన దీక్ష
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి, మార్చి 27 (నినాదం న్యూస్):
రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తనంతో రైతాంగానికి సాగునీరు అందించలేక పోతున్నారని మాజీ మంత్రి పెద్దపల్లి భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు . బుధవారం పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధుకర్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు.ముందుగా నియోజక వర్గంలోని పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలోని భోజన్న పేట శివారులో ఎండిన వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ మాట్లాడుతూ సాగునీరు అందక ఏసంగి పంటలు ఎండిపోయిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. నష్టపోయిన పంటలకు రైతులకు ఎకరాకు రూ.25 వేల పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులను మోసగించిన కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని రైతులు ఎండిపోయిన పంటలను తగలపెట్టుకుంటున్నారని మరికొంత మంది రైతులు సచ్చిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 50 టీఎంసీల నీళ్లు సముద్రంలో కలిశాయన్నారు. ఎన్నికలకు ముందు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి మోసగిచ్చిందన్నారు. కౌలు చేసిన రైతులు కనీసం కౌలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను ఎండబెట్టి, సాగునీళ్లు ఇవ్వకుండా రైతులను కన్నీరు పెట్టిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే వంద మందికి

పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఎకరాకు రూ.15 వేల సాయం, రూ.2లక్షల రుణమాఫీ చేయాలన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన లో రైతులు సుఖశాంతులతో ఉన్నారని ఏ ఒక్క ఎకరం కూడా ఎండిపోలేదని పంట విస్తీర్ణం కూడా జరిగిందని వివరించారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పిలుపుమేరకు ఎండిపోయిన పంటలను పరిశీలిస్తున్నామని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ గారి పిలుపుమేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 30 వ తేదీన ఉదయం 8 గంటల నుంచి 31 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు 36 గంటల రైతు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. రైతు నిరసన దీక్ష లో జిల్లాలోని రామగుండం, మంథని, పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, పెద్దపల్లి కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, శ్రీధర్, మాజీ సర్పంచ్ లు తీగల సదయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, సలెంద్ర రాములు, ధర్మపురి, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మార్గదర్శనం చేయాలి

- సమ్మర్ క్యాంప్ నిర్వహణ వాలంటీర్లకు శిక్షణలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి,మార్చి27 (నినాదం న్యూస్):
సమ్మర్ క్యాంపుల ద్వారా విద్యార్థులకు మార్గదర్శనం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. క్రీడలు, నీతి కథలు, చదువు ప్రాముఖ్యత వివరించడం, నైతిక విలువల గురించి బోధించాలని కలెక్టర్ తెలిపా రు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో సమ్మర్ క్యాంప్ వలంటీర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వేసవి సెలవుల్లో జిల్లాలోని 100 గ్రామాలలో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తు న్నామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 11 వరకు శిబిరం ఉంటుందని అన్నారు. వలంటీర్లు విద్యార్థులకు చదువుపట్ల ఆసక్తి కలిగే విధంగా బోధించాలన్నారు. గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకోవడం నేర్పాలని, జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను బోధించాలని కలెక్టర్ తెలిపారు. సమ్మర్ క్యాంప్ లో పాల్గొన్న విద్యార్థుల జీవితంలో మార్పు తీసుకు రావాలనే

ఉద్దేశ్యంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వలంటీర్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సమ్మర్ క్యాంపులో రిజిస్టర్ చేసుకునే విధంగా ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు సమన్వయం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. 63 మంది వాలంటీర్లకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ పట్ల శిక్షణ అందించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ అధికారి డాక్టర్ పీఎం షేక్, భారత్ దేఖో టీమ్ సభ్యులు, ఎం.ఈ.ఓలు, పాల్గొన్నారు.

జెండా మోస్తే టికెట్ లేదు

- కండువాలు మార్చి కాసులుంటేనే ఎంపీ టికెట్లు
- పెద్దపల్లిలో కుటుంబ పాలనపై వస్తున్న విమర్శలు
- కాక మనవడి టికెట్ కేటాయింపుపై కార్యకర్తలు గరం గరం
- కార్యకర్తలకు న్యాయం జరగలేదంటూ కాంగ్రెస్ నేత వరప్రసాద్ ఆమరణ నిరాహార దీక్ష

పెద్దపల్లి, మార్చి 27 (నినాదం న్యూస్):
పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కాక వెంకట స్వామి వారసులు తెలియని వారు ఉండరు. కాక రాజకీయాలు మొత్తం కాంగ్రెస్తో ముడిపడి ఓకే జెండా కండువా కింద పనిచేశారు. కానీ అతని వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చిన మాజీ ఎంపీ ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ తన రాజకీయ ప్రయాణం లో ఈజీగా పార్టీల కండువాలు మారుస్తూ ఉంటారు. జంపింగ్ జపాంగ్ లలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో వివేక్ ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఆరుసార్లు పార్టీ మారిన ఘనత ఆయనకే దక్కింది. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు బిజెపిలో ఉన్న ఎలక్షన్ ముందు కాంగ్రెస్ లో చేరి చెన్నూరు టికెట్ దక్కించుకున్నారు. అతని అన్న వెంకటస్వామి పెద్ద కుమారుడు వినోద్ బెల్లంపల్లి నుండి పోటీ చేసి అసెంబ్లీ ఎన్నికల్లో ఇద్దరు ఎమ్మెల్యేలు గెలిచారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు కెసిఆర్ అల్లుడు కొడుకు కూతురు అందరూ కుటుంబ రాజకీయాలు చేస్తున్నారని విమర్శలు చేశారు. కానీ అదే కుటుంబ రాజకీయాలను ప్రోత్సహిస్తూ సాధారణంగా ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నుండి జాతీయ నేతలుగా ఎదిగిన వారికి సైతం టికెట్లు రాకుండా చేస్తూ కుటుంబ రాజకీయాలను కాంగ్రెస్ పార్టీ నేడు పెంచి పోషిస్తున్నట్లు కనబడుతుంది. జెండాలు మోసిన వారికి టికెట్ లు కేటాయించకపోవడంపై సొంత పార్టీ క్యాడరే పెదవి విరుస్తున్నారు. ఒకే కుటుంబానికి మూడు అవకాశాలు కల్పించడం పై కార్యకర్తలు గరం గరం అవుతున్నారు. అవకాశం రానివారు ఏళ్లకేల్లుగా జెండాలు మోసుకుంటూనే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ మాజీ జాతీయ కార్యదర్శి టిపిసిసి శిక్షణ కమిటీ సభ్యుడు ఊట్ల వరప్రసాద్ సంచలన ప్రెస్ మీట్ నిర్వహించారు. పార్టీలో ఎన్నో ఏళ్లుగా జెండాలు మోసి సామాన్య కార్యకర్తలనుండి పార్టీకి పనిచేస్తూ జాతీయస్థాయిలో పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన తమకు టికెట్ కేటాయించకపోవడం ఎక్కడి న్యాయం అని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ప్రసాద్ ప్రశ్నించారు. ఆరుసార్లు పార్టీ మారి ఎలక్షన్ ముందే పార్టీలోకి వచ్చిన కుటుంబ సభ్యులకు ఇద్దరికీ టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలుగా గెలిపించామని మళ్లీ వాళ్ల వారసుడికి ఎంపీ టికెట్ కేటాయించడం పై అసలు కార్యకర్తలకు అధినాయకత్వం ఏం సూచన చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. కండువాలు మార్చే వాడికి టికెట్లు ఇస్తే పార్టీకి జెండా మోసేవారు కరువైపోతారని ఆ ఆలోచన అధిష్ఠానం చేయకపోవడం విడ్డూరం అన్నారు. ఏది ఏమైనా కార్యకర్తలకు జెండాలు మోసేవారికి న్యాయం జరగాల్సిందేనని దీనిపై పార్టీ అధినాయకత్వం స్పందించకుంటే ఏప్రిల్ నాలుగో తేదీ నుండి న్యాయ పోరాట ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని టికెట్ రావడమో ప్రసాద్ చావడం అనే నినాదంతో ముందుకు వెళ్తానని ప్రసాద్ తెలియజేశారు.

వివేక్ బ్లాక్ మెయిల్తోనే టికెట్ కేటాయింపు..
పార్లమెంట్ ఎలక్షన్లలో తమ కుమారుడికి టికెట్ కేటాయిం చకుంటే ఇద్దరం శాసనసభ్యులం పార్టీకి రాజీనామా చేస్తామని కాంగ్రెస్ నాయకత్వాన్ని బెదిరించడంతోనే ఎంపీ టికెట్ కేటాయించారని ప్రసాద్ విమర్శించారు. రేపటి ఎలక్షన్లలో పార్లమెంట్లో ఎంపీగా వివేక్ తనయుడు గెలిచిన మంత్రి పదవి ఇవ్వకుంటే అప్పుడు ముగ్గురం రాజీనామా చేస్తామని బ్లాక్మెయిల్ చేస్తారని ఇలాంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు లొంగడం కాంగ్రెస్ పార్టీ నైజం కాదని అన్నారు. కచ్చితంగా పెద్దపల్లి సీటుపై పునరాలోచన చేసి మాదిగ సామాజిక వర్గానికి లోకల్ కాండేట్ కి మాత్రమే ఎంపీ టికెట్ కేటాయించాలని కోరారు.

శ్రీధర్ బాబు మౌనం
పెద్దపల్లి నియోజకవర్గంలో ఈ ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కు అయినా రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు పార్లమెంట్ టికెట్ పై మౌనంగా ఉన్నారు. పార్లమెంట్ ఇన్చార్జిగా ఆయనే ఉన్న టికెట్ ప్రకటించిన అనంతరం కూడా ఎలాంటి స్పందన లేకపోవడంపై ఆయన కూడా వ్యతిరేకిస్తున్నారా అని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పెద్దపల్లి పార్లమెంటు లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కుటుంబ సభ్యులు ఇద్దరు తప్ప ఐదుగురు ఎమ్మెల్యేలు

కేసీఆర్ పాలనలో ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లిన తెలంగాణ : ఎమ్మెల్యే పల్లా

హైదరాబాద్:కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని నాగపురి గ్రామ శ్రీ వేణుగోపాల స్వామి వారి తిరు ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరంపల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా కేసీఆర్ దేవాలయాల పునరుద్ధరణకు పాటుపడ్డారన్నారు. దేవాలయాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గదరాజు యాదగిరి పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టులను తిట్టిన జగిత్యాల ఎస్సైపై
చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 27(నినాదం న్యూస్): ఆర్మూర్‌లోని ముగ్గురు జర్నలిస్టులను అసభ్య పదాజాలంతో దూషించి, చంపుతానని బెదిరించిన జగిత్యాల సిసిఎస్ ఎస్సై రవీందర్ శెట్టి పై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ సిపి కల్మేశ్వర్ తో పాటు అదనపు సిపి కోటేశ్వరరావుకు టియుడ బ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, జిల్లా కోశాధికారి ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రమోద్, గోవింద్ రాజు, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శేఖర్, ఆర్మూర్ జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. ఆర్మూర్ జర్నలిస్టులు జగిత్యాల ఎస్సై పై ఫిర్యాదు చేయడానికి బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయానికి తరలి వెళ్లారు. ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మార్ గార్డెన్ వెనకాల చందూరి పద్మావతి అనుమతికి విరుద్ధంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని ముగ్గురు జర్నలిస్టులు పరిశీలించి, వివరణ అడగడానికి వెళ్లగా ఇంటి నిర్మాణదారులు దురుసుగా ప్రవర్తించారని పేర్కొన్నారు. అనుమతికి విరుద్ధంగా నిర్మించిన భవనం గురించి మున్సిపల్ కమిషనర్ రాజుకు ఫిర్యాదు చేయగా ఆయన పరిశీలించి వాస్తవమని తెలుసుకొని నోటీసులు జారీ చేశారన్నారు. ఈ విషయాన్ని తెలుసుకొని జగిత్యాల సిసిఎస్ ఎస్సై రవీందర్ శెట్టి బూతు మాటలు తిట్టి దూషించాడని వివరించారు. అంతేకాకుండా జర్నలిస్టులను కాల్చిపడేస్తాను అని తీవ్రంగా బెదిరించాడన్నారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఎస్ఐ పై కేసు నమోదు చేయడం లేదని, ఇరువర్గాలపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేస్తూ ఎస్సైని ఈ కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని సిపికి, అదనపు సిపికి వివరించారు. ఈ విషయంలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి జర్నలిస్టులను తీవ్రంగా దూషించి, చంపుతానని బెదిరించిన జగిత్యాల ఎస్ఐ రవీందర్ శెట్టిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు కోరారు. ఇందులో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు రామకృష్ణ, టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు పార్థేం సంజీవ్, జిల్లా సంయుక్త కార్యదర్శి అజీమ్, ఆర్మూర్ జర్నలిస్టులు నరేందర్, గోలి పురుషోత్తం, గణేష్ గౌడ్, మురళి, చరణ్ గౌడ్, శ్రావణ్, మహి పాల్, రాజేందర్, ప్రసాద్, మ్యాకల దినేష్, బారడ్ గణేష్, పింజ సుదర్శన్, మహేష్, సాయి ఉన్నారు.

పంటలు ఎండి రైతుల పరిస్థితి
దయనీయంగా ఉంది

- నీళ్లు ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే
- ఎకరాకు రూ.25 వేలు నష్ట పరిహారం అందించాలి
- తెలంగాణ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 27 నినాదం న్యూస్ : నీళ్లు లేక చేతికందే దశలో పంటలు ఎండి రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని తెలంగాణ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. బుధవారం రేగొండ మండల కేంద్రంలోని శివారులో ఎండిన పంటలను మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి పరిశీలించారు. రైతు మైస రమేష్, వెన్నెల శ్యామ్ కు చెందిన పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వర్లు తో ఫోన్లో మాట్లాడారు. ఈ ప్రాంతంలో నీళ్లు లేక ఎండిపోయిన పంటలను, రైతులను గుర్తించి పంట నష్టపరిహారం అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా మనసునాచారి మాట్లాడుతూ రైతులకు కావాల్సింది నీళ్లు, కరెంటు అని అన్నారు. పంటలు ఎండక ముందే ప్రభుత్వం కాలువల ద్వారా మీరు అందించాలని అన్నారు. ఇప్పటికే నీళ్లు లేక ఎండిపోయిన పంటలకు గుర్తించి రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న హయాంలో ప్రతి ఎకరాకు నీళ్లు అందించామని తెలిపారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీ అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులు ఎప్పుడు కరెంటు గానీ నీళ్లకు గాని ఇబ్బంది పడ్డ పరిస్థితులు లేవని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేశామని గుర్తు చేశారు. మార్పు తెస్తామని అధికారంలో వచ్చిన కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదేనా అనీ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లెంకాల రాజిరెడ్డి, ఈర్ల సదానందం, సుర నర్సింగరావు, గోపి బిక్షపతి, బింగి బిక్షపతి, పసుల అశోక్, మడి కంటి ప్రభాకర్, చింతల అనిల్, నేరెళ్ల చరణ్, రాజు, దుంపేటి పోషాలు, గూటం బుచ్చిరెడ్డి, సామల లింగారెడ్డి తది తరులు పాల్గొన్నారు.

కాలేశ్వరం ప్రాజెక్టు రిపేరు చేసి రైతులకు నీళ్లు అందించాలి

- ఎమ్మెల్యేకు రైతుల బాధ కంటే పార్లమెంట్ ఎన్నికలే ముఖ్యమా..?
- డిబిఎం 38 కాలువల ద్వారా సాగునీరు అందించాలి
- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 27 నినాదం న్యూస్ : కాలేశ్వరం ప్రాజెక్టును రిపేరు చేసి రైతులకు నీళ్లు అందించకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రాజకీయం చేస్తున్నాడని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. బుధవారం రేగొండ మండలంలోని రంగాపల్లి గ్రామ శివారులో వరి పంటకు నీరు లేక ఎండిపోతున్నాయని తెలుసుకుని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పంటలను పరిశీలించారు. రంగాపల్లి గ్రామం రైతు ఖాతాల నారాయణరెడ్డి పొలాన్ని పరిశీలించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది ఇదే మాసంలో సమృద్ధిగా నీరు అందించామని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నీల్లు అందించకపోవడంతో రైతుల దిన పరిస్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ నీళ్ల ద్వారా ఉమ్మడి రేగొండ మండలంలో 193 ఎకరాలు ఆధారపడి రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. నీళ్లు లేక పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావుకు రైతుల బాధ మీద కంటే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసమే ఆలోచన చేస్తున్నాడని ఆరోపించారు. చేరికలపై దృష్టి పెట్టి రైతులను మోసం చేస్తున్నాడని అన్నారు. 100 రోజుల్లో అన్ని చేస్తామని చెప్పి గద్దెనెక్కిన సర్కార్డు కాలేశ్వరం గేట్లు తెరవడం చేతకాక పార్టీ ఫిరాయింపులు గేట్లు తెరిచిందని అన్నారు. రైతులకు ఇస్తానన్న రైతుబంధు రాలేదని టిఆర్ఎస్ ప్రభుత్వంలో కొనసాగుతున్న రైతుబంధు సహాయం ఇంకా కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంట నష్టపరిహారంతో పాటు రైతుబంధు అందించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, నాయకులు దగ్గు వెంకన్న, బండి రమేష్, బాబురావు, పసుల అశోక్, దాట్ల రాజేందర్ తది తరులు పాల్గొన్నారు.

లండన్‌లో ఇల్లు కొనేసిన ప్రభాస్

ప్రభాస్ లండన్లో ఇల్లు కొన్నాడన్న వార్త ఇప్పుడు అక్కడా ఇక్కడా ప్రచారంగా మారింది. 'కల్కి 2898 ఏడీ' షూటింగ్‌తో బిజీగా ఉన్నారు ప్రభాస్ తాజాగా ఆయనకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. లండన్‌లో విలాసవంతమైన ఇంటిని ఆయన కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. సినిమా షూట్స్, వెకేషన్స్ కోసం అక్కడికి వెళ్లినప్పుడల్లా అదే ఇంట్లో ఉండేవారని.. రూ.కోటి వరకు అద్దె చెల్లించేవారని సమాచారం. ఆ ఇల్లు బాగా నచ్చడంతో భారీ మొత్తం చెల్లించి సొంతం చేసుకు న్నట్లు తెలుస్తోంది. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. 'సలార్'తో గతేడాది ప్రేక్షకులను అలరించారు ప్రభాస్. ఎపిక్ యాక్షన్ ఫిల్మ్‌గా ఇది రూపుదిద్దుకుంది. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శక త్వంలో 'కల్కి 2898 ఏడీ' కోసం వర్క్ చేస్తున్నారు. భారీ బ్జడెట్‌తో సైన్స్ ఫిక్షన్ మూవీగా ఇది తెరకె క్కుతోంది. దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రభాస్ పోషిస్తోన్న భైరవ పాత్రను ఉద్దేశించి ఇటీవల నిర్మాత స్వప్నదత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భైరవ పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ఎప్పటికీ నిలుస్తుందన్నారు. మరోవైపు, మారుతితో 'రాజాసాబ్', ప్రశాంత్ నీల్‌తో 'సలార్ 2' చేస్తున్నారు ప్రభాస్.

ఫ్యామిలీ స్టార్ ప్రచార ప్రమోషన్లు షురూ

టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' . గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. 'ఫ్యామిలీ స్టార్' ట్రైలర్ కూడా మార్చి 28న విడుదల చేయనున్నట్లు తెలిపింది. అయితే ఈ మూవీ విడుదలకు ఇంకా 8 రోజులే ఉండటంతో సినిమా విజయం సాధించాలని హోమం నిర్వహించింది శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్. ఎస్‌వీసీ బ్యానర్ అధినేత దిల్‌రాజ్‌తో పాటు శిరీష్ ఈ హోమం నిర్వహించగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హీరో విజయ్ దేవరకొండ వచ్చాడు. ఇక హోమంలో పాల్గొన్న విజయ్‌కు వేద పండితులు ఆశీర్వాదం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.

వైట్‌లో అందాల పాలరాతి

మెగా హీరో వరుణ్ తేజ్ తో కలిసి లోఫర్ సినిమాతో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ దిశా పటానీ. ఈ అమ్మడు తెలుగులో మొదటి సినిమాతో నిరాశ పరచడంతో ఆ తర్వాత ఆఫర్లు దక్కలేదు. ఆ సమయంలో బాలీవుడ్ లో ఈ అమ్మడు ప్రయత్నాలు చేసి సక్సెస్ అయ్యింది. బాలీవుడ్‌లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా వరుస సినిమాల్లో నటిస్తోంది. అంతే కాకుండా తెలుగు లో కూడా ఈ అమ్మడు ప్రభాస్ కి జోడీగా కల్కి సినిమాలో నటించింది. సౌత్ లో చాలా కాలం తర్వాత నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సౌత్ సినిమాల్లో నటించేందుకు ఓకే చెప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా ఈ అమ్మడు సోషల్ మీడియాలో మాత్రం అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా మరోసారి తెల్లటి డ్రెస్‌లో అందాల పాల రాతి శిల్పం మాదిరిగా ఈ అమ్మడు కెమెరా కు ఫోజ్ ఇచ్చి చూపు తిప్పుకోనివ్వడం లేదు. అందాల ముద్దుగుమ్మ దిశా పటానీ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇంతటి అందంను తెలుగు లో వరుస సినిమాల్లో ఎప్పుడు చూస్తామా అంటూ తెలుగు ప్రేక్షకులు మాట్లాడుకుంటూ ఉన్నారు. బాలీవుడ్‌లో ఈ అమ్మడు ఇంతటి అందంతో మరింత బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీనువైట్ల, గోపీచంద్ సినిమాకు నిర్మాతల కష్టాలు

చాలా కాలం తరువాత దర్శకుడు శ్రీను వైట్ల మళ్ళీ ఒక సినిమా మొదలెట్టారు. ఈసారి గోపీచంద్ తో ప్లాన్ చేశారు, వేణు దోనేపూడి అనే నిర్మాత చిత్రాలయం బ్యానర్ మీద ఈ సినిమాని గత సంవత్సరం సెప్టెంబర్ లో మొదలెట్టారు. షూటింగ్ కూడా కొంత అయింది. అయితే ఈ సినిమా షూటింగ్ మొదలెట్టిన కొన్ని రోజులకే నిర్మాత వేణు దోనేపూడి చేతులెత్తేసినట్టు పరిశ్రమలో ఒక టాక్ నడిచింది. అతనికి తెలిసిన ఇంకో నిర్మాత దగ్గర కొంత డబ్బులు తీసుకొని మరికొన్ని రోజులు షూటింగ్ చేసినట్టుగా సమాచారం. అయితే ఆమధ్య 'భీమా' ప్రచారాలకు వచ్చిన గోపీచంద్ ని తను చేస్తున్న శ్రీను వైట్ల సినిమా గురించి, ఆ సినిమా నిర్మాతలు మారుతున్నారా అన్న ప్రశ్న అడిగితే తనకు తెలియదని దాటవేసారు. 'నేను శ్రీను వైట్లతో మాట్లాడి చాలా రోజులు అయింది, ఈ 'భీమా' సినిమా ప్రచారాల్లో వున్నాను' అని తప్పుకున్నారు గోపీచంద్. అయితే అప్పటికే ఆ సినిమా నిర్మాత వేణు దోనేపూడి తన దగ్గర డబ్బులు లేవని, ఈ ప్రాజెక్ట్ కి ఇంక తాను పెట్టలేను అని చెప్పేసారు అని పరిశ్రమలో టాక్ నడిచింది. అయితే ఈ ప్రాజెక్ట్ ని 'మజిలీ' సినిమా నిర్మాతలు సాహు, హరీష్ పెద్ది తీసుకుంటారని ఆమధ్య ఒక ప్రచారం కూడా పరిశ్రమలో నడిచింది. ఎందుకంటే ఆ నిర్మాతలు వేణు కి బాగా తెలిసినవారు అని, వాళ్ళ దగ్గర కూడా కొంత డబ్బు తీసుకున్నారు అని ఒక టాక్ నడిచింది. కానీ ఇప్పుడు అనూహ్యంగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ పేరు వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిపి వేణు దోనేపూడి ఈ సినిమాని నిర్మించనున్నారని ఒక అధికార ప్రకటన వచ్చింది. అంటే ఈ సినిమా తిరిగి తిరిగి మళ్ళీ పీపుల్ మీడియా వాళ్ళ దగ్గరకి వచ్చిందని అనుకుంటున్నారు. అయితే మరి 'మజిలీ' నిర్మాతలు ఎందుకు తప్పుకున్నారో తెలియదు కానీ, ఈ ఆగిపోయిన సినిమాకి నిర్మాత టిజి విశ్వప్రసాద్ తీసుకోవటం ఆసక్తికరం. చాలా కాలం తరువాత మళ్ళీ మంచి విజయంతో రావాలన్న దర్శకుడు శ్రీను వైట్ల సినిమాకి ఇలా కష్టాలు మొదట్లోనే ఆరంభం అయ్యాయి. అయితే ఇప్పుడు పెద్ద సంస్థ అయిన టిజి విశ్వప్రసాద్ తీసుకున్నారు కాబట్టి ఈ సినిమా విజయవంతంగా షూటింగ్ పూర్తి చేసుకొని విడుదల అవుతుంది అనే నమ్మకం దర్శకుడికి, నటుడు గోపీచంద్ కి ఇప్పుడు వచ్చి ఉంటుంది అని అంటున్నారు.

నినాదం సినిమా

అదితితో సిద్దార్థ్ రహస్య వివాహం

కోలీవుడ్ హీరో సిద్దార్థ్ మళ్లీ పెళ్లి చేసుకున్నట్లు తెలుస్తుంది. తెలుగు నటి అదితి రావు హైదరీని సిద్దార్థ్ వివాహం చేసుకున్నట్లు సమాచారం. వనపర్తి జిల్లాలోని శ్రీరంగపురం ఆలయంలో ఈ పెళ్లి జరుగగా.. ఇరు కుటుంబాలు సహా అత్యంత సన్నిహితులు ఈ వివాహంకు హాజరయినట్లు తెలుస్తుంది. అయితే వనపర్తి సంస్థానాధీశుల వారసుల్లో నటి అదితి రావు హైదరి కూడా ఒకరు అన్న విషయం తెలిసిందే. దీంతో పురోహితులు దగ్గరుండి ఈ పెళ్లి జరిపించినట్లు సమాచారం. అయితే ఈ పెళ్లిపై అటు సిద్దార్థ్ కానీ.. ఇటు అదితి రావు హైదరీ కానీ ఎటువంటి ప్రకటన చేయలేదు.

రామ్‌చరణ్ పుట్టిన రోజు
అన్నదానం చేసిన తల్లి సురేఖ

తన తనయుడు రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా సురేఖ భక్తులకు అన్నదానం చేశారు. ''అత్తమ్మ కిచెన్' సారథ్యంలో 500 మందికి సురేఖ అన్నదానం చేశారు. చినజీయర్ స్వామి ఆశీస్సులతో అపోలో ఆస్పత్రిలోని దేవాలయంలో నిర్వహించిన పుష్కరోత్సవంలో పాల్గొన్న భక్తుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం' అని ఇన్‌స్టాలో వీడియో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పనులను ఆమె దగ్గరుండి చూసు కున్నారు. ఉపాసన, కుటుంబసభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. మరో వైపు, రామ్‌చరణ్ పుట్టినరోజును పురస్కరించుకుని పలువురు విషెస్ చెప్పారు. 'ఆస్కార్ పురస్కారం పొందిన చిత్రంలో నటించి, గ్లోబల్ స్టార్ స్థాయికి చేరుకున్న రామ్‌చరణ్‌కు నా హృదయపూర్వక జన్మదిన శుభాకాం క్షలు. సంపూర్ణ ఆనందం, సుఖ సంతోషాలు అందించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. దైవ భక్తి మెండుగా ఉన్న చరణ్ సానుకూల దృక్పథంతో ఆలోచిస్తాడు. పెద్దల పట్ల గౌరవ మర్యాదలతో ఉంటాడు. కొత్త విషయాలు నేర్చుకోవడంలో ఒక విద్యార్థిలా నడుచుకుంటాడు. తండ్రికి తగ్గ తనయుడిగా ముందుకు వెళ్తున్న చరణ్ రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా' పవన్ కల్యాణ్ 'మా గేమ్ ఛేంజర్ రామ్‌చరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. తుపాను మాదిరిగా యాక్షన్‌కు ముందు నువ్వు నిశ్శబ్దం, నిదానంగా ఉంటావు. ఆ తర్వాత మెరుపులు మెరిపిస్తావు. అభిమానుల పట్ల నువ్వు చూపించే ప్రేమ, వినయం ఎప్పటికీ మారదు. (జరగండి పాటను ఉద్దేశించి) నీకు నీ అభిమానులకు నేను ఇచ్చే పుట్టినరోజు కానుక ఇదే' శంకర్ 'హ్యాపీ బర్త్‌డే చరణ్. ప్రేమ, వ్యక్తిత్వాన్ని మీరు మరింత వ్యాప్తి చేయాలని.. మరెంతో ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నా. మరో అద్భుతమైన సంవత్సరాన్ని మాకు అందించాలని ఆశిస్తున్నా. లవ్ యూ చరణ్' సాయి ధరమ్ తేజ్ ..ఇలా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741